18-6Pg1exHMNWJQE.qxd:18-6Pg1exHMNWJQE.qxd 1/1/02 7:33 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 139 పేజీలు: 12 వెల: 6.50

జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్: నలుగురు మావోయిస్టుల మృతి 5లో

అమెరికాలో మళ్లీ కాల్పులు.. ఇద్దరి మృతి



## పట్టాలపై ఘోరం
పశ్చిమ బెంగాల్‌లో దుర్ఘటన

# గూడ్స్‌ను ఢీకొన్న ఎక్స్‌ప్రెస్

సోమవారం డార్జిలింగ్ జిల్లాలో గూడ్స్‌ను ఢీకొన్న ఘటనలో గాలిలోకి లేచిన ఎక్స్‌ప్రెస్ బోగీ


- గాలిలోకి లేచిన బోగీలు
- 15 నిండు ప్రాణాలు బలి
- మరో 60 మందికి తీవ్ర గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటనా ప్రదేశానికి వెంటనే వెళ్లిన రైల్వే మంత్రి వైష్ణవ్, సిఎం మమత
- మృతుల కుటుంబాలకు రూ. 10లక్షల పరిహారం ప్రకటించిన కేంద్రం
- యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు

**కోల్‌కతా, జూన్ 17:** పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో ఘోర రైలుప్రమాదం జరిగింది. ఒకే ట్రాక్‌పైకి వచ్చిన రెండు రైళ్లు ఢీకొనడంతో ఓ బోగీ గాల్లోకి లేచింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15మంది ప్రయాణికులు మృతి చెందగా.. మరో 60 మంది తీవ్రంగా గాయ పడ్డారు. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు బయల్దేరిన కాంచన్‌జంఘా ఎక్స్‌ప్రెస్ మధ్యలో న్యూజల్‌పాయ్‌గుడి వద్ద ఆగింది. అక్కడి నుంచి బయల్దేరిన కాసేపటికే రంగపాని స్టేషన్ సమీపంలో వెనకనుంచి ఓ గూడ్స్ రైలు దీన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోగా.. ఎక్స్‌ప్రెస్ రైలు రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఓ బోగీ గాల్లోకి లేవడం ప్రమాద తీవ్రతకు అద్దంపడుతోంది. సమాచారమందుకున్న రైల్వే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై డార్జిలింగ్ అదనపు ఎస్పీ మాట్లాడారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సిగ్నల్ జంప్ కారణంగా ఈప్రమాదం చోటుచేసు >>2



ప్రమాదంలో దెబ్బతిన్న బోగీలు, రైల్వే ట్రాక్





సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు. చిత్రంలో మంత్రులు, అధికారులు

# పోలవరాన్ని నాశనం చేశారు

- దారికి రావాలంటే మరో 4 సీజన్లు కావాలి..
- కాఫర్‌డ్యాం, డయాఫ్రంవాల్ ధ్వంసం
- గైడ్‌బండ్ కుంగిపోయింది
- గతంలో 30 సార్లు వచ్చి ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లా
- జగన్ రాష్ట్రానికి ఓ శాపం
- నిర్వాసితుల పరిహారం బాగా పెరిగింది
- పోలవరం ప్రాజెక్టులో మీడియాతో సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త / ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా**

పోలవరం ప్రాజెక్టును ఎంత వేగంగా పూర్తి చేయాలని ఆశించామో అంతగా వెనక్కిపోయిందని ఇప్పుడున్న పరిస్థితిని పూర్తిగా అధ్యయనం చేసి నిధులు ఇస్తే అన్నీ అనుకున్నట్లు జరిగితే మరో నాలుగు సీజన్లు పడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టును సోమవారం సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టులోని సమస్యలను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యానని, ఓ విధంగా తాను భావోద్వేగానికి గురవుతున్నానని కూడా చెప్పారు. కాఫర్ డ్యాం, డయాఫ్రమ్ వాల్, గైడ్ బండ్ సమస్యలు ప్రాజెక్టును పూర్తిగా వెనక్కి నెట్టేసాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాఫర్ డ్యాం పనులు చివరి దశలో ఏజెన్సీని మార్చవద్దని ఎంత మొత్తుకున్నా వినలేదని, >>2



## 24 నుంచి అసెంబ్లీ 3రోజులు సమావేశాలు

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముందుగా ఉహించినట్లు ఈ నెల19న జరుగడంలేదు. ఈ షేడ్యుల్ మారినట్లు అసెంబ్లీ వర్గాలు స్పష్టం చేసాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది. మూడు రోజుల పాటు ఈ సమావేశాలు జరుగుతాయి. వాస్తవానికి ఈ సమావేశాలు బుధవారం నుంచి జరగవలసి ఉంది. అయితే గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ బక్రీద్ సందర్భంగా శెలవుపై మూడు రోజులు తమ స్వరాష్ట్రం కర్నాటక వెళ్ళినట్లు సమాచారం. దాంతో సమావేశాలను 24కి వాయిదా వేయాలని నిర్ణయించారు. సమావేశాల తొలి రోజున గోరంట్ల బుచ్చయ్యను ప్రోటెర్మ్ స్పీకరుగా ఎన్ను కుంటారు. తరువాత శానసభ సభ్యులతో ప్రమాణ స్వీకారం జరుగుతుంది. స్పీకరుగా టీడీపీ నుంచి అయ్యన్న పాత్రుడు. జనసేన నుంచి డిప్యూటీ స్పీకరుగా >>2

# రాష్ట్ర ఆర్థికం ఆందోళనకరం

**నియోజకవర్గ నప్రజల కోసం నిద్రమానుకొని పని చేస్తా: ఉరవకొండ బహిరంగసభలో మంత్రి పయ్యావుల కేశవ్**

**ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి భయంకరంగా ఉందని పుస్తకాలు తిరగేస్తే పరిస్థితి అవగాహనకు వస్తుందని గడిచిన ఐదేళ్ళలో ఏం జరిగిందో తెలుసుకొని గాడిలో పెట్టే బాధ్యతను చంద్రబాబు తనపై పెట్టారని దాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఆయన సోమవారం అనంతపురం జిల్లా తన సొంత నియోజకవర్గం ఉరవకొండకు రాగా ఎన్డీఏ కూటమి శ్రేణులు ఆయనకు అడుగడుగునా అఖండ స్వాగతం పలికారు. ఉరవకొండ పట్టణంలో రాత్రి 8.30 గంటల ప్రాంతంలో కవితా సర్కిల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి మొదటి కూలీనవుతానన్నారు. నియోజకవర్గ ప్రజలు చూపిన ఆధరాభిమానులు చూస్తుంటే నాపై ఎంత బరువు బాధ్యతలు ఉన్నాయో అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నమ్మకంతో గెలిపించడం ఒకెత్తైతే ఉరవకొండ చరిత్రను తిరగరాసిన ప్రతి ఒక్కరికి శిరస్సువంచి నమస్కరిస్తున్నానన్నారు. తాను కష్టాలు, కన్నీళ్ళు, అవమానాలు చాలా చూశానని ఇప్పుడు అభిమానం చూస్తున్నాన న్నారు. గుండెల్లో పెట్టుకున్న నియోజకవర్గ ప్రజల కోసం ఒక గంట ఎక్కువైనా పనిచేస్తానుగాని నిమిషాన్ని కూడా వృధా చేయనన్నారు. రైతులు, మహిళలు, యువకులు అన్ని వర్గాల అభివృద్ధికి మొదటి కూలీనవుతానన్నారు. తనకు మంత్రి అనే పిలుపు కన్నా కేశవన్న..కేశవ్ అనే పిలిస్తేనే గుండె నిండుగా ఉంటుందన్నారు. సాగునీటి సమస్య కోసం రేపటి నుంచే పనిచేస్తానని చెప్పిన పయ్యావుల కేశవ్ నిద్ర మానుకొనైనా చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. 28 సంవత్సరాల వయసులో టీడీపీ జండా పట్టుకొని వస్తే ఆశీర్వదించారని నేను చేసిన తప్పులతోనే నన్ను ఓడించారుగాని మరొకటి కాదన్నారు. నేను అమరావతిలో ఉన్నా ఢిల్లీలో ఉన్నా నా గుండె చప్పుడు ఎప్పుడూ ఉరవకొండ..ఉరవకొండ అనే వినిపిస్తుందన్నారు. 30 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎవరినీ ద్వేషించలేదని ఎవరైనా దూరం అయినా వారిని అక్కున చేర్చు కుంటానన్నారు. పొత్తు ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పయ్యావుల కేశవ్‌కు కరువు సీమను సస్యశామలం చేసేందుకు అవసరమైన నిధులు తీసుకొచ్చే బాధ్యతుంటుందని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మినారాయణ అన్నారు.



ఉరవకొండలోని నిర్వహించిన సభలో బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

# బాత్‌టబ్‌కు రూ.45 లక్షల ఖర్చు!

- రుషికొండపై జగన్ దంపతుల 'మాయా మహల్'
- ప్రజల సొమ్ముతో నివసించటానికి రూ.500 కోట్లతో నిర్మాణం
- అప్పటి మంత్రి రోజాకు ఆ బంగ్లా ఎందుకుకట్టారో కూడా తెలియదా!
- రాష్ట్రపతి, ప్రధానమంత్రి కోసమని కొత్త నాటకం

**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార మాయలో ఉన్న జగన్‌రెడ్డి తనకే అధికారం శాశ్వతం అనుకున్నారని, రాష్ట్రంలో ఇల్లు లేక పేదలు అల్లాడుతున్నా... తాను, తన భార్య అప్పు డప్పుడు నివసించటానికి ప్రజలు సొమ్ము రూ.500కోట్లు వెచ్చింది రుషికొండకు గుండుకొట్టి మాయామహల్‌ను నిర్మించుకున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. జగన్‌రెడ్డి పెదవులపై మాత్రమే పేదల మాట.. అని మనసులో సిరుల మూట అని అన్నారు. నడిచేది ధనవంతుల బాట అని ఈ మాయా మహల్‌ను చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. సోమవారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలో ఏ నాయకుడు తన నివాసానికి ప్రజాధానం వెచ్చించలేదన్నారు. ఇంత భవనం నిర్మించలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల్లోభారతపార్లమెంట్ నిర్మాణానికి రూ.700 కోట్లు ఖర్చు అయ్యిందన్నారు. >>2



మీడియా సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



## కొత్త ఐటి విధానం తెస్తాం: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన ఐటీ పాలసీని అమలు చేసే దిశలో కీలక చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ విద్యా,ఐటి శాఖ మంత్రి లోకేష్ నారా స్పష్టం చేసారు. విశాఖను ఐటి హబ్‌ను చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏపీలో ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలను అందించే దిశలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న ప్రోత్సాహకలపై తనకు స్పష్టమైన నివేదిక కావాలన్నారు. ఐటి శాఖపై సోమవారం కుడా ఆయన సంబంధిత అధికారులనుంచి కీలక సమాచారం తెలుసుకున్నారు. మనం తీసుకుని వచ్చేనూతన ఐటీ పాలసీ కచ్చితంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అనుకూలరీతిలో ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు. తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలనిపేర్కొన్నారు. పేరున్న ఐటి. ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని లోకేష్ అధికారులకు తెలిపారు.

## 20న పిఠాపురానికి పవన్‌కల్యాణ్



**విజయవాడ,జూన్ 17,ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ నెల 20న తన అసెంబ్లీ సిగ్మెంట్ పిఠాపురం వెళ్ళనున్నారు. ఈ నెల 19న ఆయన సచివాలయంలో తన పదవి బాధ్యతలను స్వీకరించనున్నారు. ఇందుకోసం ఆయనకు సచివాలయంలో 212 చాంబర్(గదిని) కేటాయించారు. జనసేన పార్టీకి చెందిన ఇతర మంత్రులకు కూడా కీలక శాఖ లుదక్కాయి. మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పౌర సరఫరాలశాఖ, వినియోగదారుల వ్యవహారాలు అప్పగించారు. అలాగే మంత్రి కందుల దుర్గేష్‌కు పర్యాటకు, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలు అప్పగించారు సీఎం చంద్రబాబు నాయుడు. వీరం దరికి వరుసగా పవన్ కల్యాణ్‌కు కేటాయించిన చాంబర్‌లు పక్కనే గదులు కేటాయించారు. ఇక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదేళ్ళ పోరాటానికి ఫలితం లభించింది. గత పదేళ్లుగా రాజకీయాల్లో ఉన్న ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజల తరపున పోరాటం చేసారు.



సోమవారం న్యూఢిల్లీ ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో రాహుల్, ప్రియాంక తదితరులు

## వయనాడ్‌కు రాహుల్ గుడ్‌బై బరిలోకి ప్రియాంక

రాయబరేలి ఎంపీగా కొనసాగలని రాహుల్ నిర్ణయం

**న్యూఢిల్లీ, జూన్17:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా దీనిపై రాహుల్ నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ ఎంపి సీటును ఆయనవదులుకోనున్నారు. రాయ్‌బరేలీ ఎంపిగా >>2

# తిరుమలేశుడు ఎంతెంత 'దూరం'!

- కిలోమీటర్ల మేర పెరుగుతున్న క్యూలైన్లు
- స్వామిని చేరుకొనే సులభ'మార్గం' ఏమైంది?
- కార్యరూపం దాల్చని గత ఇఒ ప్రణాళిక
- క్యూలైన్ల కుదింపు తక్షణావసరం

**పి.పద్మనాభమ్/తిరుమల**

కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం కోసం రోజుకు లక్షలాదిమంది భక్తులు దేశం నలుమూలల నుండి తరలివస్తున్నారు. వచ్చిన ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శనమ్ కల్పించే మాట ఎలా ఉన్నా ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తులు సంతోషంగా తిరిగి వెళ్ళాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ఆకాంక్షించడం పరిపాటి. అయితే అందకుతగ్గట్లు తిరుమలలో ఏర్పాట్లు ఉన్నప్పటికీ పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తే ఆలయం వెలుపల కిలోమీటర్లు దూరం క్యూలైన్లు బారులు తీరి భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తుండటం పరిపాటిగా మారింది. ఈ విధానం మార్చాలని పదేళ్ళక్రిందట అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు అధ్యయనం చేసి ఆలయానికి చేరుకునే క్యూలైన్లు చేరువచేయాలని కార్యాచరణ సిద్ధం చేశారు. అందుకు తగ్గట్లు క్యూలైన్లు, కాంప్లెక్స్‌లు నిర్మించారు. అయితే ఇప్పటికీ ఆ విధానం అమలుకావడం లేదు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం రోజువారీగా సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు కొండపైకి వస్తే వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కోకంపార్టుమెంట్‌లో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి చేరుకోవాల్సి ఉంది. అంతేగాక 60వేలమంది భక్తులు దాటితే ఇక క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపిస్తాయి. ఇక్కడ ఎండకు, వానకు సామాన్యభక్తుల కష్టాలు వర్ణనాతీతం. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతం రోజుల్లో ఏకంగా 30నుండి 40గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. దీంతో వేలకిలోమీటర్లు దూరం నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తుంటాడు. ఈ విధానంలో మార్పుతీసుకువచ్చి, సామాన్యభక్తులకు క్యూలైన్లు చేరువ చేయడం ప్రస్తుతం టిటిడి అధికారులకు ఉన్న తక్షణ కర్తవ్యం. సామాన్యభక్తులకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌ను వినియోగించుకుంటే కొంతవరకు నిరీక్షణ కష్టాలు తప్పుతాయి.

**క్యూలైన్లు కుదింపు పై అధ్యయనం ఏదీ!?:** ఏడుకొండలవాడా గోవిందా గోవింద అంటూ నిత్యం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు ఆలయాన్ని చేరుకునేందుకు కిలోమీటర్లు దూరం విస్తరించిన క్యూలైన్లలో అవస్థలు తప్పడంలేదు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లు నిండితే ఇక సామాన్యభక్తులు ఎక్కడ నుండి వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌కు చేరుకోవాలనేది అర్థంకాని ప్రశ్నగా మారింది. ఇప్పటికీ తిరుమలేశుని దర్శనం కోసం టిటిడి అధికారులు రోజువారీగా ఆన్ లైన్‌లో 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలు, >>2






## వైఎస్సార్సీకి శిద్దా గుడ్‌బై

వ్యక్తిగత కారణాల వల్లనే అని జగన్‌కు లేఖ

**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ నేత, మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత శిద్దా రాఘవరావు వైఎస్సార్సీకి రాజీ నామా చేశారు. ఈమేరకు పార్టీ >>2

# పోలవరాన్ని నాశనం చేశారు



సోమవారం ప్రాజెక్టు చిత్రాలను తిలకిస్తున్న సిఎం చంద్రబాబు

>> ఆ నష్టం ఇప్పుడు తీవ్రమైంది అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వేళ అయిదు రోజుల్లోనే పోలవరం నిర్మిస్తున్న సంస్థను నిలిపివేసి రివర్స్ టెండరింగ్ పేరుతో మార్చారని ఆయన వివరించారు. లాస్ట్ గ్యాప్‌ను పూర్తి చేసి ఉంటే ఈ దుస్థితి ఉండేది కాదన్నారు. పోలవరం ప్రాజెక్టును ఇప్పటికి తాను 30సార్లు సందర్శించానని 100సార్లు పైగా సమీక్షించానని చెప్పారు. 2019-2020లో వచ్చిన భారీ వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ చాలా చోట్ల 35శాతం డ్యామేజ్ అయిందన్నారు. ఈ మరమ్మతులకు 427 కోట్లు ఖర్చు అవుతుందని, అదే తిరిగి నిర్మిస్తే 990 కోట్లు ఖర్చు అవుతుందని స్పష్టం చేశారు. కాఫర్ డ్యాం పైన కింద కలిపి 550 కోట్లతో కట్టారని వరదల కారణంగా వచ్చిన సుడిగుండాల వల్ల 250 మీటర్ల డ్యామ్‌కు గాను 150మీటర్లు కొట్టుకుపోయిందని తెలిపారు. ముఖ్యంగా గైడ్ బండ్ గరిష్ఠంగా కృంగిపోయిందన్నారు. ఈ దుస్థితిలో మళ్లీ చేపట్టే ఒక స్థాయికి తీసుకురావాలంటే మరో నాలుగు సీజన్లు పడుతుందని ఇంజనీర్లు చెబుతున్నారని అన్నారు. ఒక వ్యక్తి రాష్ట్రానికి ఎలా శాపంగా మారతారో పోలవరం పరిస్థితిని ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. 2020 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ జగన్ మూర్ఖత్వం కారణంగా ఈ పరిస్థితికి వచ్చిందన్నారు. మీడియా, ప్రజలు దీనిపై చర్చించాలని సిఎం కోరారు. వివర నిమిషంలో కాంట్రాక్టును మార్చే జగన్ ఈ స్థితికి తెచ్చారన్నారు. వారి మూర్ఖత్వం, అహంకార ధోరణి వల్ల పోలవరాన్ని పూర్తిగా సమస్యల సుడిగుండంగా చేశారని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. రింగుబండ్ వేసి పనులు ఏ విధంగా పూర్తిచేయాలి అనేదాన్ని అధ్యయనం చేస్తామన్నారు. కేంద్రంలో కూడా జలవనరులకు సంబంధించి అప్పటి నుంచి నలుగురు మంత్రులు మారారని ఇప్పుడున్న మంత్రికి ప్రాజెక్టు పూర్వాపరాలు వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు. 2014 నుంచి తమ ప్రభుత్వంలో ఏటా బడ్జెట్లో 13,683 కోట్లు కేటాయించగా గత ప్రభుత్వం దాన్ని పూర్తిగా తగ్గించి వేసిందన్నారు. ప్రాజెక్టులో ఇప్పుడు ఎన్నో చిక్కుముడులు ఉన్నాయని వాటిని ఒక్కొక్కటి పరిష్కరించాలన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి 194 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోగలిగితే రాయలసీమకు సైతం గోదావరి నీళ్లు ఇవ్వవచ్చని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ప్రాజెక్టు చైనాలో ప్రాజెక్టు కన్నా పెద్దదని 48 గేట్లు కలిగి రాష్ట్రంలో ఎన్నో జిల్లాలకు నీటి అవసరాలు తీర్చగలదన్నారు. ప్రాజెక్టు పరిస్థితిపై అఖిలపక్ష కమిటీలు వేయడం వల్ల ప్రయోజనం ఉండదని సమస్యలు ప్రజలు చర్చించాలని కోరారు. హెలికాప్టర్‌లో పోలవరం చేరుకున్న చంద్రబాబునాయుడు ముందుగా ఏరియల్ వ్యూ నిర్వహించారు. ప్రాజెక్ట్ పనితీరును, పరిస్థితిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలవరం ప్రాజెక్ట్ హిల్‌వ్యూ నుంచి స్పిల్‌వేను పరిశీలించారు. అధికారులతో సమీక్షించి వివరాలు తెలుసుకున్నారు. స్పిల్‌వే, కాఫర్ డ్యాం, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతిపై జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత వారితో కలిసి బస్సులో ప్రాజెక్ట్ పరిసరాలను పరిశీలించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించారు, పోలవరం కుడికాలువను ఎక్కడ వరకు పొడిగించవచ్చన్న అంశంపై అధికారులతో సమీక్షించారు. దీనితో పాటు నీటిని గరిష్ఠంగా ఉపయోగించుకునే అంశంపై కూడా సమీక్ష నిర్వహించారు. వైకుంఠపురం వరకు కుడికాలువ పను పొడిగించే అంశంపై పూర్తి స్థాయి నివేదికను తనకు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన కాంట్రాక్ట్ ఏజెన్సీలతో కూడా చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కాగా పోలవరం పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. గత ఐదేళ్లుగా పనులు జరగకపోవడం, కాపర్ డ్యామ్ దెబ్బతినడం పోలవరానికి శాపంగా మారాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. కొన్ని కట్టడాలు పూర్తిగా దెబ్బతినడంతో వాటిని మరమత్తులు చేయడం కంటే తిరిగి నిర్మించడం మంచిదని ఇంజనీర్లు చంద్రబాబునాయుడికి వివరించారు.

తొలుత మంత్రి నిమ్మల రామా నాయుడు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. పోలవరం ఎమ్మెల్యే బాలరాజు పలు వురు ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు.



సోమవారం చంద్రబాబును అభినందిస్తున్న ముస్లిం పెద్దలు

## సిఎం చంద్రబాబుకు పలువురు ముస్లిం పెద్దల బక్రీద్ శుభాకాంక్షలు

### ఇస్లాం సాంప్రదాయక దుస్తుల్లో ప్రార్థనలు చేసిన సిఎం

**విజయవాడ,జూన్17(ప్రభాతవార్తప్రతినిధి):** బక్రీద్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నివాసగృహంలో ఇస్లాం సంప్రదాయక పద్ధతుల్లో పవిత్ర ప్రార్థనలు చేసారు. సోమవారం ఉదయం ఆయన పోలవరం పర్యటనకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో పలువురు ముస్లిం సంఘాల నేతలు ఉండవల్లి నివాసంలో కలిశారు. ఆయనకు బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అప్యాయంగా ఆలింగనం చేసుకుని ముఖ్యమంత్రి వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీదు పవిత్ర,నిస్వార్థ జీవన విధానం,ఖుర్బాని తదితరంశాలపై ఆయన సంక్షిప్తంగా వారి వద్ద ప్రస్తావించారు. అనంతరం ముస్లిమ్ మతపెద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఆ సందర్భంగా సీఎం చంద్రబాబు ఇస్లాం సంప్రదాయక దుస్తులు ధరించారు. ఆయనను కలిసిన వారిలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షుబ్లీ, ఇతర ముస్లిం సంఘాల నేతలు ఉన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ముస్లిం మైనార్టీలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు. నాలుగు శాతం రిజర్వేషన్లు అమలవుతాయన్నారు.

# తిరుమలేశుడు ఎంతెంత 'దూరం'!

>> కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ దర్శనాలు, సామాన్యభక్తులకు సర్వదర్శన టైమ్‌స్లాట్ దర్శనాలు, సాధారణ సర్వదర్శనం దర్శనాలు అమలవుతున్నాయి. ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులు నేరుగా తిరుమలకు వస్తే గతంలో వైకుంఠం 2క్యూకాంప్లెక్స్ ద్వారా క్యూలైన్లలోనుండి భక్తులు ఆలయంలోనికి చేరుకునే విధానం ఉండేది. ఇప్పుడు సామాన్యభక్తులు ఈ దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. తిరుమలలో సులభంగా భక్తులు ఆలయంలోనికి చేరుకునేందుకు వీలుగా 2014వ సంవత్సరంలోనే వైకుంఠమ్ 1కు సమీపంలో ఏటిసి వద్ద ప్రత్యేక ప్రవేశ దర్శనాల కాంప్లెక్స్‌ను, కాలినడక భక్తులకు దివ్యదర్శనం కాంప్లెక్స్‌కు అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ సాంబశివరావు ముందుచూపుతో నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ రెండు విధానాల్లో టిక్కెట్లు ఉన్న భక్తులు నేరుగా ఈ కాంప్లెక్స్‌ల వద్దకు చేరుకుని ఆలయంలోనికి వెళ్ళేవారు.300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు భక్తులను ఎస్‌ఎంసి వద్ద క్యూలైన్లనుండి ఆలయానికి దగ్గరదారిని అమలుచేశారు.

అయితే ఇప్పుడు ఈ విధానం అమలుకాకపోగా కిలోమీటర్లు బారులుతీరిన క్యూలైన్లు సామాన్యభక్తుల ఓపికను పరీక్షించేలా టిటిడి అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇక ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్‌లేని భక్తులను రద్దీని బట్టి రేపాక్షి కూడలి నుండి గాని, పాత అన్నదాన కాంప్లెక్స్‌నుండి గాని క్యూలైన్లలోనికి భక్తులను అనుమతించేలా చూసేవారు.ఆ తరువాత తిరుమలకు వచ్చిన టిటిడి ఇఒలు, జెఇఒలు తమదైన రీతిలో విధానాల్లో మార్పులు తీసుకుంటూ సామాన్యభక్తులకు దర్శనంలో చుక్కలు చూపిస్తున్నారు. సహనాన్ని పరీక్షిస్తూ ఏకంగా 24గంటలుపైగానే దర్శనం సమయం నిరీక్షణ తప్పడంలేదు. ప్రస్తుతం టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు క్యూలైన్ల కుదింపుపై, సామాన్యభక్తులు స్వామిని దగ్గరగా చేరుకునేందుకు మార్గాన్ని అన్వేషిస్తే సంతోషదర్శనం చేయించినట్లేనని భక్తులు అభిప్రాయపడతున్నారు.

# బరిలోకి ప్రియాంక

>> కొనసాగనున్నారు. ఈ మేరకు ఎఐసిసి భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్‌గాంధీ వయనాడ్‌ను వదులుకుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దీంతో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీకిఛాన్స్ దక్కింది. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ రాయ్‌బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా పేరొందింది. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబంపై ఎంతో అభిమానం చూపుతున్నారు. అందుకే ఆ స్థానాన్నే రాహుల్ ఎంచుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నాం. వయనాడ్ ప్రజలకు కూడా కాంగ్రెస్ పై ఎనలేని అభిమానం చూపుతున్నారు. వారికోసం ప్రియాంకను బరిలోకి దింపుతున్నాం అని ఖర్గే వెల్లడించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. 'నా పోరాటానికి వయనాడ్ ప్రజలు ఎంతో మద్దతిచ్చారు. ఆ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డా. అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటాం. ప్రియాంక వయనాడ్ ఉత్తమ ప్రతినిధి కాబోతోందని నమ్ముతున్నా' అని రాహుల్ పేర్కొన్నారు.

# బాత్‌టబ్‌కు రూ.45 లక్షల ఖర్చు!

>> అప్పటి పర్యాటక శాఖమంత్రి రోజాకి ఎందుకు ఆ బంగళా కడుతు న్నారో కూడా తెలియదన్నారు. అధికారం పోతుందని తెలిసి తూతూ మంత్రంగా ప్రారంభం చేసి ఫెన్సింగ్ వేశారని వర్ల రామయ్య అన్నారు.

**రూ.500 కోట్లతో 25 వేల మంది పేదలకు ఇళ్లు నిర్మించవచ్చు:** రూ.500 కోట్లతో 25 వేలమంది పేదలకు ఇళ్లు నిర్మించవచ్చని అన్నారు. తాను తన భార్య అపుడపుడు ఉండటానికి జగన్‌రెడ్డి మామా మహల్‌ను కట్టుకోవటం సిగ్గుచేటని వర్లరామయ్య వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి ఏ రకంగా చూసినా పేదల మనిషి కాదన్నారు. మదించిన ధనవంతుడు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఇది గమనించారని, అందుకే జగన్‌రెడ్డికి 11 సీట్లకు ఇచ్చారన్నారు. జగన్‌రెడ్డి పేదవాడి పక్షం కాదన్నారు. ధనవంతుడి పక్షమన్నారు. సరైన వాత పెట్టారన్నారు. జగన్‌రెడ్డి భార్య,భర్తల ఆశా సౌధం రుషికొండపై కట్టిన మాయా మహల్‌లోని ఒక్క బాత్‌టబ్‌కు రూ.45 లక్షలు ఖర్చుపెట్టారని అన్నారు. ఆ టబ్ ఎవరికైనా ఇస్తే మంచి ఇల్లు కట్టుకోవచ్చని అన్నారు. ఈజిప్టు మార్బుల్స్‌తో మాయా మహల్ కడతారా? అని ప్రశ్నించారు. 7 స్టార్ హోటల్స్ కూడా లేని కారిడార్, జగన్‌రెడ్డి మాయామహల్ లో ఉందన్నారు. అంటే జగన్‌రెడ్డి ఏవిధంగా ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రపతి, ప్రధాని కోసం అని కొత్త నాటకం, నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. వాళ్లు కూడా ఈ భవనం చూసి ఆశ్చర్యపోతారని, జగన్‌రెడ్డి దుర్వినియోగాన్ని గమనిస్తారని అన్నారు. విదేశాల్లో కూడా ఇలాంటి భవనాలు అరుదుగా ఉంటాయని, జగన్‌రెడ్డి పేదలకు దూరంగా ఉండే వ్యక్తి అని అన్నారు. ఇదంతా చూస్తే జగన్ రెడ్డి రాజకీయాలకు పనికిరాడని అర్థమైందన్నారు. జగన్‌రెడ్డి భార్యభర్తల ఆశలను రాష్ట్రంలోని పేదలు ఆడియాశలు చేశారని,. పేదలను కించపరిచిన ఏపార్టీ అధికారంలోకి రాదని వర్ల రామయ్య పేర్కొన్నారు.

# 24 నుంచి అసెంబ్లీ

>> డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌ల ఎన్నిక ఖాయమంటున్నారు. ఈ విషయంలో నిన్నటి వరకు జనసేన,టీడీపీ మధ్య కొంత తర్జనభర్జన జరిగిన చివరికి రెండు పార్టీలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మండలిని ప్రభుత్వం డిప్యూటీ స్పీకరుతో పాటు భాషా సాంస్కృతిక వ్యవహారాలు,పాలనా భాషగా తెలుగు అమలు తదితరంశాల విషయంలో కీలకం చేస్తోందంటున్నారు.

# వైఎస్సార్సీకి శిద్దా గుడ్‌బై

>> అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి సోమవారం లేఖపంపారు. తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. కాగా సీనియర్ రాజకీయ నాయకుడిగా పేరొందిన శిద్దా రాఘవరావు ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శి నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఒకింత ఆసక్తి కనబర్చినా వైఎస్సార్సీ అధిష్ఠానం అంతగా పట్టించుకోలేదు. అద్దంకి, ఒంగోలు, మార్కాపురం అసెంబ్లీ స్థానాల్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీచేయాలనే ప్రతిపాదలను పార్టీ తిరస్కరించింది. దీంతో చివరిదాకా ఆయన మౌనంగా ఉండిపోయారు.

# గూడ్స్‌ను ఢీకొన్న ఎక్స్‌ప్రెస్

>>కున్నట్లు తెలుస్తోంది. రెడ్ సిగ్నల్ వేసినా గూడ్స్‌రైలు పట్టించుకోకుండా వెళ్లినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

**ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**

రైలు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీముర్ము విచారం వ్యక్తంచేశారు. 'ఈ విపత్కర సమయంలో నా ఆలోచనలన్నీ బాధిత కుటుంబాల వెంటేఉన్నాయి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయకచర్యలు విజయవంతమవ్వాలి' అని ముర్ము ఆకాంక్షించారు. పశ్చిమబెంగాల్‌లో చోటుచేసుకున్న రైలు ప్రమాద ఘటన తీవ్ర విచారకరమని ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని ఆరా తీశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ ఘటనాస్థలానికి బయల్దేరినట్లు వెల్లడించారు.

**రైలు ప్రమాదం తీవ్రంగా కలిచివేసింది : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**

పశ్చిమబెంగాల్‌లో కంచన్‌జంఘా రైలు ప్రమా దంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం స్పందించారు. రైలు ప్రమాదంలో చాలా మంది మరణించారనే వార్త తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. మృతుల కుటుం బాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. రైలు ప్రమాద ఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఘటనాస్థలంలో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు నిర్వహణ బృందాలు వెంటనే అక్కడకు చేరుకున్నాయన్నారు. అటు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీనిపై స్పందించారు. ఇది తీవ్ర దురదృష్టకర ఘటన అని విచారం వ్యక్తం చేశారు. సహాయకచర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

**మృతులకు రైల్వేశాఖ ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

రైలుప్రమాదంలో మృతి చెందిన వారికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబసభ్యులకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి రూ. 2.5 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ. 50 వేలు చొప్పున ఇస్తామని తెలిపారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని, సహాయకచర్యలు యుద్ధప్రాతిపదిక కొనసాగుతున్నట్లు రైల్వే మంత్రి వైష్ణవ్ తొలుత పేర్కొన్నారు. రైల్వే, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు పరస్పర సహకారంతో పని చేస్తున్నాయని తెలిపారు. ఘటనా స్థలికి సీనియర్ ఉన్నతాధికారులు చేరుకున్నారని పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఘటనపై రైల్వే శాఖ సహాయమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు స్పందించారు. ఈ విషాద ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

**పలు రైల్వే సర్వీసులు రద్దు.. మరికొన్ని దారిమళ్లింపు**

రైలు ప్రమాదం నేపథ్యంలో ఆ మార్గంలో పలు రైల్వే సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే శాఖ సోమవారం ప్రకటించింది. అలాగే పలు రైళ్లను దారి మళ్లించినట్లు వెల్లడించింది. 19 రైళ్లను రద్దు చేశామని.. మరో 9 రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు వివరించింది. అందులో దిబ్రుఘడ్-న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, హౌరా-న్యూజల్పాయిగురి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయని తెలిపింది. అలాగే రద్దు చేసిన రైల్వే సర్వీసులను ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 18-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.6.25,
స్వాతి మ.3.55,
వర్జ్యం రా.9.52-11.34,
దు.ఉ.8.19-9.12, 2) రా.12.07-1.00,
శుభ సమయం : ఉ.6.00-7.00,
సా.5.00-5.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. మీలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** ఆదాయం మించి ఖర్చులు పెరుగాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**సింహం:** ఆస్తి, వివాదాలు పరిష్కారమవుతాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. ఎదురైనా అవసరాలకు డబ్బు అందుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో సమస్యలు చిక్కులు పెట్టినానమర్థవంతంగా ఎదురుకొంటారు.

**కుంభం:** శుభకార్యాలలో పాల్గొంటారు. ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో జాప్యం జరిగినా పూర్తిచేస్తారు. ఆరోగ్యం, వాహనలపట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 216075
2nd Prize Rs.7000/- 77755
3rd Prize Rs.3500/-
06075 13323 18952 29897 36627
39922 50380 68248 73228 98201
4th Prize Rs.200/-
1842 3487 4793 5330 7114 7778 7918
8252 8645 9497
5th Prize Rs.100/-
0551 1131 2713 3953 4224 5757 6539
7855 9598 9830
6th Prize Rs.50/-
0087 1353 2777 4545 6255 7906 9029
0174 1514 2880 4601 6555 8122 9138
0186 1527 2964 4631 6644 8356 9238
0199 1677 3042 4697 6681 8536 9305
0542 1735 3254 5021 6684 8547 9313
0581 1826 3306 5144 6781 8592 9374
0741 1937 3367 5145 6795 8624 9428
0746 1965 3394 5411 6797 8646 9505
0875 1991 3550 5413 7022 8682 9550
0944 2333 3562 5680 7026 8709 9742
0977 2472 3588 5785 7181 8719
1071 2482 3694 5914 7414 8737
1223 2580 4138 6010 7493 8855
1326 2614 4353 6032 7579 8894
1332 2674 4483 6149 7751 9015

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 514821
2nd Prize Rs.7000/- 84630
3rd Prize Rs.3500/-
23795 31474 49777 63114 65980
66750 82091 87588 97061 98258
4th Prize Rs.200/-
0839 1057 2308 3253 6694 7438 7502
7800 9020 9907
5th Prize Rs.100/-
2341 2376 3643 4526 4702 5101 6534
9526 9532 9795
6th Prize Rs.50/-
0002 1039 2589 4546 6378 7848 9482
0004 1073 2598 4549 6447 7869 9678
0108 1182 2602 4603 6466 8182 9692
0152 1312 2783 5400 6746 8296 9750
0219 1347 2962 5450 6884 8348 9778
0235 1384 3140 5532 7094 8385 9809
0398 1442 3279 5611 7120 8477 9871
0552 1497 3302 5739 7205 8556 9880
0613 1563 3376 5892 7283 8557 9916
0621 1677 3441 6067 7404 8580 9945
0624 1870 3964 6154 7640 9030
0765 1989 3985 6207 7676 9041
0874 2034 4117 6305 7703 9112
0886 2408 4502 6332 7738 9406
0894 2550 4515 6353 7772 9421

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 443312
2nd Prize Rs.7000/- 50234
3rd Prize Rs.3500/-
03235 13185 16397 24666 42980
59462 62846 65019 86870 96452
4th Prize Rs.200/-
2100 2563 4691 5987 6325 6355 7073
7084 8151 9754
5th Prize Rs.100/-
0483 0993 2821 3748 4443 4921 5562
6123 8312 8576
6th Prize Rs.50/-
0008 2098 3539 4823 6229 7343 9153
0135 2465 3552 4859 6322 7420 9165
0370 2487 3572 5139 6358 7492 9213
0461 2595 3578 5150 6390 7620 9268
0519 2710 3666 5207 6437 7797 9397
0872 2798 3822 5293 6496 7804 9434
1047 3018 4067 5433 6639 7807 9450
1086 3046 4093 5474 6647 8122 9730
1367 3065 4314 5621 6824 8134 9897
1402 3077 4352 5740 6854 8231 9927
1406 3081 4385 5956 6927 8740
1520 3120 4455 6028 7050 8768
1697 3215 4567 6034 7071 8862
2075 3232 4589 6102 7185 8919
2091 3348 4811 6118 7333 8932

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 662288
2nd Prize Rs.7000/- 69151
3rd Prize Rs.3500/-
12862 29708 32232 55673 60338
66174 67195 79514 79922 96032
4th Prize Rs.200/-
0138 1270 3355 3824 6564 7276 7483
8673 9179 9693
5th Prize Rs.100/-
1044 1720 2855 5122 5541 5604 5765
5810 6728 9955
6th Prize Rs.50/-
0115 1397 2738 4048 5514 7123 8913
0146 1422 2741 4262 5664 7595 9045
0331 1447 2842 4359 5760 7774 9253
0410 1509 2871 4553 6120 7874 9334
0565 1648 2894 4570 6216 7917 9531
0595 1698 2904 4574 6240 8046 9569
0603 1711 2910 4604 6297 8121 9637
0636 1790 3130 4611 6473 8139 9731
0671 1844 3170 4773 6474 8188 9817
0746 2000 3263 4959 6530 8254 9929
0885 2135 3286 5050 6550 8304
0931 2185 3382 5094 6723 8357
0950 2380 3893 5207 6754 8725
1354 2399 3917 5268 6914 8793
1396 2711 4024 5311 6991 8808

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 124163
2nd Prize Rs.7000/- 18087
3rd Prize Rs.3500/-
00288 01021 25111 33919 34600
41617 43088 65351 76959 92743
4th Prize Rs.200/-
0290 3404 3815 4400 5723 5998 6521
7313 8102 9985
5th Prize Rs.100/-
0486 2998 4550 4869 5119 5956 8847
9338 9790 9997
6th Prize Rs.50/-
0170 1714 3329 4834 5877 7486 9313
0252 1723 3352 4835 5935 7488 9317
0367 1835 3366 4960 5968 7782 9386
0432 1905 3544 5121 5970 7818 9492
0645 1940 3732 5211 5989 7878 9598
0691 2375 3790 5234 6260 7893 9612
0692 2415 3809 5245 6365 7932 9653
1057 2539 3915 5301 6374 8207 9726
1124 2652 3932 5500 6523 8259 9836
1133 2721 3936 5529 6638 8326 9949
1244 2759 4043 5565 6793 8438
1321 2783 4279 5642 6897 8527
1434 2868 4430 5687 6904 9167
1574 3049 4471 5715 6950 9252
1590 3101 4673 5818 7067 9310

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 479557
2nd Prize Rs.7000/- 38420
3rd Prize Rs.3500/-
01868 03749 45741 47359 68259
75290 77783 80305 96961 98725
4th Prize Rs.200/-
1677 5905 5921 6325 6522 7695 7928
8387 9058 9276
5th Prize Rs.100/-
0696 1388 1800 2055 2141 3254 6044
7592 8408 9853
6th Prize Rs.50/-
0076 1266 2757 3883 5076 6766 9263
0107 1321 2772 3956 5218 6781 9336
0461 1350 2788 4182 5471 6844 9396
0473 1501 2838 4277 5497 7307 9467
0519 1558 2987 4326 5563 7786 9559
0619 1933 2989 4375 5829 7836 9562
0778 1959 3003 4397 5908 7946 9680
0897 1975 3122 4398 5929 7963 9737
0928 1998 3288 4405 6088 8214 9885
0944 2156 3470 4454 6103 8406 9899
0951 2392 3568 4462 6114 8570
0986 2485 3637 4708 6285 8650
1007 2597 3663 4822 6381 8757
1166 2668 3673 4842 6465 8792
1190 2690 3718 5033 6683 9059

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 364946
2nd Prize Rs.7000/- 98412
3rd Prize Rs.3500/-
03999 18453 21209 22612 67048
74578 77953 90419 91366 96188
4th Prize Rs.200/-
2128 3759 4723 5940 5976 8025 8230
8777 8845 9476
5th Prize Rs.100/-
0072 0199 5619 7074 7355 7497 9103
9154 9188 9280
6th Prize Rs.50/-
0008 1298 2718 3983 5248 6884 8740
0028 1398 2783 4006 5316 6969 8930
0230 1445 2835 4097 5424 6973 9165
0384 1462 2857 4119 5542 7001 9184
0483 1463 2871 4244 5718 7214 9283
0520 1541 2959 4331 5753 7241 9444
0722 1647 3199 4453 5896 7464 9571
0755 1723 3293 4695 5944 7537 9625
0782 1941 3449 4772 5999 7601 9799
0907 1984 3579 4774 6170 7630 9999
0937 2039 3723 4918 6194 8172
1040 2094 3772 5004 6255 8515
1192 2223 3850 5146 6359 8585
1227 2615 3891 5170 6470 8677
1234 2648 3961 5208 6490 8729

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 965143
2nd Prize Rs.7000/- 54594
3rd Prize Rs.3500/-
40634 40761 47412 54281 60472
76170 83793 84201 85366 96188
4th Prize Rs.200/-
0381 2124 2167 2257 5273 5640 8977
9046 9474 9759
5th Prize Rs.100/-
1263 1759 1809 1839 2396 2449 2769
4933 8290 8317
6th Prize Rs.50/-
0078 1774 3359 5398 6677 7880 9253
0188 1815 3406 5589 6712 7932 9296
0376 1843 3460 5620 6733 7986 9317
0763 1980 3476 5636 7180 8173 9709
0865 2091 3553 5699 7206 8235 9737
0959 2342 3718 5862 7225 8377 9808
0993 2425 3809 5887 7409 8381 9828
1119 2533 4148 6072 7425 8413 9844
1149 2794 4180 6151 7590 8430 9866
1232 2889 4456 6224 7622 8511 9978
1473 2949 4634 6385 7704 8551
1551 3054 4991 6398 7721 8673
1579 3098 5050 6473 7771 8816
1599 3169 5138 6502 7830 8882
1606 3306 5326 6642 7843 9242

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 246599
2nd Prize Rs.7000/- 37682
3rd Prize Rs.3500/-
00847 11024 42989 45375 69407
77623 78086 85467 86929 99204
4th Prize Rs.200/-
1088 2338 5401 5874 6078 6849 6858
7138 7266 8605
5th Prize Rs.100/-
0112 0676 0888 4188 4781 5671 6981
7715 8324 9987
6th Prize Rs.50/-
0090 2524 3501 5042 6924 7924 9199
0545 2542 3610 5093 6966 7928 9371
0799 2661 3639 5424 7034 7931 9384
0857 2669 3705 5482 7089 7988 9526
0883 2820 3805 5519 7090 8152 9615
0984 2847 3829 5535 7167 8230 9761
1275 2893 3935 5648 7180 8341 9768
1716 2908 4049 5768 7229 8511 9858
1799 2912 4173 5937 7406 8568 9905
1861 3009 4339 6393 7411 8714 9978
1890 3088 4380 6474 7561 8831
2281 3103 4384 6571 7593 8841
2348 3170 4640 6575 7675 8848
2414 3419 4760 6652 7733 8900
2419 3428 4806 6805 7873 9048

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 974835
2nd Prize Rs.7000/- 56576
3rd Prize Rs.3500/-
16582 34843 48070 51356 51463
61016 64263 67728 83858 89963
4th Prize Rs.200/-
0205 0442 0785 1526 1591 1712 3606
5011 8875 9541
5th Prize Rs.100/-
0177 0706 2444 3137 3297 4243 4974
6988 8343 9528
6th Prize Rs.50/-
0004 1288 2940 4413 5459 7081 8909
0052 1296 3036 4419 5507 7229 9121
0124 1444 3068 4437 5642 7370 9127
0231 1482 3198 4483 5650 7577 9319
0317 1740 3275 4647 5722 7628 9385
0354 1743 3410 4693 5772 7754 9478
0538 1783 3544 4818 5842 7829 9575
0600 1795 3546 4966 5884 7889 9732
0672 1848 3561 5070 5929 7895 9787
0736 2039 3568 5182 5986 8007 9798
0839 2187 3958 5282 6013 8077
0850 2315 3985 5317 6483 8139
1044 2573 4150 5323 6636 8188
1152 2671 4157 5351 6965 8571
1208 2829 4380 5359 7047 8848

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 258256
2nd Prize Rs.7000/- 82841
3rd Prize Rs.3500/-
14724 25457 36596 47381 47646
58711 69900 71586 82301 93424
4th Prize Rs.200/-
0114 0348 0530 2435 4541 4547 5437
7749 7867 8198
5th Prize Rs.100/-
0014 1930 3157 3788 4937 4987 6315
6388 6928 9048
6th Prize Rs.50/-
0009 1137 2320 4171 5353 6631 7945
0036 1264 2329 4288 5545 6725 8403
0051 1326 2386 4367 5641 6847 8900
0058 1342 2730 4408 5642 6848 8981
0237 1444 3076 4417 5742 6918 9186
0277 1471 3368 4464 5860 6952 9732
0289 1519 3443 4559 5974 7019 9764
0291 1535 3731 4598 6079 7332 9774
0311 1585 3761 4615 6167 7371 9817
0421 1606 3813 4711 6169 7409 9831
0453 1688 3844 4772 6175 7453
0602 1703 3886 4789 6355 7532
0608 1865 3969 4988 6455 7647
0863 1880 4046 5233 6459 7807
0944 2319 4051 5271 6515 7909

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 768844
2nd Prize Rs.7000/- 57325
3rd Prize Rs.3500/-
13313 24724 35408 46663 68376
79430 79552 81426 92314 92465
4th Prize Rs.200/-
0175 0754 3176 3201 3244 3316 3394
5030 6175 7047
5th Prize Rs.100/-
0413 0810 2472 4674 5209 6106 6394
6659 6877 9557
6th Prize Rs.50/-
0098 1563 3252 4835 6185 7726 9333
0099 1568 3264 4892 6211 7977 9505
0443 1572 3379 5580 6242 8054 9638
0650 1664 3466 5632 6335 8056 9639
0691 1913 3564 5851 6357 8060 9666
0693 1997 3631 5864 6673 8086 9709
0905 2003 3649 5917 6855 8197 9815
0949 2222 3934 5921 6893 8216 9900
0988 2543 4040 5963 6946 8338 9965
1121 2617 4056 6052 6974 8467 9983
1203 2639 4075 6076 7146 8509
1323 2670 4249 6078 7261 8704
1331 2726 4251 6085 7272 9045
1429 3102 4327 6087 7398 9130
1518 3145 4577 6159 7492 9133

18-6Pg3exHMNWJQE.qxd:18-6Pg3exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1



# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

**- ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని కోరుకుంటున్నా: డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి పండుగలోనూ గొప్ప ధార్మిక సందేశం, విశిష్టత నిబిడీకృతమై ఉంటుందని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇస్లాం మతంలో విశ్వాసం ఉన్నవారు రంజాన్‌ను ఎంత భక్తి,శ్రద్ధలతో జరుపుకుంటారో బక్రీద్ పండుగను కూడా అంతే నిష్టతో చేసుకుంటారని అన్నారు. ప్రవక్త మహ్మద్ త్యాగనిరతిని స్మరించుకుంటూ నిర్వహించుకునే ఈ పండుగ ముస్లింలందరికీ భగవధానుగ్రహం కలుగజేయాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్‌యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాల్లో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నానని పవన్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీపై కసరత్తు చేస్తున్న సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** నామినేటెడ్ పదవుల భర్తీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు ప్రారంభించారు. ఒక పక్క ప్రభుత్వ పాలన వ్యవస్థను సరిదిద్దుకుంటూ,మరో పక్క మంత్రి పదవులు దక్కని ప్రజాప్రతినిధులను,కీలక నాయకులకు నామినేటెడ్ పదవులను కట్టబెట్టేందుకు ఆయన చర్యలు ప్రారంభించారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి నామినేటెడ్ పదవులిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో మాదిరిగా జాప్యం చేయకుండా నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని ఆయన భావిస్తున్నారు. పార్టీ ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో జరిపిన టెలీ కాన్ఫరెన్సులో చంద్రబాబు స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది. కూటమి విజయాన్ని కార్యకర్తలకు అంకితం చేసినట్లు టెలీ కాన్ఫరెన్సులో చంద్రబాబు పేర్కొన్నారు. ఘన విజయానికి కారణమైన కార్యకర్తల కుణం తీర్చుకుంటామన్నారు. త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ జరుగుతుందన్నారు. ఎవరు ఏ మేరకు పని చేశారననే సమాచారం పార్టీ దగ్గర ఉందన్నారు. కష్టపడిన వారికి ప్రోత్సాహం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్ర బాబు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చామని కక్ష సాధింపు చర్యలకు పాల్పడొద్దన్నారు. గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించడం ఖాయమన్నారు. గతంలో ఏర్పాటు చేసిన చోటే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని వంద రోజుల్లో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ జరుగుతుందన్నారు. గత 20 ఏళ్లలో గెలవని సీట్లు ఇప్పుడు వచ్చాయంటే అది గాలివాటం కాదు, ప్రజలు నమ్మకంతో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అని వెల్లడించారు. కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో 57 శాతం ఓట్ షేర్ ను సాధించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మెజారిటీని మనం కాపాడుకోవాలని నేతలకు సూచించారు. కార్యకర్తలకు సాధ్యమైనంత వరకు అందుబాటులో ఉంటానని సీఎం చంద్రబాబు తెలిపారు. నామినేటెడ్ పదవుల భర్తీలో గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో విపరీతమైన గ్యాప్ ఉండేది.అయితే ఈ పర్యాయం మరో నెలలోపు ఈ పదవులు భర్తీ చేయాలనుకుంటున్నారు.

# ఈద్గాలో మంత్రి లోకేష్ బక్రీద్ ప్రార్థనలు

**-ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు**



**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** బక్రీద్ పండుగ పురస్కరించుకుని రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి అంజుమన్-యి-హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా వద్ద మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది. ఇస్లాంలో త్యాగం, దానగుణాలకు ప్రత్యేకమైన స్థానముందని , ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈద్ అల్ లదా (బక్రీద్) సమాన భావన పెంపొందిస్తుందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రార్థన అనంతరం లోకేష్ ముస్లిం సోదారులను ఆప్యాయంగా పలకరించి అందరితో ఫొటోలు దిగారు. ముస్లిం సోదరులుఎదుర్కొం టున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

# అల్లా ఆదేశాల్ని అమలు చేసారు.. చిరస్థాయిగా నిలిచారు

**- బక్రీద్ ప్రార్థనల్లో మత గురువుల బోధ**

**శ్రీకాళహస్తి, జూన్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం బక్రీద్ పండగ సందర్భంగా ఈదుల్ అజ్‌హా ప్రార్థనల్ని ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. . ఈదుల్ అజహ్ ప్రార్థనలను రాజీవ్‌నగర్ ఈద్‌గాహ్‌లో 7గంటలకు ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ఉదయం 8 గంటలకు అయ్యనాడు చెరువులో ఉదయం 8.30గంటలకు ప్రార్థనలు జరిపారు.ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తినయిం సాహెబ్ పండగ ప్రాధాన్యతను సుదీర్ఘంగా వివరించారు. మహానీయులు,ప్రవక్తల త్యాగనిరతి భావి తరాలకు మార్గ దర్శకం కావాలన్నదే అల్లాహ్ సందేశం అని సోమవారం ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తీనయిం సాహెబ్ ప్రవక్తల సత్యసంధతను వివరిస్తూ అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేయటం ఒకటైతే కలలో వచ్చిన సందేశాన్ని తూచ తప్పక భావితరాల హృదయాల్లోచిస్థాయిగా నిలిచారు. ఇబ్రహీం ఖలీలుల్లా సొల్లె అలా సొల్లం. ముఖ్యంగా బక్రీద్ అంటే 'ఖుర్బాని' అని అర్థంగా వివరిం చారు. స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వని వారి జీవితం నిరర్థక మన్నారు.'దైవాజ్ఞతో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి కూడా వెనుకాడని మహా నీయుని జ్ఞాపకార్థం జరుపుకునే పండగే బక్రీద్ అని బోధించారు.అంతరార్థం మన బిడ్డలను క్రమశిక్షణతో పెంచాలని, బిడ్డలు తల్లిదండ్రుల మాటను జవదాటకూడదని అర్థం అన్నారు. అలాంటి మహానీయుల సంతతి నేడు ఎలా ఉందో మనం ఆత్మపరిశీలన చేసుకొవాలని సూచించారు. ఇస్లాం పుట్టినప్పటి నుంచి ఎందరో ప్రవక్తలు జన్మించారని వారిలో చివరి ప్రవక్త మహా మ్మద్ సొల్లె అలా సొల్లం అని వివరించారు. ఆయన కుటుంబీకులు ఇబ్రహీం ఖలీ లుల్లా, ఇస్మాయిల్ జబీ ఉల్లాలు తండ్రి కొడుకులని వివ రించారు. ఇబ్రహీం ఖలీలుల్లాకు (80సంవత్సరాల వయస్సులో) వృద్ధాప్యంలో ఇస్మాయిల్ జబీఉల్లా జన్మించారన్నారు. ఇబ్రహీం ఖలీలుల్లా జీవితాంతం అల్లాహ్ ఎన్నో దైవభక్తి



పరీక్షలు నిర్వహించి భావి తరాలకు మార్గదర్శకం చేశారన్నారు.ఆయన ఇస్లాం మత వ్యాప్తికి విగ్రహారాధనను వ్యతిరేకించినందుకు అగ్గిపరీక్షను ఎదుర్కొన్నారని తరువాత దైవాజ్ఞను ఆచరించటానికి తన భార్యా బిడ్డల్ని మంచినీరు సైతం లేని కారడవుల్లో వదలిపెట్టిన ఆయన మరో పరీక్షలో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి సిద్దపడ్డారని వివరించారు. అంటే ఏదైనా దైవాజ్ఞతోనే జరుగుతుందన్నది వాస్తవమన్నారు. అలాంటి బలిదానాల సంతతి నేడు ఏం చేస్తుందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవా లన్నారు. ఆర్థిక స్థోమత కల్గిన వారు 'హజ్' చేయాలని అలాగే ఖుర్బానీ ఇవ్వాలని దివ్యఖుర్ ఆన్ సూచిస్తుందని అయితే ఎందరు ఆచరిస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే దైవం మనల్ని కాపాడుతాడని గ్రహించాలన్నారు. మతం మంచిని నేర్పుతుందని అయితే దాన్ని వక్రమార్గాన నడుపుటకు కొన్ని దుష్టశక్తులు పాటుపడుతున్నాయన్నారు. ఈ మాయా జాలాన్ని విడనాడి దైవ మార్గంలో పయనించాలన్నారు. ఏర్పాట్లను కమిటి అధ్యక్షులు హాజీ బియస్ అక్రమ్‌సాహెబ్, ఖలీలుల్లా హుసేని, అంజద్ బాషా,ఉమర్, హామీద్,త ాజుద్దీన్, శ్రీకాళహస్తి ఖాజీ మున్నాభాయ్, వారి సహాచరులు పర్య వేక్షించారు. అలాగే హాఫీజె ఖుర్ ఆన్‌లు రేహాన్ సాహెబ్ మహమ్మద్ ఆలీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.మైనారిటి ముస్లింలకు అండగా తానున్నానని సామాజికాభివృద్దికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి సాధిస్తామని వివరించారు.

# తిరుమల సమాచారం

## చిన్న అసౌకర్యం కూడా కలిగించొద్దు

**నూతన ఇఒ శ్యామలరావు తనిఖీలు**



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకూడదని, ఆ దిశగా టిటిడి అధికారులు సమన్వయంతో పనిచేయాలని టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత వరుస తనిఖీలు చేస్తున్నారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలలో లడ్డూకౌంటర్లు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, క్యూలైన్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో లడ్డూల నాణ్యత బరువును పరిశీలించారు. వరుసగా లడ్డూల నాణ్యత లేదని భక్తుల నుండి ఫిర్యాదులు,ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపధ్యంలో నూతన ఇఒ శ్యామలరావు తనదైన రీతిలో తనిఖీలు చేస్తున్నారు. వసతి గృహాల గదులను పరిశీలించారు. గదుల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ తనిఖీల్లో జెఇఒ గౌతమి, డిప్యూటీ ఇఒ లోకనాథం, భాస్కర్, విజిలెన్స్ సిబ్బంది పాల్గోన్నారు.

## రేపటి నుండి గోవిందుని ఆలయంలో జ్యేష్టాభిషేకాలు



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడు రోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్ మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవ మూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవ మూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు 19వతేదీ బుధవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవ మూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢ వీధుల్లో ఊరేగిస్తారు.

రెండవరోజు యధా విధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవ మూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 21వతేదీ శుక్ర వారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింప జేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించు కుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## భక్తులు సంతోషపడేలా సేవలందించండి



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, తిరుమలలో సేవలపట్ల భక్తులు సంతోషపడేలా చూడాలని నూతన టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. దర్శనం, వసతి, నాణ్యమైన అన్నప్రసాదాలు, పారిశుధ్యం, తదితర సౌకర్యాలు అత్యున్నతతంగా అందించాలన్నారు. ఇదీ మనబాధ్యత అని అధికారులకు గుర్తుచేశారు. భక్తుల నుండి అందని అభిప్రాయాలను వారి అంచనాలను చేరుకోవడానికి మనమందనం ఇంకా కృషి చేయాలన్నారు. సోమవారం ఉదయం తిరుమలలోని గోకులం అతిధిగృహంలో జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆయన సమీక్షించారు.

## తెలంగాణలో ప్రజల ఆకాంక్ష నెరవేరింది

**- మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి**



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో ప్రజాపాలన ప్రారంభమై జనరంజకంగా పథకాలు అమలుచేస్తున్నామని తెలంగాణ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలన సాగుతోందన్నారు. తెలంగాణా మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి సోమవారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వరల్డ్‌క్లాస్ రైల్వే స్టేషన్‌గా రాజమండ్రి

**- రూ.250 కోట్లతో పునరాభివృద్ధి పనులు**

**- ప్రాజెక్టు పనులను సమీక్షించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**

**గుంతకల్లు రైల్వే, జూన్ 17 ప్రభాతవార్త** రాష్ట్రంలో జరుగుతున్న, కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి, మౌలిక, భద్రత రైల్వే ప్రాజెక్టు పనులపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే రాజమండ్రిలో రాబోయే ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ రూ.250 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన రాజమండ్రి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికై ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ప్రస్తుత రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో ప్రతి రోజు 92 రైళ్ళు రాకపోకలు సాగిస్తున్నాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.250 కోట్ల అంచనా వ్యయంతో పునరాభివృద్ధి పనులు చేపట్టారు. సువిశాలమైన కాన్కోర్ స్, టెర్మినల్ భవనంతోపాటు, రూఫ్ ప్లాజా, ఫుడ్ కోర్ట్, రిటైల్స్, ఎటిఎం, వన్ స్టేషన్ ప్రోడక్ట్స్ స్టాల్స్, క ఇడ్స్ ప్లే జోన్, ఫార్మసీ, ఇంటర్నెట్, టాయిలెట్స్ వంటి ముఖ్యమైన సౌకర్యాలను ప్లాట్ ఫారంలపై ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే వర్గాలు త ఎలిపాయి. నగరానికి ఇరువైపులా ఏకీకృత భవనం, సీనియర్ సిటిజన్స్, వికలాంగుల సౌకర్యార్థం దివ్యాంగాజన్ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక సౌకర్యాలు, సువిశాలమైన సర్క్యులేటింగ్ ఏరియా, డ్రాప్, పికప్ కై వచ్చే వాహనాలకై ప్రత్యేక సదుపాయాలు, పర్యావరణ హిత భవనాలు, ఎనర్జీ సేవింగ్, సోలార్ ప్యానెల్స్ ఫైర్ ఫైటింగ్, ఇంకుడు గుంతలు, వృథా నీటి పునర్వినియోగం,

వ్యర్థ పదార్థాల సరిమయు వినియోగం, వాణిజ్యాభివృద్ధికి స్థలాల కేటాయింపు, ప్లాట్ ఫారమ్‌లు, రైలు మార్గాల, సిగ్నలింగ్ వ్యవస్థల పునరాభజవృద్ధి, ఎయిర్ కండిషన్డ్ వెయిటింగ్ లాంజ్‌లు, ఎస్కలేటర్లు, ఎలివేటర్‌లతో సహా ప్రయాణికుల సౌకర్యాల పెంపుదల, హరిత భవనాలు, ఇందన పొదుపులో సమర్థనీయమైన వ్యవస్థ మెరుగైన ప్రయాణికుల రక్షణ, భద్రతా నిఘా వ్యవస్థలతో పునరాభివృద్ధి చేయబడిన అధునిక రాజమండ్రి రైల్వే స్టేషన్ 2071-72 నాటికి గంటకు 9,533, రోజుకు 95,328 మంది ప్రయాణి కులకు అత్యుత్తమ సేవలు అందించగలిగేలా చూస్తామన్నారు.

# సింహాద్రినాధుని దర్శించుకున్న హోంమంత్రి వంగలపూడి అనిత



**అప్పన్న భూములను పరిరక్షిస్తామని హామీ**

**సింహాచలం జూన్ 17 ప్రభాతవార్త :** సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి.అనిత దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి ,ప్రధానార్చకులు సంప్రదాయ ప్రకారం పూర్ణ కుంభంతో పూలమాలలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కొంతమంది పోలీసులు వైసిపి తొత్తులుగా పని చేశారు అని, వదిలితే వైఎస్సార్ కండువా వేసుకోవడానికి సిద్ధమైపోయారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అలాంటి వారందరిని హెచ్చరిస్తున్నాని ప్రజలకు సేవ చేయ్యాలనుకుంటే ఉండండి. లేదు ఇంకా వైఎస్సార్ సిపి రక్తం మాలో ప్రవహిస్తుందని భావన ఉన్న మీకు మీరే తప్పుకోండి అని ,వేరే విదులకు వెళ్ళిపోండాని శాంతి భద్రతలో వద్దని, హోంమంత్రి తనదైన శైలిలో పోలీసులు ను హెచ్చరించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగానికైనా జీతాలు ఇచ్చేది ప్రజలు సోమ్ము వారికి పని చేయ్యాలని అలా కాకుండా ఎవరికో తొత్తులుగా పనిచేస్తామంటే ఊరుకోనే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. శ్రీవరాహాలక్ష్మి నృసింహా స్వామి ఆలయ భూములను పరిరక్షిస్తామని మంత్రి అనిత అన్నారు. ఒక సెంటు భూమి కూడా అన్యక్రాంతం కాకుండ చూస్తామని పునరుద్ఘాటించారు.

# పశ్చిమ బెంగాల్ రైలు ప్రమాదం దురదృష్టకరం :

**డిప్యూటీ సిఎం పవన్**



**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రం న్యూ జల్పాయిగురి ప్రాంతంలో చోటుచేసుకున్న రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి లోను చేసిందని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. కాంచనగంగ రైలును గూడ్స్ ఢీకొట్టిన ఈ ప్రమాదంలో 15 మంది మరణించటం దురదృష్టకరమని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని పవన్ తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని రైల్వే మంత్రిత్వ శాఖను కోరుతున్నానని తెలిపారు. ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన కవచ్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. ఆదునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాలకు తావులేని ప్రయాణాన్ని ప్రజలకు అందించాలని పవన్ పేర్కొన్నారు.

# ఎపి మంత్రి సంధ్యారాణి బాధ్యతల స్వీకారం

**ఐటిడిఎ, ఐసిడిఎస్‌లను ప్రక్షాళన చేస్తామన్న మంత్రి**

**విజయవాడ,జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో మంచినీరు.సాగునీరు,విద్యా,వైద్యం తమ ప్రథమ ప్రాధాన్యతాంశాలని స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేసారు.సీఎం చంద్రబాబు నాయకత్వం, మార్గదర్శనంలో స్త్రీ,శిశు సంక్షేమాన్ని అత్యంత ఆదర్శనీయంగా అమలు చేస్తామన్నారు.స్త్రీలు, పిల్లల్లో పౌష్టిక విలువలు పెంచే దిశలో ఆహారం,వారి మంచి ఆరోగ్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గుమ్మడి సంధ్యారాణి సోమవారం వేదమంత్రో చ్చరణల నడుమ సచివాలయంలోని తన మంత్రిత్వశాఖ చాంబర్‌లో ప్రవేశించారు.తన చాంబర్‌లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటోలు ఏర్పాటు చేసారు. పదవి బాధ్యతలను స్వీకరించిన తరువాత ఆమె మీడియాతో మాట్లాడుతూ ఐటీడీఏ.ఐసీడీఎస్ లను కచ్చితంగా ప్రక్షాళన చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారం చేస్తామన్నారు.ఇప్పుడు గిరిజ పాఠశాలల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువ అయ్యాయన్నారు.మంచినీరు. సాగునీరు, విద్యార్థి గిరిజన ప్రాంతాల్లో మా ప్రథమ ప్రాధాన్యం అన్నారు.గిరిజన హాస్టళ్ళలో వర్షాలు కురిసినప్పుడు జబ్బుల బారిన పడుతున్నారు. దీనితో ఏఎన్ఎంలను గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వేస్తున్నామన్నారు.544 పాఠశాలలో వారిని నియమి స్తున్నామన్నారు. ప్రస్తుతం దగ్గరల్లో ఉన్న ఏఎన్ఎంలను డిప్యూటేషన్‌పై హాస్టళ్ళకు పంపుతామన్నారు.తనకు ఇచ్చిన శాఖలు చాలా కీలకమై నవన్నారు.



స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడిసంధ్యారాణి బాధ్యతలు స్వీకరించిన దృశ్యం

శాఖలో ఇబ్బందులుంటే తెలియచేస్తే పరిష్కరిస్తానన్నారు. మంత్రిగా తన ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన సీఎం చంద్రబాబుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఆయన మంచి విజన్ ఉన్న నేత అన్నారు.రాష్ట్రంలో గత అయిదేళ్ళ అభివృద్ది కుంటుపడిందన్నారు.సీఎం చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు రాష్ట్రానికి కచ్చితంగా పూర్వవైభవం తీసుకుని వస్తారన్నారు.ఇప్పటికే దార్శనీకుడు చంద్రబాబు క్షణం తీరిక లేకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టారన్నారు.గిరిజన ప్రాంతాల్లో ఎవ్వరికైనా అనారోగ్యం వస్తే డోలీలపై మోసుకుని రావడం ఇప్పటికి ప్రచురణ,ప్రసార మాధ్యమాల్లో చూస్తున్నామన్నారు. గిరిజన మారుమూల ప్రాంతాలకు అత్యావసరసేవా వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు.అవసరతను బట్టి ద్విచక్ర అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, కమీషనర్ జెవి మురళి, గురుకుల సొసైటీ కార్యదర్శి సదా భార్గవి,ఇఎన్సీ శ్రీనివాస్, ఎండీ జీసీసీ సురేశ్ పలువురు ఉన్నతాధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

# కోనసీమలో దారుణం.. తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 17, ప్రభాతవార్త :** కోనసీమలో దారుణం చోటుచేసుకుంది. 9 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం గూడపల్లి పల్లిపాలెంలో ఈ దారుణం జరిగింది. గ్రామానికి చెందిన 9 ఏళ్ల బాలికపై అదే గ్రామానికి 55 ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి పాల్పడా డు. ఈనెల 12వ తేదీన జరిగిన ఈ సంఘటనపై బాలిక తండ్రి 16వ తేదీ ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫోక్సా చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు ఎస్సై తెలిపారు.

వార్త

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపైనే వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.

-గిబ్బర్

# పంచాయతీలను పాడుపెట్టొద్దు!

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానిక సంస్థల ప్రతినిధులకు అప్పగించేందుకు పాలకపెద్దలకు మనసు రావడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు ఇవే మాటలు పదే పదే చెప్తూనే ఉన్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థ ప్రతినిధులకు ప్రాధాన్యత తగ్గిస్తూనే వస్తున్నారు. దాదాపు సర్పంచులను అధికారంలేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది వాస్తవం. ఇందుకు కారణం ఆ పార్టీ, ఈ పార్టీ అనేదానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు తమ ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచులను పక్కనబెట్టారు. వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచులను, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఇలాంటి చర్యలతో గతంలో ఉన్న ప్రాధాన్యత కూడా స్థానిక ప్రతినిధులకు లేకుండా పోయింది. గత ఎన్నికల్లో కూడా నేతలు చేసిన వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని ప్రధానంగా తాము పుట్టిన, పెరిగిన ఊరికి సేవలు అందించాలని నూతనోత్సాహంతో ఎందరో యువతీయువకులు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులు మండలాధ్యక్షులు తదితర స్థానిక పదవులకు ఎన్నికై తాముచేసిన వాగ్దానాలను తీర్చేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో తాము ఏమీ చేయలేమనే విషయం చాలా కాలానికి కానీ వారికి అర్థంకాలేదు. అయినా తమ ప్రజలకు తాము చేసిన వాగ్దానాలను పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొన్ని ప్రాంతాల్లో సర్పంచులు పనులు పూర్తి చేశారు. అయితే ఎంతకీ ఆ బిల్లులు రాకపోవడం, ఆఫీసుల చుట్టూ తిరిగితిరిగి ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి, మరొకపక్క గ్రామప్రజల ముందు తలవంచుకోలేక తెలుగు రాష్ట్రాల్లో ఆత్మహత్యలకు పాల్పడిన సర్పంచులున్నారు. మరెందరో స్థానికప్రజా ప్రతినిధులు పడుతున్న వేదన అంతాఇంతాకాదు. ఇలాంటి పరిస్థితుల్లో గతజనవరి 31తేదీతో వారి పదవీకాలం పూర్తయిపోయింది. ఫిబ్రవరి నుంచి మాజీలైపోయారు. మరో ఆరునెలలపాటు వారికే పొడిగించే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించారు. రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అప్పటి నుంచి మాజీలుగా మారి బిల్లులకోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఎప్పుడు వస్తాయో తెలియదు. చెప్పేవారు లేరు. వారిపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులంటే ఎంతో గౌరవ మర్యాదలుండేవి. భారతదేశంలో స్థానిక సంస్థలకు ఎన్నో వేల సంవత్సరాల చరిత్రఉంది. చంద్రగుప్తుడికంటేముందు నుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నాయి. అప్పుడు కూడా గ్రామ సభలుండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతో ప్రాధాన్యతనిచ్చేది. ఇలా ప్రాచీనకాలం నుండి మన దేశంలో ఏదో ఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒకముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు చేర్పులు చేశారు. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలకపెద్దలకు మనసు ఒప్పడంలేదు. రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టే దురదృష్టపురోజులు దాపురించాయి. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటు చేసు కున్నా ప్రభుత్వాలు మారినా అధికార వికేంద్రీకరణలో మాత్రం ఆది నుంచి పాలకపెద్దలు జాగ్రత్త పడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థకు పంచాయతీరాజ్ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రానికి మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వడానికి ఇష్టపడకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వల్లించే నేతలు పంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించి రాజ్యాంగం కల్పించినఅధికారాలు ఆసంస్థలకు దఖలుచేయాలి. ప్రజాస్వామ్యానికి మూలమైన స్థానిక సంస్థలను నిర్వీర్యంచేయడం ఏమాత్రం సమంజసంకాదు.

విగ్రహాన్ని దేవునిగా తలచి పూజించడం శ్రేష్టం. దేవుణ్ణి విగ్రహంగా భావించడం దోషం.



డబ్ల్యు ఎమర్సన్

శత్రువుని జయించినవాడు విజేతకాదు. శత్రుత్వాన్ని జయించినవాడే నిజమైన విజేత.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

ప్రమోషన్స్ ద్వారా ఏర్పడే ఖాళీలు డిఎస్సీలో జతచేయాలి. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ ద్వారా ఏర్పడే తొమ్మిదివేల ఉపాధ్యాయ ఖాళీలు ప్రస్తుతం ఉన్నడిఎస్సీ నోటిఫికేషన్స్‌లో జతచేసి లక్షలాది మంది నిరుద్యోగులకు న్యాయం చేయాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ ద్వారా 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఎన్నికల్లో పెద్దఎత్తున డిఎస్సీ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. గత ప్రభుత్వం జారీ చేసిన 5089 టీచర్ పోస్టులకు కొత్త ప్రభుత్వం మరో ఆరువేల టీచర్ పోస్టులు మాత్రమే జత చేసి 11062 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. గతఎనిమిది సంవత్సరాలుగా టీచర్ పోస్టులు భర్తీ కాలేదు. హేతుబద్ధీకరణ అంటూ టీచర్ పోస్టులను కుదించకుండా మొత్తం ఖాళీలు ప్రస్తుత డిఎస్సీలోనే కలిపి అందరికి న్యాయం చేయాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### కూరగాయల ధరలు తగ్గించాలి

రాష్ట్రంలో కూరగాయాల ధరలకు రెక్కలొచ్చాయి. ఎండాకాలం ముగిసినా కూడా ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. దీనివల్ల పేదమధ్యతరగతి ప్రజలకు ఎంతో భారం అవుతుంది. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన జనంజేబులకు చిల్లిపడింది. ఇక కూరగాయల ధరలు కూడా పెరగడం వలన జనంతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏమికొనాలో ఏమితినాలో అనిజంకుతున్నారు. కావునా ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై తీవ్రంగా స్పందించాలి. ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టిశేషగిరి, సికింద్రాబాద్

### స్మార్ట్‌ఫోన్లదే రాజ్యం

అన్ని పనులు సాధ్యమైనంతవరకు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఇందుకు స్మార్ట్‌ఫోన్ కారణమని చెప్పుకోవచ్చు. ప్రస్తుత పేద, ధనిక, అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల ప్రజలు స్మార్ట్‌ఫోన్‌ను విరివిగా వినియోగిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ వల్ల గడియారాలు, టార్చిలైట్లు, రేడియో, పోస్ట్‌కార్డు వినియోగం, స్టూడియోలో ఫొటో తీయించుకోవడం వంటివితగ్గిపోయాయి. ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ మనిషి జీవితాన్నే శాసిస్తుంది.

-సి.ఎన్.మూర్తి, అంబాజీపేట

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

**కూటమిగా** ఏర్పడిన తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. పంచాయతీరాజ్ శాఖ తీసుకున్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఆ శాఖను ప్రక్షాళన చేయాలి. గ్రామాల్లో సామాజిక పెన్షన్ల పంపిణీ చేయడానికి వాలంటీర్లు అవసరం లేనేలేదు. వాటిని గ్రామాల్లోపనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల ద్వారా పంపిణీ చేయవచ్చు. ఇంకాకాదనుకుంటే పంచాయతీ ప్రెసిడెంట్లు పంచాయతీ వార్డుమెంబర్లు ద్వారా పంపిణీ చేయవచ్చు. పంచాయతీ ప్రెసిడెంట్‌లకు వార్డు మెంబర్లకు తగినట్టుగా పనిచేసే విధంగా విలేజ్ వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీల ద్వారా ఈ పనులను చేయించవచ్చు. సంపాదన సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వనరు అయినవ్యవసాయ రంగాన్నినిర్లక్ష్యం చేయకూడదు. రవాణా సౌకర్యాలకు వీలుగా రోడ్లపై దృష్టి సారించాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### నిజాలు తెలియాలి

**మాజీ ముఖ్యమంత్రి** జగన్మోహన్ రెడ్డి మీదగతంలో కోడికత్తి, గులకరాయితో హత్యాప్రయత్నాలు జరిగినట్లుగా కేసులు నమోదు అయ్యాయి. అయితే ఆ కేసుల్లో ఎటువంటి పురోగతి లేకపోగా అమాయకులను ఇరికించి వేధింపులకు గురి చేస్తున్నారన్న విమర్శలు వచ్చాయి. మరోవైపు కేవలం ప్రజల నుంచి సానుభూతి, తద్వారా రాజకీయ లబ్ధిపొందాలన్న దుష్ట ఆలోచనల పర్యవసానమే ఈ కట్టుకథలుగా ప్రజలు భావిస్తున్నారు. అలాగే పోలీసులు కూడా రాజకీయ ఒత్తిళ్లతో వాస్తవాలను వెలికి తీయలేని పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి చేత న్యాయ విచారణ జరిపించి వాస్తవాలు రాబట్టాలి.

-ఆర్కే, ముస్తాబాద,కృష్ణాజిల్లా

### ప్రభుత్వ బడుల్లో వసతులు కల్పించాలి

**పాఠశాలలు** పునర్ ప్రారంభం కావడంతో పిల్లలు బడి బాటపట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు వసతులు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా ఆడపిల్లలు గ్రామీణ పాఠశాలలో టాయిలెట్స్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ ప్రాంతాలలో పరిమితంగాఉండటంతో క్యూలైన్లో నిల్చుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లైట్స్, తాగునీరు, బెంచీలు, ఫ్యాన్‌లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి, స్కూల్ ఆవరణపు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఫీజుల భారాన్ని తగ్గించేదెలా?

**దేశంలోని వివిధ రాష్ట్రాలలో అధి కారంలోకి ఏ ప్రభుత్వం వచ్చినా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల జోలికి మాత్రం ఎవరూ పోయినా దాఖలాలు లేదనే విషయం గుర్తుంచుకోవాలి. విద్యాసంస్థలకు ఎలాంటి సమస్యలు రాకుండా పాలకులను, అధికారులను తమకు అనుకూలంగా మలచుకోవడంలో కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సక్సెస్ అవుతున్నారు. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏదో ఒక విధంగా వాటి నుండి తప్పించుకుం టూ తమ వ్యాపారాన్ని ఏ అడ్డురాకుండా కొనసాగిస్తున్నా రు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వేధింపులను భరించలేక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలు గణనీయంగా పెరుగుతున్నాయని చెప్పొచ్చు.**

లకావత్ చిరంజీవి నాయక్

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల జులం ప్రారంభమైందని చెప్పవచ్చు. పాఠశాలలు ప్రారంభం కాగానే ఫీజుల మోతతో విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. తమను అడిగేవారు లేరు, మేము అడిగినంత ఇవ్వాల్సిందే అంటూ లక్షల రూపాయల ఫీజులను విద్యాసంస్థల యాజమాన్యాలు పెంచుకుంటూపోతున్నాయి. ఈ యాజమాన్యాలను ఏ ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. రకరకాల పేర్లతో రాష్ట్రంలో పుట్టుకొస్తున్న నూతన పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు యజమానిగా, విద్యార్థి మాత్రం వినియోగదారుడు అయిపోయాడు. ఇటువంటి వాతావరణంలో నేడు విద్య అనేది అందరికీ కాకుండా కొందరికి అందని ద్రాక్షలాగా మారుతున్నది. డబ్బున్న వారికి నట్టింటిలోకి నడిచి వచ్చే అమ్మకపు వస్తువుగా, పేదవాడు ఏ నాటికి కొనలేని ఖరీదైన వస్తువుగా విద్య మారిపోతున్నది. అ, ఆ, లు, ఎబిసిడిలు అనే అక్షరాలు నేర్చుకోవాలంటే మన తెలంగాణ రాష్ట్రంలోని అక్షరాల వేల రూపాయలు నుండి లక్షల రూపాయల వరకు చెల్లిస్తేనే పాఠశాలలో విద్య దొరుకుతుందని నమ్మకం కులుగుతుందని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా పట్టణం, మండలాల్లో విస్తరిస్తూ ఫీజుల విషయంలో ఏకఛత్రాధిపత్యంగా వ్యవహరిస్తున్నాయి. నర్సరీ నుండి మొదలుకొని పదవ తరగతి పూర్తి కావాలంటే తల్లిదండ్రులు తలలు పట్టుకొని ఏడవాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రతి సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు 20 నుండి 40 శాతం వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండానే వాళ్లే ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచేస్తున్నారు. విద్యార్థుల నుండి వేల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నా విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదు. ఇరుకు, చీకటి గదుల్లో విద్యాబోధన చేస్తున్నారు. యూకెజి స్థాయి పిల్లలు కూడా పుస్తకాల మూటను మోసుకొని మూడంతస్తుల బిల్డింగ్ ఎక్కుతున్నారు. ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విశాలమైన ఆటస్థలం ఉండాలనే నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలు ఎక్కడా కనబడడం లేదు. విద్యార్థులకు చదువులు తప్ప ఆటలు ఆడించిన దాఖలాలు అసలుకే ఉండదు. విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో పుస్తకాలు, డ్రెస్సులు, పాఠశాలలోనే అమ్మకాలు జరుగుతున్నాయి. దీనికితోడుగా విద్యాశాఖ అధికారుల అవినీతి అలసత్వం వల్ల ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆడింది ఆటపాడింది పాటగా కొనసాగుతున్నది. ఈ దోపిడీపై అన్ని వర్గాల్లోచర్చ జరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రంలోని రోజురోజుకు అనుమతులు లేకుండా అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా పాఠశాలలు పెరుగుతున్నాయి. అనుమతిలేకుండా పాఠశాలలు నడిపిస్తూ తప్పుడు ర్యాంకులు, మార్కులు సృష్టించి, గత సంవత్సర కాలంలో సాధించిన మార్కులను ప్రచారం చేసుకుంటూ కరపత్రాలు, వివిధ పేపర్ ప్రకటనలు, బ్యానర్లు, గోడల మీద వాల్‌రైటింగ్ ఇతర రూపాలలో ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లు అక్రమంగా చేసుకుంటున్నారు. ఇదంతా జరుగుతున్నప్పటికీ అసలు ఈ రాష్ట్రంలోని సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాలకులు ఉన్నారా? లేరా? అనే అనుమానంగా ఉన్నదని చర్చించుకుంటున్నారు. అనుమతిలేని పాఠశాలలను సంవత్సరాల కొద్దీ నడుపుతున్నా



ఎందుకు పట్టిపట్టనట్లు ఉండడం అర్థంకావడం లేదని అంటున్నారు. అలాగే వాటిని రాజకీయ నాయకులు విద్యాశాఖ అధికారులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభిస్తున్నారు. భవిష్యత్తులో ఇందులో చదివినపాఠశాల విద్యార్థులకు సమస్యలు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారు? వీళ్ల చేసే తప్పిదాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారనేది గమనించాలి. తక్షణమే గుర్తింపు లేని పాఠశాలలను విచారణ జరిపి యజమానులపై కేసు నమోదు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించినఅధికారులపై కేసునమోదు చేయాలి. ప్రతి సంవత్సరం విద్యాసంవత్సరం ప్రారంభంలోనే కార్పొరేట్ విద్యాసంస్థలు అనేక రకాలుగా విద్యావ్యాపారం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పూర్తిగా పట్టించుకోకుండా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే విద్యాసంస్థలలో కౌంటర్ పెట్టి బుక్స్ అమ్మకూడదని చెప్పినప్పటికీ పాఠశాల యాజమాన్యం ఇప్పటికే సగంపైగా పుస్తకాల అమ్మకాలు జరిపారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేస్తే దాటేసే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా విద్యారంగాన్ని మనదేశంలో, తెలుగు రాష్ట్రాల్లో ప్రైవేట్, కార్పొరేట్ శక్తులు శాసిస్తూ వస్తున్నాయి. గతంలో 100 రూపాయల నుండి ప్రారంభమైన ఫీజులు నేడు లక్షలకు చేరుకున్నదంటే మార్కెట్లో ఎంతగా విద్యావ్యాపారం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.

ప్రస్తుతం దేశంలోని సుమారుగా 3.20 లక్షల ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పరీక్ష ఫీజులు, హాస్టల్ ఫీజులు, లైబ్రరీ ఫీజులు, లేట్ ఫీజులు, ప్రాక్టికల్ ఫీజులు, స్కూల్ డ్రెస్ ఫీజులు, స్కూల్ వ్యాన్ ఫీజులు, పుస్తకాల ఫీజులంటూ రకరకాలుగా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన తల్లిదండ్రుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టడానికి ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పరేంట్స్ సంఘాలు ఏర్పడి ఎన్నో ఉద్యమాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించినా ప్రైవేట్ పాఠశాలల బుద్ధి ఏ మాత్రం మారడంలేదని చెప్పొచ్చు. కొన్ని కార్పొరేట్ పాఠశాలలో కోటీశ్వరులు ఉన్నతవర్గాల పిల్లలకు మాత్రమే అడ్మిషన్ ఇస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ పాఠశాలలో ఎక్కడా కూడా రిజర్వేషన్లు కనబడవు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఈ పాఠశాలలో చోటు అసలుకేదక్కదు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడస్తున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అనేక రకాలుగా విద్యనువ్యాపారంగా మార్చుకొని, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను ఫీజులతో ముంచుతున్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు రాజకీయవ్యక్తులకు తలొగ్గకుండా యాజమాన్యాలకు అమ్ముడుపోయే పరిస్థితి రాష్ట్రంలోని విద్యాశాఖ అధికారులపై అనుమానం ఉన్నది. ఒకప్పుడు వివిధ రాజకీయ పార్టీలకు, పారిశ్రామికవేత్తలు ఆర్థిక బలాన్ని చేకూర్చి తద్వారా తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునే వాళ్లు. ఇప్పుడు ఆ పాత్రను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పోషిస్తున్నాయి. ఎన్నికలలో రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఆర్థిక బలాన్ని చేకూరుస్తూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాల ద్వారా విద్యాసంస్థల అవసరాలను గడుపుకుంటూ వస్తున్నాయి. అందుకనే దేశంలోని వివిధ రాష్ట్రాలలో అధికారంలోకి ఏ ప్రభుత్వం వచ్చినా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల జోలికి మాత్రం ఎవరూ పోయినా దాఖలాలు లేదనే విషయం గుర్తుంచుకోవాలి. విద్యాసంస్థలకు ఎలాంటి సమస్యలు రాకుండా పాలకులను, అధికారులను తమకు అనుకూలంగా మలచుకోవడంలో కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సక్సెస్ అవుతున్నారు. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏదో ఒక విధంగా వాటి నుండి తప్పించుకుంటూ తమ వ్యాపారాన్ని ఏ అడ్డురాకుండా కొనసాగిస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వేధింపులను భరించలేక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలు గణనీయంగా పెరుగుతున్నాయని చెప్పొచ్చు.

# అపరిశుభ్రతకు నిలయాలుగా ప్రభుత్వాస్పత్రులు

బుగ్గన మధుసూదన రెడ్డి

ఈ రాష్ట్ర ప్రభుత్వాల వారు ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు, విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్న రోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. 'వైద్యో నారాయణో హరి' అంటారు కదా. ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సశక్తికి మించిన పని కావడంతో బీద, బిక్కి, నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు నిత్యం ఎంతో దూరప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ ఉంటారు. మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు, వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కంధాలపై ఉంది. ఇందులో భాగంగా అక్కడి బాత్రూంలలో గాని, వార్డులలో గాని ఎక్కడైనా పెద్దపెద్ద రంధ్రాలు ఉంటే తక్షణమే వాటిని పూడ్చివేయడంతో పాటు అక్కడి బండసట్టం మరీ పాతపడిపోయి చీలికలు వచ్చివుంటే తక్షణమే వాటి మరమ్మతులపై దృష్టి పెట్టాలి. అప్పుడే అక్కడి వార్డులలో పాములు,



ఎలుకలు, దోమలు వంటివి చొరబడకుండా రోగులు తగిన రక్షణలో ఉండగలుగుతారు. ఎందుకంటే అక్కడికి వచ్చే రోగులు ఎంతో అపాయకరమైన పరిస్థితుల్లో, ఆందోళనతో ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తూ ఉంటారు. అలాంటి రోగులు వారి తరపున సహాయకారిగా ఉండేందుకు వచ్చే వారి కుటుంబసభ్యులకు తగిన సౌకర్యాలు కనీసం ఒక మోస్తారులోనైనా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆస్పత్రులలోని సిబ్బందిపై ఎంతైనా ఉంది. ఏదిఏమైనా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు అనేవి సామాన్యులకు, నిరుపేదలకు ఒక దేవాలయాల వంటివి. కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు, అక్కడి డాక్టర్లు, మిగతా ఆరోగ్య సిబ్బంది వారి పట్ల ఎంతో ప్రేమానురాగాలతో, అప్యాయతతో నడుచుకొని, వారు చేరిన వార్డులలో ఎలాంటి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమైనా 'ఆరోగ్యమే మహాభాగ్యం' అంటారే అలా అనారోగ్యం పాలైన తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు వచ్చే నిరుపేద రోగులపట్ల కాస్త కనికరం చూపి అక్కడి పరిసరాలలో దుమ్ము, ధూళి పేరుకుపోకుండా, విష పురుగులు, తేళ్లు వంటివి సంచరించకుండా అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిన తక్షణ కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిపై ఎంతైనా ఉంది. నిరుపేద రోగులకు ప్రభుత్వ ఆస్పత్రులు అనేవి తమ ప్రాణాలు నిలబెట్టే ఒక రక్షణ కవచంలా ఉండాలి. కానీ భయభ్రాంతులు కలిగించేలా చెత్తాచెదారంతో అపరిశుభ్రతకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఎలాంటి పరిస్థితుల్లో మారకూడదు.

# అభివృద్ధిసరే.. మరి పేదరికం, నిరుద్యోగం మాటేమిటి?



మేకిరి దామోదర్

మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్నివర్గాల ప్రజలు సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో సమాన స్థాయిలో అభివృద్ధి సాధించబడాలి. అలా కాకపోతే అది ప్రజాస్వామ్యం అనబడదు. అలా వ్యక్తి సంక్షేమమే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మని భావిస్తారు. పాలకుల పాలనా విధానాలు, ప్రణాళికలు క్షేత్రస్థాయిలో వాటి అమలుపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే అభివృద్ధి, స్వేచ్ఛ, సమానతలు కాపాడబడతాయి. రాజకీయ నాయకుల తప్పుడు విధానాల ఫలితంగా అభంశుభం తెలియని లక్షల, కోట్లమంది ఆ ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుంది. మొన్నటి ఎన్నికల ఫలితాల్లో పాఠాలు, గుణపాఠాలు పాలక, ప్రతిపక్షాలకు కోకొల్లలు ఉన్నాయి. అభివృద్ధి అంటే? ప్రజల ఖాతాల్లో డబ్బులు వేయడంకాదు. పాలన అంటే అప్పులు చేసి ప్రజలకు అంటగట్టడం, పంచిపెట్టడం పేరుతో పాలకులు వెనకేసుకోవడం అంతకన్నా కాదు. పవర్ అంటే అహంకారం కానేకాదు. బాధ్యతతో కూడిన సేవ అనేది విస్మరించరాదు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిపూజ, నిరంకుశత్వ అవకాశవాద ఓటు బ్యాంకు రాజకీయాలకు కాలం చెల్లిందనే రీతిలో ఓటు కర్రతో కాల్చివాతపెట్టారు. ప్రజల ముందు ఈవిద్వేష రాజకీయ వేషాలు నడవవు. నేడు ప్రతిపక్షాల బాధ్యత పెరిగింది. ఇకనైనా నూతనప్రభుత్వానికి కనువిప్పు కావాలి. నేడు కొలువుదీరిన ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికలప్రచారంలో ఇచ్చిన హామీలను తు.చ తప్పకుండా అభివృద్ధి అజెండాకు ప్రాధాన్యమిస్తేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. భారతప్రజాస్వామ్యం ఇంకెంత మాత్రం ఏకపక్షం కాకూడదని బలంగా కోరుకున్న ఓటర్ల విజ్ఞతకు తాజా ఫలితాలు అద్దంపడుతున్నాయి. నేడు ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం సంకీర్ణధర్మాన్ని పాటిస్తూ ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలకి పట్టంకడుతూ, నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి. అంతే కాదు సమాఖ్యస్ఫూర్తికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాలను కలుపు కొని వెళితేనే మనుగడ సాగిస్తామనేది కాదనలేని వాస్తవం. సంకీర్ణ రాజనీతి ప్రదర్శిస్తేనే దేశానికి క్షేమదాయకం అవు తుంది. మన భారతదేశం వేగంగా అభివృద్ధిచెందుతున్న అతిపెద్ద ఆర్థికవ్యవస్థల్లో ఉంది అంటున్నాం. అభివృద్ధి రేటు ఏడు శాతం అంటున్నాం. వృద్ధి అంతవేగంగా ఉంటే? నిరు ద్యోగం ఎందుకు ఉందన్నది ఓ చిక్కుముడి. కారణం పాల కుల్లో చిత్తశుద్ధి లేకపోవడం. ముఖ్యంగా ఉద్యోగ అవకాశా లు కల్పించే అభివృద్ధి తక్షణం అవసరం. దానిపై ప్రభుత్వా లు నేడు దృష్టిసారించాల్సి ఉంది. రాజకీయంగా నిలదొక్కుకోవడానికో, భవిష్యత్తులో మళ్లీ అధికారం చేపట్టడానికోఓటు బ్యాంకు రాజకీయాలకో నగదు బదలీ పథకాలు అమలు చేస్తున్నారు. దీనిమూలంగా అతి ప్రధానమైన ప్రజల



ఆరోగ్యం, విద్య, వైద్యం మీద దృష్టి పెట్టాల్సినంత శ్రద్ధ, నిధులు ఖర్చు చేయడం లేదు. వాటిపైన దృష్టి కూడా పాలకులకు లేనేలేదు. పేద ప్రజల పేదరిక స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని స్వల్పకాలిక, దీర్ఘకాలిక విధానాలతో ప్రాధాన్యాన్ని గుర్తించి వ్యవహరించాల్సి ఉంది. కానీ ఈరోజు గడిచిపోతే చాలు అనుకునేవిధంగా వ్యవహరిస్తే ఎలా? మరి విద్య, వైద్యం, ఆరోగ్యం ఎప్పటికీ ఆ వర్గాల వారికి తగినంతగా అందలేవు. స్వాతంత్య్రం వచ్చి 75ఏళ్ల అమృతోత్సవాలు జరుపుకున్నప్పటికీ టెక్నాలజీ బాగా పెరిగినా, దేశ సంపద మాత్రం కొద్దిమంది వద్ద కేంద్రీకృతం అవ్వడంతో అభివృద్ధిలో అసమానతలు, నిరుద్యోగం, పేదరికం మాత్రం ఇప్పటికీ అలానే ఉన్నాయి. దీనికితోడు రాజకీయ పార్టీల్లో, అధికారుల్లో అంకితభావం నిజాయితీతగ్గి స్వార్థం పెరిగిపోయి ప్రజాప్రయోజనాలు విస్మరిస్తున్నారు. ప్రపంచంలోనే యువ జనాభా ఎక్కువ గల మనదేశంలో ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే అభివృద్ధే మనకు అవసరం. దానిపై దృష్టిని సారించాలి. అప్పుడే అభివృద్ధి జరుగుతుంది. జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. పెరుగుతున్న అసమానతలు తగ్గించాలి. క్షేత్రస్థాయిలో ఆదాయ వనరులను ఎలా పెంచాలి? లబ్ధిదారులకు ఎలా అందించాలనేది నేటి పాలకులు గమనించి పాటించాల్సి ఉంది. ఈ సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించాల్సి ఉంది. అమెరికా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశం అని చెప్పుకునే ముందు ఆ పాలకుల, సమాజం వినూత్న విధానాలను, ఫలితాలను అధ్యయనం చేసి, విద్య, వైద్యంలో పరిశోధనలు, ఉన్నత చదువులపై ప్రత్యేక దృష్టితో ఉద్యోగ అవకాశాలు పెంపొందించాలి. మనదేశ రాజ్యాంగంలో పొందుపరుచుకున్న విధంగా మనది రాష్ట్రాల సమాహారం. ఆ సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలి. మనదేశంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య భిన్న అభిప్రాయాలు ద్వంద్వ విధానాలు కనిపిస్తున్నాయి. పన్నుల వాటా బదిలీ అయినా, పెట్టుబడులపైనా నిష్పాక్షికంగా వ్యవహరిస్తే దేశానికి మంచిది. దేశమంతా ముందుకు వెళ్తుంటే ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తాము అభివృద్ధి చెందాలని ఆదుర్దా కూడా అర్థం చేసుకోవడం లేదు. రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడితే దేశానికి కూడా మంచిదే కదా! కేంద్రం గుత్తాధిపత్యంతో, ఏకఛత్రాధిపత్యంతో వ్యవహరించరాదు. అలా వ్యవహరిస్తూ స్వయం ప్రతిపత్తి గలవ్యవస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తుందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. రాష్ట్రానికోతీరు, ప్రాంతానికో తీరు, కేంద్రప్రభుత్వం పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ ప్రాధాన్యత ఎక్కువ నిధులు, ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తున్నారు. పెట్టుబడులు, మౌలిక వసతులు అక్కడికే వెళుతున్నాయి. ప్రైవేట్ పెట్టుబడులు కూడా అక్కడికే పంపిస్తున్నారనే అభిప్రాయం నుంచి నేటి సంకీర్ణ ప్రభుత్వం బయట పడాలి. రాష్ట్రాల అభివృద్ధి దేశానికి మంచిదనే భావనకు రావాలి. సంకీర్ణ ధర్మాన్ని విస్మరించరాదు. రాజకీయ పార్టీలైనా అధికార, ప్రతిపక్షాలైనా వాటి అంతిమ లక్ష్యం ప్రజాప్రయోజనాలే అనే అంశాన్ని విస్మరించరాదు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన, విద్య, వైద్యరంగాల పరిపుష్టికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలి. విద్వేషం, కుల, మత, ప్రాంత, లింగ వివక్ష, విభేదాలు లేని విధంగా సమ్మిళిత అభివృద్ధికి పాటుపడుతూ పౌర స్వేచ్ఛను పరిరక్షించాలి. ఈ తీర్పునుండి పాలక ప్రతిపక్షాలను అధికారానికి బెత్తెడు దూరంలో ఉంచిన ప్రజల చైతన్యం గుణపాఠం నేర్పుతుంది. పాలకులంటే ప్రభువులు కాదు. పాలితులు ఐదేళ్ల

# అమెరికాను మించిన అణువేగం చైనా సొంతం

**వాషింగ్టన్, జూన్ 17:** అణువిద్యుత్ అభివృద్ధిలో చైనా మెరుపు వేగంతో దూసుకుపోతోందని అమెరికాకు చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సంస్థ సోమవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. చైనా వేగానికి అమెరికా కనీసం 15 యేళ్లు వెనకబడిపోయిందని వెల్లడించింది. ప్రస్తుతం చైనా వద్ద 27 అణు విద్యుత్తు రియాక్టర్ల నిర్మాణం వివిధ దశల్లో ఉందని పేర్కొంది. ఒక్కో దానిని పూర్తి చేయడానికి బీజింగ్‌కు సగటున ఏడేళ్ల సమయం పడుతోందని తెలిపింది. ఫలితంగా చైనా ఆర్థిక వ్యవస్థ, ఈ రంగంలో సృజనాత్మక శక్తి పెరుగుదలకు ఇవి చాలా ఉపయోగపడతాయి.

చైనాలోని ప్రభుత్వరంగ ఫైనాన్సింగ్ సంస్థలు కూడా అణువిద్యుత్తు రంగానికి కేవలం 1.4 శాతం వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి. పశ్చిమదేశాలు ఇచ్చే అప్పులతో పోలిస్తే ఇవి చాలా చౌక. దీనికితోడు వివిధ ప్రభుత్వ సంస్థలు కూడా వీటికి అండగా నిలుస్తున్నాయి. దీంతో స్థానికంగా అణువిద్యుత్తు రంగంలో ఇప్పుడు డ్రాగన్ ప్రబల శక్తిగా ఎదిగింది. ఇప్పటికే బీజింగ్ పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ కార్ల విషయంలో అగ్రగామిగా నిలిచినట్టే. అణు విద్యుత్‌లో కూడా వేగంగా దూసుకెళుతోంది. షిడో బేలో నిర్మించిన నాలుగో తరానికి చెందిన హైటెంపరేచర్ గ్యాస్ కూల్డ్ రియాక్టర్ గతేడాది



ఆన్‌లైన్‌లోకి వచ్చింది. దీనిపై ది చైనా న్యూక్లియర్ ఎనర్జీ అసోసియేషన్ స్పందిస్తూ.. వీటిల్లో వినియోగించే 2,200 పరికరాలను పూర్తిగా దేశీయంగానే అభివృద్ధి చేసినట్లు పేర్కొంది.

ప్రస్తుతం అమెరికా వద్దే అత్యధికంగా అణు రియాక్టర్లు ఉన్నాయి. కానీ, జోబైడెన్ సర్కారు పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు వీలుగా ఉద్గారాలు, శుద్ధ ఇంధనంపై దృష్టి పెట్టింది. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో 2023-24 సంవత్సరాల్లో రెండు భారీ న్యూక్లియర్ ప్లాంట్లు ఆన్‌లైన్ అయ్యాయి. కానీ, వీటి నిర్మాణ సమయం, ఖర్చు అనుకున్న దానికంటే ఎక్కువగా ఉన్నాయి. దీంతోపాటు అమెరికా ఇంకా కొత్తగా అత్యాధునిక అణు రియాక్టర్ల నిర్మాణాలు చేపట్టలేదు. ఓ యూనివర్సిటీలో నిర్మించాలనుకొన్న ల్యాబ్ ప్రాజెక్టును మూసేసింది. కాకపోతే అమెరికా ఈ రంగంపై పూర్తిస్థాయిలో దృష్టిపెడితే మాత్రం వేగంగానే చైనా కంటే ఎక్కువ అభివృద్ధి సాధించగలదని ఈ నివేదిక రాసిన స్టీఫెన్ ఎజెల్ వెల్లడించారు. మరోవైపు ఈ నివేదికపై అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీ ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.

# ఫిలిప్పీన్స్ నౌకను ఢీకొన్న చైనా కోస్ట్‌గార్డ్ ఓడ

**మనీల, జూన్ 17:** చైనా కోస్టు గార్డ్ చట్టంలోని ఓ వివాదాస్పద నిబంధన అమల్లోకి వచ్చిన రెండ్రోజుల్లోనే దక్షిణ చైనా సముద్రంలో ఉద్రిక్తలు భగ్గుమన్నాయి. దక్షిణ చైనా సముద్రంలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. చైనాకు చెందిన కోస్ట్‌గార్డ్ నౌక ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ సరకు రవాణా ఓడను ఢీకొంది. సోమవారం ఉదయం స్ప్రాట్లీ ద్వీపాల వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. దీనికి బాధ్యత ఫిలిప్పీన్స్ నౌకదే అంటూ బీజింగ్ ఆరోపించింది. 'ఫిలిప్పీన్స్ సరకు రవాణా నౌకను ఎన్నిసార్లు హెచ్చరించినా వినలేదు. అది మా ఓడ వైపు దూసుకొచ్చి ఢీకొంది. దీంతో చట్టప్రకారం మా నౌక దానిపై నియంత్రణ సాధించింది. ఫిలిప్పీన్స్ ఓడ మా రెన్ రీఫ్ వైపు అక్రమంగా వెళుతోంది' అని ఆరోపించింది. మరోవైపు ఫిలిప్పీన్స్ మాత్రం ఈ వ్యవహారంలో చైనా నావికుల అమానవీయంగా ప్రవర్తించారని ఆరోపించింది. ఇక దేశాధ్యక్షుడు ఎఫ్. మార్కోస్ మాట్లాడుతూ చైనా అమల్లోకి తెచ్చిన సరికొత్త కోస్టుగార్డ్ చట్టం భయం కరమైందని అభివర్ణించారు.




ఇవి పొరుగుదేశాలకు ఆందోళన కలిగిస్తున్నారు. సెకండ్ థామస్ షోల్ వద్ద ఉన్న తమ గస్తీ బృందానికి ఫిలిప్పీన్స్ నౌక నిత్యావసరాలు సరఫరా చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకొంది. ఓ వైపు దక్షిణ చైనా సముద్రంపై పొరుగుదేశాలతో వివాదాలు నడుస్తున్న సమయంలో చైనా కోస్టుగారు చట్టంలో సరికొత్త నిబంధనను అమల్లోకి తెచ్చింది. దీనిప్రకారం తన జల సరిహద్దులను అతిక్రమించిన విదేశీలను బీజింగ్ బలగాలు 30నుంచి 60రోజుల పాటు నిర్బధించే అవకాశాన్ని కల్పించింది. ఈ నేపథ్యంలో దక్షిణ, తూర్పు చైనా సముద్రాలు తనవేనని బీజింగ్ వాదిస్తోంది.

ఇప్పుడు వాటిల్లోకి వచ్చే సమీప దేశాల సిబ్బందిని బంధించేందుకుచైనా కోస్టుగార్డ్‌కు స్వేచ్ఛనిచ్చినట్లైయింది. తాజాగా ఈ చట్టం అమల్లోకి రాగానే ఫిలిప్పీన్స్ నౌకను ఢీ కొట్టడం గమనార్హం. ఇప్పటికే ఈ సముద్రంలో గస్తీ కాస్తున్న చైనా నౌలు తరచూ ఇతర ఓడలపై జలఫిరంగలును ప్రయోగించడం వంటి ఘటనలకు పాల్పడుతున్నాయి. పలుమార్లు ఫిలిప్పీన్స్ షిప్‌లు వీటికి బాధితులుగా మిగిలాయి.

# సిఐడి ముందు హాజరైన యెడియూరప్ప

## బాలికలపై లైంగిక వేధింపుల ఆరోపణలు

**బెంగళూరు, జూన్ 17:** ఫోక్సో కేసు విచారణ నిమిత్తం కర్ణాటక మాజీ సీఎం యడియూరప్ప సోమవారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడియూరప్ప ఓ బాలిక లైంగిక వేదింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర కలకం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణకు హాజరయ్యే సమయంలో ముందుస్తు నోటీసు లేకుండా ఆయనను అదుపులోకి తీసుకోవద్దని స్పష్టం చేసింది. అదే సమయంలో విచారణకు గైర్హాజరు కాకూడదని యడియూరప్పకు నోటీసులిచ్చింది. ఈ క్రమంలోనే నేడు



ఆయన సీఐడీ ఎదుట హాజరయ్యారు. 17 ఏళ్ల బాలికపై యడియూర్ప లైంగిక దాడికి పాల్పడినట్లు లోక్‌సభ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆరోపణ వచ్చిన సంగతి తెలిసిందే. మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఈ సమయంలో తన కుమార్తెను బీజేపీ నేత బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి బలవంతగా లైంగికదాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదైంది. ఈ కేసుపై సీఐడీ దర్యాప్తు చేపట్టింది. ఆరోపణలు చేసిన బాధితురాలి తల్లి ఇటీవల ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోయారు. అయితే అంతకంటే ముందే బాధితురాలి తల్లివాంగ్మూలాలను సీఐడీ రికార్డు చేసినట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసిన తర్వాత యడియూర్ప వాయస్ శాంపిళ్లనుకూడా అధికారులు సేకరించగా..కాగా ఈ ఆరోపణలను మాజీ సీఎం ఖండించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు.



## కన్హాన్ వంతెనపై ఆటో, బస్సు ఢీ
## ఇద్దరు జవాన్ల మృతి

**ముంబై, జూన్ 17:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో, బస్సు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు జవానులు మృతి చెందారు. ఆర్మీకి చెందిన ఆరుగురితోపాటు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఆటోనుజ్జునుజ్జయింది. నాగ్‌పూర్‌లోని కన్హాన్ వంతెనపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గాయపడిన ఆరుగురు సైనికులతో పాటు ఆటో డ్రైవర్‌కు చికిత్స కొనసాగుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం సమయంలో ఆటోలో డ్రైవర్ సహా తొమ్మిది మంది ఉన్నారు. ఈ సైనిక సిబ్బంది కమతిలోని గార్డ్ రెజిమెంట్ సెంటర్‌కు చెందిన వారు. ఈ ప్రమాదంపై న్యూ కమతి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్..
## నలుగురు మావోయిస్టుల మృతి

**రాంచి, జూన్17:** జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సోమవారం ఉదయం సింగ్‌భూమ్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు



మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. టోంటో, గోయిల్‌కేరా ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలను టార్గెట్ చేస్తూ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు ఉన్నతాధికారి అమోల్ వి హోమ్‌కర్ తెలిపారు. అందులో ఒక మహిళా మావోయిస్టు ఉంది. మరో ఇద్దరు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. ఘటనా స్థలం నుంచి రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఇక రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు ఒక స్పెషల్ టాస్క్‌ఫోర్స్ జవాల్ మృతి చెందారు.

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం..ఇద్దరు మృతి

**వాషింగ్టన్, జూన్ 17:** అమెరికాలో బానిసత్వం ముగింపును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఓ ఆగంతుకుడు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మరణించగా మరో 14 మంది గాయాల పాలయ్యారు. టెక్సాస్‌లో ఓల్డ్ సెటిలర్స్ పార్ట్ లో ఏర్పాటు చేసిన వేడుకలో ఈ ఘటన వెలుగు చూసింది. రెండు గ్రూపుల మధ్య గొడవలో ఓ ఆగంతుకుడు తుపాకీతో కాల్పులకు తెగబడ్డాడని పోలీసులు తెలిపారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలిస్తుండగా ఇద్దరు మరణించారని పేర్కొన్నారు. గాయపడ్డ వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మృతులు ఇదనదరు గొడవపడ్డ విషయాన్ని పేర్కొన్నానరు. కాల్పులకు తెగబడ్డ వ్యక్తి నల్లజాతీయుడని పేర్కొన్నారు. నిందితుడి వివరాలు తెలిపిన వారికి 5వేల రివార్డును కూడా ప్రకటించారు. బానిసత్వం ముగింపును ప్రతిఏటా జూన్ టీన్త్ పేరిట అమెరికాలో వేడుక నిర్వహిస్తారు.

# డ్రగ్స్ సేవించిన ఇద్దరి అరెస్టు

## పునరావాసంతో కోలుకున్న డ్రగ్స్ బానిసగా మారిన మహిళ


**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్న తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టిఎస్ నాబ్) జంట నగరాలతో పాటు శివార్లలో వరుసగా పబ్‌లకు వె ళుతున్న వారిపై నిఘా వుంచి అందులో 16 మంది అనుమానితులకు అదుపులోకి తీసుకుని వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ రిపోర్టు వచ్చింది. వీరిలో ఒక యువకుడు పలు పబ్‌లలో డిజెగా వ్యవహరిస్తున్న సిద్దార్థ్ కాగా మరో యువకుడు అతని స్నేహితుడుగా తేలింది. జంట నగరాలలో పబ్‌లలో మాదకద్రవ్యాల వినియోగంపై కఠిన నిఘా వుండడం తెలిసిందే. ఈ విషయంలో ఆయా ప్రాంతాల పోలీసులతో పాటు టి.నాబ్ అధికారులు, సిటీ పో లీసు విభాగం పరిధిలోని నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగం సిబ్బంది తరచూ దాడులు నిర్వహిస్తుండడం విదితమే. ఈ క్రమంలో టిఎస్.నాబ్ అధికారులు తరచూ పబ్‌లకు వెళుతున్న 16 మంది యువతీ యువకులను అదుపులోకి తీసుకుని వారికి డ్రగ్స్ పరీక్ష నిర్వహించారు. ఇందులో ఇద్దరు రెగ్యులర్‌గా డ్రగ్స్ సేవిస్తున్నట్లు తేలింది. వీరిలో డిజెగా వుంటున్న సిద్దార్థ్ ఎండిఎంఎ డ్రగ్స్‌ను చాలా కాలంగా తీసుకున్నట్లు తేలింది. ఇతని స్నేహితుడు కూడా ఎండిఎంఎ డ్రగ్స్ వాడుతున్నట్లు తేలింది. వీరిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. కాగా మరో ఘటనలో ఇంతకు ముందు డ్రగ్స్‌కు బానిసగా మారిన ఓ మహిళ పోలీసుల కౌన్సిలింగ్ పునరావాసం కారణంగా పూర్తిగా కోలుకుంది. ఇదివరకు ఆమెకు పలు మార్లు పరీక్ష చేయగా పాజిటివ్‌గా వచ్చింది. వైద్యుల సమక్షంలో జరిగిన పునరావాసంతో ఆమె డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా వుండడంతో తాజాగా నిర్వహించిన పరీక్షలో నెగెటీవ్‌గా వచ్చింది. దీనిపై స్పందించిన టిఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా యువత మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలని కోరారు. మాదకద్రవ్యాలకు బానిసగా మారిన మహిళవైద్యుల పునరా వాసంతో పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడుపుతుండడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థుల బ్యాగులు తప్పనిసరిగా తనిఖీ చేయాలి...యాంటి డ్రగ్స్ కమిటీలు చురుకుగా వ్యవహరించాలి: టిఎస్ నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా ఆదేశం**



రాష్ట్రంలో వేసవి సెలవుల తరువాత విద్యా సంస్థలు తిరిగి ప్రారంభం అయినందున పాఠశాలలు, కాలేజిలకు వెళుతున్న విద్యార్థుల బ్యాగులను నిర్వాహకులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని టిఎస్ నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి మొహమాటం వుండకూడదని ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పాఠశాలలు, కాలేజిలలో కొంతకాలంగా డ్రగ్స్ మహమ్మారి వెర్రితలలు వేస్తుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తురీత్యా ఇది ఎంతమాత్రం మంచిది కాదని ఆయన వెల్లడించారు. పాఠశాలలు, కాలేజిలను డ్రగ్స్ స్మగ్లర్లు టార్గెట్ చేయడంపై కఠినంగా వుండాలని ఆయన కోరారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ సరఫరాదారులను ఏరిపారేయాలని, ఇదే సమయంలో విద్యార్థులు వీటికి బానిసలుగా మారకుండా చూడాలని ఆయన కోరారు. చాలా మంది విద్యార్థులు డ్రగ్స్‌తో పాటు ఈ సిగరెట్లు, మద్యానికి బానిసలుగా మారారని, వారి బ్యాగులను తరచూ తనిఖీ చేయడం ద్వారా వి ద్యార్థులను వాటికి దూరం చేయవచ్చని, అవసరం అయితే పునరావాసం ఇవ్వాలని ఆయన కోరారు. ఇక విద్యా సంస్థల్లో యాంటి డ్రగ్స్ కమిటీలు మరింత చురుకుగా వ్యవహరించాలని సందీప్ శాండిల్యా కోరారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాలకట్టడి మరింత పక్కాగా వుండేందుకు నిర్వాహకులు విశ్రాంత పోలీసు అధికారులను ఇందుకోసం నియమించుకుని, వారి సేవలను వాడుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంలో టిఎస్ నాబ్ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్దంగా వుందని ఆయన తెలిపారు.

# జమ్ముకాశ్మీర్ ఎన్నికల బిజెపి ఇన్‌చార్జ్‌గా కిషన్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్17:** త్వరలో ఎన్నికలు జరగనున్న జమ్ముకశ్మీర్, హరియాణా, మహారాష్ట్ర, జార్కండ్‌లకు బిజెపి ఇన్‌చార్జ్‌లను నియమించింది. ఇన్‌చార్జీలతో పాటు కో ఇన్‌చార్జీలను బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ నియమిచింది. దీనిలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి జమ్ముకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించింది. అలాగే హరియాణకు ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కో ఇన్‌చార్జ్‌గా బిప్లవ్ కుమార్ దేవ్(ఎంపీ, మాజీ ముఖ్యమంత్రి)ను నియమించింది. మహారాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జీగా కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్, కో ఇన్‌చార్జీగా అశ్విని వైష్ణవ్(కేంద్రమంత్రి)లను నియమించారు. జర్కాండ్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కో ఇన్‌చార్జీగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వాశర్మలను నియమిస్తూ బిజెపి అధిష్ఠానం ప్రకటించింది.

# స్టేజిపై స్తంభించిన బైడెన్..

## సాయం చేసి పక్కకు తీసుకు వెళ్లిన ఒబామా.. ఎన్నికల వేళ ఆసక్తికరంగా అధ్యక్షుడి ప్రవర్తన



**వాషింగ్టన్, జూన్ 17:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రవర్తన ఆసక్తికరంగా మారింది. గత కొంత కాలంగా మతిమరుపు, తడబాట్లతో హెడ్‌లైన్స్‌లోకెక్కిన యూఎస్ అధ్యక్షుడు, ఇప్పుడు తన విచిత్ర ప్రవర్తనతో మరోసారి వార్తల్లో నిలిచారు. తాజాగా ఓ స్టేజ్‌పై విగ్రహంలా నిల్చుండిపోయారు. ఇది గమనించిన మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా బైడెన్ చెయ్యి పట్టుకుని అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. లాస్‌ఏంజెల్స్‌లో జరిగిన ఫండ్ రైజింగ్ క్యాంపెయిన్‌లో ఈ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పీకాక్ థియేటర్‌లో అర్ధరాత్రి జిమ్మి కిమ్మెల్‌తో 45 నిమిషాల పాటు సరదాగా ఇంటర్వ్యూ జరిగింది. అనంతరం స్టేజ్‌పై ఉన్న బైడెన్, ఒబామా అక్కడున్న వారికి అభివాదం చేస్తూ కనిపించారు. ఆ సమయంలో బైడెన్ దాదాపు 10 సెకన్లపాటు నిశ్చలంగా నిల్చుండిపోయారు. ఆయనలో ఎలాంటి చలనం లేకపోవడాన్ని గమనించిన బరాక్ ఒబామా బైడెన్ చెయ్యి పట్టుకుని అక్కడి నుంచి నడిపించుకుని తీసుకెళ్లిపోయారు. ఈ దృశ్యాలు అక్కడున్న కెమెరాకు చిక్కాయి. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ బైడెన్ ప్రవర్తన ఆసక్తికరంగా మారింది. కాగా, ఇటీవలె బైడెన్ ప్రవర్తనకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలి సిందే. గత వారం ఇటలీలో జరిగిన జీ7 సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లిన బైడెన్ అక్కడ గమ్మత్తుగా ప్రవర్తించారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఓ స్టేజ్‌పై కలిసేందుకు వెళ్లిన ఆయన ఆ నేతను హగ్ చేసుకున్న తర్వాత చేతిని ఎత్తి సెల్యూట్ చేశారు. ఆ తర్వాత నెమ్మదిగా స్టేజ్ మీద నుంచి వెళ్లిపోయారు. కన్ఫ్యూజన్‌లో ఉన్న బైడెన్ ఇటలీ ప్రధానికి సెల్యూట్ ఎందుకు చేశారో అర్థం కాకుండా ఉంది. ఇక మరోవీడియోలో బైడెన్ ఎంత గందరగోళానికి గురవుతున్నారో స్పష్టమైంది. జీ7 సమావేశాలకు హాజరైన నేతలు అంతా ఒక దగ్గర ఉండగా, ఆ గుంపు నుంచి బైడెన్ ఒక్కడే మరో వైపు వెళ్లిపోయారు. కొన్ని ఫీట్ల దూరం వెళ్లిన తర్వాత ఆయన ఎవరూ లేని దిశకు థమ్స్ అప్ చూపించారు. మనుషులు లేని దిక్కుకు వెళ్లి బైడెన్ ఎందుకు అలా చేశారో ఎవరికీ తెలియడం లేదు. కానీ ఆ సమయంలో ఇటలీ ప్రధాని మెలానీ త్వరగా తేరుకుని బైడెన్ వద్దకు వెళ్లి ఆయన్ను గ్రూప్ నేతలకు దగ్గరకు తీసుకువచ్చారు. ఆ తర్వాత ఆ గ్రూప్ ఫొటోలకు ఫోజు ఇచ్చారు. జో బైడెన్ ఆరోగ్యంపై రకరకాల విమర్శలు వస్తున్నాయి. ఇటీవల శ్వేతసౌధంలో మ్యూజికల్ పర్ఫార్మెన్స్ జరుగుతున్న సమయంలో బైడెన్ ఎటూ కదలకుండా చలనం లేని రీతిలో నిలుచుండిపోయారు. దీన్ని రిపబ్లికన్లు తప్పుపట్టారు. ఆ సమయంలో ఆయన పక్కనే ఉన్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, ఆమె భర్త డ్యాన్స్ చేస్తూ కనిపించారు. బైడెన్ మాత్రం తదేకంగా చూస్తూ ఉండిపోయారు. అధ్యక్షుడి నడక కూడా కాస్త మారినట్లుగా వీడియోల్లో స్పష్టమవుతోంది. దీంతో ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. వయసు సంబంధిత సమస్యలతో బైడెన్ బాధపడుతున్నట్లుగా కూడా తెలుస్తోంది. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్‌లో జ్ఞాపకశక్తి లోపాలను గుర్తించినట్లు గతంలో ఓ నివేదిక విడుదలైన విషయం తెలిసిందే. అధ్యక్షుడి జ్ఞాపకశక్తి చాలా మసకగా మబ్బుగా ఉందని నివేదిక పేర్కొంది. జీవితంలో కీలక సంఘటలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడు బ్యూబైడెన్ ఎప్పుడు చనిపోయారనే విషయం కూడా అధ్యక్షుడికి గుర్తుకు రాలేదని పేర్కొంది. అయితే ఈ నివేదికను అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు.

# గాలిలో దీపంలా రైలు ప్రయాణాలు

## నిన్నటి వరకు మానవ తప్పిదాలు, నేడు సిగ్నలింగ్ వైఫల్యం
## గత జూన్‌లో ఒడిశాలో ఘోర ప్రమాదం
## తాజాగా డార్జిలింగ్‌లో అదే తరహా రైలు ప్రమాదం



**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో సోమవారం నాడు జరిగిన రైలు దుర్ఘటన రైల్వేలో భద్రతను మరోసారి ప్రశ్నార్థకం చే సింది. గత ఏడాది ఇదే జూన్ నెలలో ఒడిషాలోని బలాసోర్ జిల్లా బహనాగ్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 400 మందికి పైగా ప్రయాణీకులు మృత్యువాత పడిన ఘటన ఇంకా మరువక ముందే నేడు తూర్పు రైల్వే పరిధిలో కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వచ్చిన గూడ్స్ రైలు ఢీకొన్న ఘటనలో 15 మంది మరణించగా వంద మంది వరకు గాయపడడం గమనార్హం. రెండు ఘటనలకు రైల్వేలో వున్న ఆటోమెటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ విఫలం కావడం కారణమని విచారణాధికారులు చెబుతున్నారు. బహనాగ దుర్ఘటనతో పోలిస్తే డార్జిలింగ్ ప్రమాదం తీవ్రత తక్కువే అయినా ఘటనా స్థలంలో రైలు బోగీలు గాలిలో వేలాడుతున్న తీరుమాత్ర ం భిన్నంగా వుంది.

రైలు ప్రయాణం గాలిలో దీపంలా మారిందని బహనాగ్ దుర్ఘటన మరోసారి తేల్చింది. ఇటీవల కాలంలో రైల్వే శాఖలో భద్రతకు పెద్దపీట వేయడంతో పాటు అనేక చర్యలు చేబట్టిన తరువాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని గణాంకాలు చెబుతున్నా అనేక సందర్భాలలో మానవ తప్పిదాల వల్ల దుర్ఘటనలు జరగడం తెలిసిందే. ఐదేళ్ల క్రితం కాచిగూడ స్టేషన్‌లో ఎంఎంటిఎస్ రైలు ఎదురుగా వస్తున్న ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును ఢీకొనడం, అంతకు ముందు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పలు ప్రమాదా లు ఇదేరీతిన జరగడం గమనార్హం. రైల్వేలో ప్రమాదాలు తగ్గినట్లు అధికారులు అధికారులు చెబుతున్నా గత ఏడాది ఒడిషాలోని బహనాగలో జరిగిన దుర్ఘటన రైల్వేలో భద్రత అంతా డొల్లగా వుందని తేటతెల్లం చేసింది. బహనాగ్ దుర్ఘటనకు సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం వుందని తేలగా ఇదే సమయంలో ఇక్కడి సిబ్బంది నిర్లక్ష్యం కూ డా వుందని తేలడం గమనార్హం. అప్పటి ఘటనలో 400 మందికి పైగా ప్రయాణీకులు మరణించగా వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అనేక మందిని ఇ ప్పటికీ గుర్తించలేక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. బహనాగ దుర్ఘటన తరువాత కూడా దేశ వ్యాప్తంగా అనేక రైలు ప్రమాదాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలోనూ కొ న్ని వెలుగు చూశాయి. ఈ ఘటనల్లో పదుల సంఖ్యలో ప్రయాణీకులు మరణించగా వందల సంఖ్యలో గాయపడ్డారు. వీటికి సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలు కారణంగా చెబుతున్నారు. రైల్వేలో ఇటీవల కాలంలో సిగ్నలింగ్ వ్యవస్థ అంతా ఆటోమేటిక్‌గా మారింది. గతంలో మాన్యువల్‌గా వున్నదానిని ఆటోమేటిక్‌గా మార్చి సమయ పాలనను పెంచారు. అంతవరకు బాగానే వున్నా ఆటోమేటిక్‌గా మారిన సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు నిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం వుండగా చాలాచోట్ల కాంట్రాక్ట్ పద్ధతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకుంటున్నారని విమర్శలు వున్నాయి. ఈ విషయమై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. లక్ష ల సంఖ్యలో ప్రయాణీకుల ప్రాణాలతో కూడిన విషయంలో రైల్వే శాఖ నాణ్యమైన నిపుణులకు బదులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించడం సరైంది కాదని వారంటున్నారు. రైల్వేలో పదవీ విరమణ చేసిన నిపుణుల స్థానంలో కొత్తవారిని నియమించుకునే బదులు కాంట్రాక్ట్ పద్ధతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమిం చడం కొంతకాలంగా కొనసాగుతుండడం కూడా ప్రమాదాలు పెరిగేందుకు ఆస్కారం కలిగిస్తోందని ఉద్యోగ సంఘాలు విమర్శించసాగాయి. రైల్వేలో సిగ్నలింగ్ వ్యవస్థ ఆటోమేటిక్‌గా మార్చడం మంచిదే అయినా ఇదే సమయంలో ఈ వ్యవస్థ నిపుణులైన అధికారుల పర్యవేక్షణలో నిరంతరం వుండాల్సిన అవసరం కూడా వుందని ఉద్యోగ సంఘాల నేతలం టున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థ అంటే రైళ్లు ముందుకు వెళ్లేందుకు, ఆగేందుకు మాత్రమే కాదని, రైళ్లన్నీ సవ్యంగా రాకపోకలు సాగించేందుకు అనే విషయాన్ని అధికారులు మరచిపోకూడదని వారు చెబుతున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు పర్యవేక్షించకుంటే ఏం జరుగుతుందో? బహనాగ్ దుర్ఘటన తేటతెల్లం చేసిందని, దీని తరువాత కూడా అధికారులు కళ్లు తెరవక పోవడంతో ఏపిలో ఒకటి, తాజాగా డార్జిలింగ్‌లో ఇంకో ప్రమాదం జరిగిందని వారంటున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థ ఆటోమేటిక్‌గా మారిపోయిన తరువాత అనేకచోట్ల లోపాలు తలెత్తినా దీనిపై ఎవరూ నోరుమెదడం లేదని వారంటున్నారు.

**వానాకాలం ప్రమాదాలపై అప్రమత్తత అవసరం**

ఇదిలావుండగా రైల్వే శాఖకు వానా కాలం గడ్డు కాలంగా చెప్పాలి. ఈ సమయంలో వానల వల్ల కాలువలు, చెరువులుపొంగి రైలు పట్టాల మీదుగా వరదనీరు ప్రవహించి అనేకచోట్ల పట్టాల కింద మట్టి, కంకర కొట్టుకుపోవడం జరుగుతుంటుంది. ఇటువంటి సమయలో అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుంటుంది. 2003లో ఉమ్మడి నల్లగొండజిల్లా వలిగొండ వద్ద డెల్టా ప్యాసింజర్ రైలు వరదల కారణంగా పట్టాలు తప్పడంతో వంద మందికిపైగా ప్రయాణీకులు మరణించారు. ఈ నేపథ్యంలో డార్జిలింగ్ దుర్ఘటన తరువాత రాబోయే వానాకాలంలో ప్రమాదాల నివారణకు రైల్వేశాఖ ఎటువంటి చర్యలు తీసుకుంటుందో? చూడాల్సి ఉంది.

# అజిత్ ధోవల్‌తో అమెరికా ఎన్ఎస్ఎ భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 17:** జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌తో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. పరస్పర ప్రయోజనాలతో ముడిపడిన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి ఇరువురు చర్చించారు. ఇరు దేశాలకు చెందిన వివిధ విభాగాల ప్రతినిధి బృందాలతోనూ ఎన్ఎస్ఎలు చర్చించనున్నారు. ఇక సిఐఐ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే ఇండియా, యూఎస్ ఐసిఇటీ రౌండ్ టేబుల్ భేటీలోనూ వీరు పాల్గొన నున్నారు. ఈ సమావేశానికి పరిశ్రమ ప్రముఖులు, వ్యాపార దిగ్గజాలు, సిఇఒలు హాజరు కానున్నారు.



## ఘనంగా శ్రీ కనక దుర్గమ్మ వార్షికోత్సవ వేడుకలు



అనకాపల్లి, ప్రభాత వార్త, జూన్ 17

స్థానిక గవరపాలెం సతకంపట్టు వద్ద వెలసిన శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో సప్తమ వార్షికోత్సవం సందర్భంగా వేడుకలు సోమవారం మొదలయ్యాయి. భోగాపురపు వెంకట రమణ ఆధ్వర్యంలో 17, 18, 19 తేదీలలో వేడుకలు జరుగుతాయని ఆలయ వ్యవస్థాపకులు పీవీ రమణ తెలిపారు. మహిళా భక్తులు పెళ్లి రాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాండ్రేగుల నాయుడు, భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో సోమవారం పెళ్లి రాట కార్యక్రమం జరిగింది. అమ్మవారి పెళ్లి రాట కార్యక్రమంలో పోలమరశెట్టి వెంకటఅప్పారావు వాణి, బుద్ద సంతోష్ హేమ, పొలిమేర శ్రీను జయ దంపతులు కూర్చున్నారు. ఆలయ చైర్మన్ కర్రి సన్యాశినాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీ పరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిడిమాంబ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి, ప్రభాత వార్త, జూన్ 17



పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని సోమవారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దర్శించుకున్నారు. అమ్మవారి శత జయంతి ఉత్సవాలు జరుగుతున్న నేపధ్యంలో ఆలయానికి వచ్చిన కొణతాలను కమిటీ సభ్యులు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. కాగా ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ మండపంలో శ్రీ చింతామణి గణపతి దత్త క్షేత్రం ఆధ్వర్యంలో శ్రీ అనఘాష్టమి వ్రతం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ సామూహిక వ్రతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శత జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషుకుమార్, ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వర రావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న కూనవరం బాలిక జోత్ససాయి

### నృత్య కళాకారుల ప్రశంసల వెల్లువ



కూనవరం, జూన్ 17, ప్రభాతవార్త

భారతీయ నృత్యాలలో ఆంధ్రుల సాంప్రదాయ కూచిపూడి నృత్యం ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రసిద్ధి చెందిన ఈ ప్రాచీన కళకు అల్లూరి జిల్లా మండల కేంద్రమైన కూనవరంకు చెందిన బాలిక జోత్ససాయి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రదర్శనలు ఇస్తూ అందరి మన్ననలు పొందుతోంది. ఇక ఆ వివరాల్లోకి వెళితే.. జోత్ససాయి ఇప్పుడున్న ఆధునిక నృత్యాలకు భిన్నంగా కూచిపూడి నృత్యాన్ని ఎంచుకుని తెలంగాణాలోని పాల్వంచరలో నున్న అమ్మమ్మ ఇంటి వద్ద వరలక్ష్మి గురువు వద్ద శిక్షణ పొందడం జరిగింది. ఇటు చదువుతూనే అటు సంప్రదాయ నృత్యమైన కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతూ అనేక మెళుకువలను నేర్చుకోవడం జరిగింది. తన గురువు సైతం అబ్బుర పడేలా నాట్య విన్యాసాన్ని చేస్తుండ టంతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో అనేక ప్రదర్శనలు ఇస్తూ అనేకమంది నృత్య కళాకారుల నుండి అవార్డులు, ప్రశంసలు అందుకోవడం జరిగింది. హైదరాబాద్ లాంటి పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొని అందరి మన్ననలను పొందడంతో పాటు మెడల్స్‌ను ప్రశంసా ప త్రాన్ని పొందడం విశేషం. ప్రస్తుతం మరుగున పడుతున్న ఈ ప్రాచీన కూచిపూడి నృత్యాన్ని నేర్చుకుని ప్రదర్శనలు ఇస్తూ నృత్య కళాకారుల మన్ననలు పొందటాన్ని అభినందించవచ్చు. తన కృషికి తన తల్లి తండ్రులతో పాటు గురువు వరలక్ష్మి, అమ్మమ్మ అనసూయల సహకారంతోనే తాను రాణిస్తున్నట్లుల బాలిక గంజి జోత్స సాయి చెబుతుంది. ఈ బాలిక ఈ ప్రాచీన నృత్యాలలో మరింత అభివృద్ధి సాధించి దేశంలో వివిన ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇవ్వాలని ఆశిద్దాం.

## ఇక 'ఆట'లోఅరటిపళ్లు..వైసిపినేతలు!

### ప్రోటోకాల్ ఇప్పుడు గుర్తొచ్చిందా?-టిడిపినేతల ఎద్దేవా



కొయ్యూరు, జూన్17, ప్రభాతవార్త

మండలంలోనూ, నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ ఇప్పుడే ఆట మొదలైందని, ఆ ఆటలో అరటిపళ్లు వైసిపినేతలేనని పలువురు మండల టిడిపినేతలు ఎద్దేవాచేసారు. సోమవారం టిడిపిఎస్టీసెల్ మండలప్రధాన కార్యదర్శి జంపావెంకటరమణ, ఆడాకులటిడిపినేత కూడాసతీష్‌కుమార్, నల్లగొండ యూనిట్ఇన్‌చార్జి లోతాసింహాచలం, బూత్‌కన్వీనర్ పాంగిభీమరాజు, అలాగే రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, మహిళానేత ఏలూరిరత్నం, మండలటిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, వై.వరహాలబాబు వేర్వేరుగా ఇలా విలేకరులతో మాట్లా డుతూ వైసిపినేతలపై ధ్వజమెత్తారు. వైసిపిప్రభుత్వహయాంలో మండలంలో చేపట్టిన పలుఅధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించలేదంటూ, తనను పట్టించుకోలేదంటూ గగ్గోలు పెట్టిన జైతిరాజుల మ్మకు ఇప్పుడు ప్రోటోకాల్ గుర్తొంచిందా?అని ప్రశ్నించారు. టిడిపిసర్పంచులున్న పంచాయితీల్లో చేపట్టిన కార్యక్రమాల్లో టిడిపి సర్పంచులను కనీసం పట్టించుకోలేదని, అప్పుడేమైంది ప్రోటోకాల్? అని ఎద్దేవాచేసారు. జైతిరాజులమ్మ వైసిపిలీడరా? జీసిసి డీలరా? తేల్చుకోవాలన్నారు. రాష్ట్రంలో ఘోరప రాజయాన్ని తట్టుకోలేక స్థానిక వైసిపినేతలు మతిభ్రమించి మాట్లాడు తున్నారని విమర్శించారు. నిత్యంప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజాసమస్యలపై పోరాడే తమ మాజీఎమ్మె ల్యేని విమర్శించే నైతికహక్కు మండలవైసిపినేతలకు ఎక్కడిదన్నారు. ఎటువంటి పదవులు లేకుండా వైసిపినేతల ఒతా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, టిడిపి సర్పంచులను, ఎంపిటిసిలను విస్మరించినప్పుడు ప్రోటోకాల్ గుర్తు కురాలేదా? అని ప్రశ్నించారు. ఇక వైసిపినేతలను ప్రజలు పట్టించుకునే పరిస్థితిలేదని, అందుకే ఉనికికోసం వైసిపినేతలు పాకులాడుతూ, తమ మాజీఎమ్మెల్యేని చూసి ఉలిక్కిపడుతూ లేనిపోని ప్రకటనలు గుప్పిస్తున్నారని విమర్శించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా, కుట్రలుచేసినా వైసిపినేతలను ప్రజలు నమ్మరని, అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ప్రజాసమస్యలగూర్చిగాని, ముఖ్యంగా గిరిజనస మస్యలగూర్చి గాని వైసిపినేతలు పట్టించుకోలేదని ఆరోపించారు. అభివృద్ధి అంటే ఏమిటో టిడిపిప్రభుత్వ హయాంలో చేసిచూపిస్తామన్నారు. వైసిపినేతలు ఇప్పటికైనా విమర్శలుమానాలని,లేదంటే తగుమూల్యం చెల్లించుకోకతప్పదని టిడిపినేతలు హెచ్చరించారు.

## జిసిసిగొడౌన్లలో సివిల్‌సప్లైస్‌డిఎం తనిఖీ

### నిర్ధారణ తరువాతే సరుకులు డిఆర్‌డిపోలకు తరలింపు

కొయ్యూరు, జూన్17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్‌కలెక్టర్ ఆదేశాలమేరకు సివిల్‌సప్లయిస్ డిఎం జి.గణేష్‌కుమార్ జిల్లాలోని పలు జిసిసిగొడౌన్ల(ఎంఎల్ఎస్‌పాయింట్లు)లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని 14ఎంఎల్ఎస్‌పాయింట్లలో తనిఖీలు నిర్వహించిన సివిల్‌సప్లయిస్ డిఎం జి.గణేష్‌కు మార్ ఇందులోభాగంగా సోమవారం కృష్ణదేవిపేటలోని కొయ్యూరు జిసిసిఎంఎస్ ఎంఎల్ఎస్‌పాయింట్( జిసిసిగొడౌన్)లో తనిఖీలు నిర్వహించారు. కందిపప్పు, మంచినూనె, పంచదార ప్యాకెట్ల క్వాలిటీ,క్వాంటిటిలను క్షుణ్ణంగా తనిఖీలు చేసారు. జిసిసిగొడౌన్‌లకు చేరిన ఈ సరుకులను తనిఖీచేసిన అనంతరం ఎటువంటి లోపాలు లేవని నిర్ధారణ జరిగిన తరువాతే డిఆర్‌డిపోలకు పంపిణీచేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసినట్టు తెలిసింది. కాగా ఈ తనిఖీల్లో అసిస్టెంటు లీగల్‌మెట్రాలజి అధికారి రామచంద్రయ్య, గొడౌన్ సూపరింటెండెంట్ ధర్మరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్పీ తాజా ప్రచారం ఇఫ్పీ

### టాస్‌ని ఆవిష్కరించిన రాహుల్ ద్రవిడ్

అల్లిపురం, జూన్ 17, ప్రభాతవార్త

సన్‌ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో తమ తాజా ప్రచారం ఇప్పీ టాస్ గురించి వెల్లడించింది ప్రచారం ఐటిసి లిమిటెడ్ స్నాక్స్ నూడుల్స్ పాస్తా ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది మాట్లాడుతూ సన్‌ఫీస్ట్ ఇప్పీ సన్ ఫీస్ట్ నుంచి ప్రముఖ ఇన్‌స్టంట్ నూడిల్ పాస్తా బ్రాండ్ దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్యాకుమార్ యాదవ్‌ల తో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోదభరితమైనప్రచారం తో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు. జస్ప్రీత్ బుమ్రా సూర్యకుమార్ యాదవ్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్‌లో ది టాస్ గురించి పంచుకున్న పోస్ట్‌ల వెనుక రహస్యం తెలుసుకోవాలనే ఆసక్తి తో ఇప్పటివరకు ఇంటర్నెట్‌లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట్ ల వెనుక అర్ధం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ ఇతరుల కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించారన్నారు. ఐటీసీ సన్ ఫీస్ట్ ఇపిప నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు.

## యం.యల్.యస్ గోడౌన్‌లో సరుకులను మూడు విభాగాల అధికారులు తనిఖీలు

### అధికారులు ఆదేశాలు వచ్చే వరకూ సరుకులను డిపోలకు తరలించవద్దు

### : జిల్లాలో 14 గోడౌన్లతో తనిఖీలు : జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్



రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఉన్న మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను అధికారులు సోమవారం సాయంత్రం అధికారులు తనిఖీలను నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు సివిల్ సప్లయిస్, లీగల్‌మెట్రాలజీ, జిసిసివారు సంయుక్తంగా గోడౌన్‌లను తనిఖీలు చేస్తున్నామని అల్లూరి జిల్లా సివిల్ సప్లయిస్ డియం.గణేష్‌కుమార్ తెలిపారు. గోడౌన్‌లో ఉన్న పిడియస్, ఐసిడియస బియ్యం తనిఖీలతో బాటు కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్లను తూకం వేయించారు. నూనె, పంచదార, కందిపప్పుల మూడు శాంపిల్స్‌ను తీసుకుని జిల్లా జాయింట్‌కలెక్టర్ వారి పర్యవేక్షణలో ఉన్నతస్థాయి అధికారులకు పంపడం జరుగుతుందని గణేష్‌కుమార్ అన్నారు. జిల్లాకలెక్టర్ వారి నుండి ఉత్వర్వులు వచ్చే వరకూ గోడౌన్‌లో నిల్వ ఉంచిన ఏఒక్క సరుకుని జిసిసి డిపోలకు తరలించవద్దని గోడౌన్ సూపరిండెంట్ శ్రీనివాసరావును ఆదేశించారు. జిల్లాలో 14 యం.యల్.యస్ గోడౌన్లను మూడు టీమ్‌లు తనిఖీలు చేయడం జరిగిందని గణేష్‌కుమార్ వివరించారు. ప్రతీ వస్తువు ప్యాకింగ్ ప్రకారం తూకాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో డియం గణేష్‌కుమార్, రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి, గోడౌన్ సూపరిండెంట్ ఆర్.శ్రీనివాసరావు, డిఇఓ యం.అపర్ణ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే దంపతులు



రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త

పోలవరం పర్యటనకు సోమవారం వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు విజయ్‌బాస్కర్‌లు కలిసి పుష్పగుచ్చాలను ఇచ్చారు.

## లాగరాయిలో గంగాలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ పండుగలు

రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త



లాగరాయి గ్రామంలో శ్రీగంగా పార్వతి సమేత శ్రీమహా మృత్యుంజయ లింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ పండుగలను గిరిజనులు సోమవారం ఘనంగా చేసారు. ఏడాది క్రితం గ్రామస్థులు ఐక్యంగా గంగాలమ్మతల్లి, సుబ్రమణ్యస్వామి, గణపతి, గంగా పార్వతి, అభయ ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్టల కార్యక్రమం జరిగింది. ఏడాది పూర్తయిన సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ పూసం రాజబాబు, సెక్రటరీ పూసం వెంకట రమణ, కోశాధికారి పూసం వీరవెంకట పైడియ్య, సభ్యులు చోడి సత్యనారాయణ ఆద్వర్యంలో గ్రామస్థులు ఐక్యంగా గాయిత్రీ, మృత్యుంజయ హోమాలను చేసారు. వేటమామిడి గ్రామానికి చెందిన రేణుక ఎల్లమ్మ గురువులు ముర్ల రాజారెడ్డి ఈహోమాలను శాస్రోక్తంగా చేయించడం జరిగింది. అనంతరం కోలాట, నందరాట, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి, సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, ఉపసర్పంచ్ పండా నరేష్, వంతు బాలకృష్ణ, పొట్టబోయిన మంగరాజు, పూసం రాజబాబు, యూత్ లీడరు కుంజం శివాజీ,, పొట్టబోయిన రమణ, గొరవలు కుటుంబీకులు అచ్చియ్యమ్మ, దుర్గ, అచ్చియ్యమ్మ, లక్ష్మి, బారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఘనంగా బక్రీద్ పండుగ

రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త



రాజవొమ్మంగిలో బక్రీద్ పండుగ ఘనంగా జరిగింది. గురువు మనవ్వర్ హుస్సేన్ ఆద్వర్యంలో ప్రత్యేక నమాజ్ చేసారు. గురువు ఈపండుగపైమాట్లాడుతూ బక్రీద్‌ను త్యాగాల పండుగ అని అంటారన్నారు. ప్రవక్త ఇబ్రహీం( అలై) అల్లా పెట్టిన అన్ని పరీక్షల్లో ఉత్తమంగా ఉత్తీర్ణులు కావడంజరిగిందన్నారు. ఆయన త్యాగాలకు ప్రతీరూపమే ఈపండుగ అని వెల్లడించారు. ఇబ్రహీం ఆదర్శంగా అల్లాప్రసన్నత, శాశ్వత స్వర్గం పొందడం కోసం మనం కూడా త్యాగాలను చెయ్యాలని, బహుదైవారాధన సిద్ధాంతాన్ని యుక్తి, వివేకంతో దూరం చేసి ఏకేశ్వరో పాసన సిద్ధాంతాన్ని ఇబ్రహీం (అలై) స్థాపించారన్నారు. మనం కూడా అల్లా ఆదేశాలను పాటిస్తూ ఏకోశ్వరోపాసన సిద్ధాంతాన్ని అందించే పనిలో నిమగ్నం అవ్వాలని, అప్పుడే ప్రతీ ముస్లిం ఇబ్రహీం (అలై) వారసులం కాగలమని గురువు వివరించారు. ఈకార్యక్రమంలో గురువు మనుహర్ హుస్సేన్, అద్యక్షులు యూసఫ్‌బాబ్జీ, మహ్మద్‌ఆలీ, దావూద్, సుల్తాన్, లతీఫ్, సీనుపకీర్, వశీం అక్రం, అబ్దుల్ సత్తార్, బషీర్, ఇస్మాయిల్, అబ్దుల్ గపూర్, ముస్లింలు పాల్గొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజును పరామర్శించిన అరకు ఎంపి తనూజరాణి

పాడేరు, జూన్17, ప్రభాతవార్త



పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు స్వల్ప అస్వస్థతకు సోమవారం ఉదయం గురయ్యారు. దీంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో వైద్యం పొంది ఎమ్మెల్యే నివాసానికి వచ్చారు. ఈ సమాచారం తెలుసుకున్న అరకు ఎంపి గుమ్మ తనూజరాణి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు నివాసానికి చేరుకుని ఎమ్మెల్యేను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో ఎంపి మాట్లాడుతూ వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకోవాలని త్వరగా కోలుకోవాలని ఎంపి తనూజరాణి ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు వినయ్, పెదబయిలు జెడ్పీటిసి కూడా బొంజుబాబు, జిల్లా పంచాయితీరాజ్ కార్యదర్శి గంపరాయి సూరయ్య, జల్లిసుధాకర్, గంపరాయి దిలీప్‌కుమార్, కొమ్మపద్మనాభం, జల్లిహాలీయారాణి, వంతాల కొండలరావు, రూడి లక్ష్మణ్, అజయ్ తదితరులు ఉన్నారు.

## పాల్పడిన యువకుడు అరెస్టు

### పోక్సో కేసు నమోదు - పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్:



పాడేరు, జూన్17, ప్రభాతవార్త:

పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జాతరలో ఆరేళ్ల వయస్సు గల పాపపై అత్యాచారానికి పాల్పడిన యువకుడ్ని అరెస్టు చేసినట్టు పాడేరు ఎఎస్పీ కె, ధీరజ్ వెల్లడించారు. పాడేరు పోలీస్ ఇన్‌స్పక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఎస్పీ ధీరజ్ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అమ్మవారి జాతరలో ఈనెల 10వ తేదీ(సోమవారం) రాత్రి 2.30 నిమిషాల సమయంలో పాడేరు పట్టణం గుడివాడ కాలనీ సిబిఎం చర్చ్ దగ్గర ఉన్న ఒక ఇంట్లో నిద్రపోతున్న ఆరేళ్ల వయస్సు గల బాలికను గుర్తు తెలియని వ్యక్తి ప్రక్కనే నిర్మాణంలో ఉన్న రెండు అంతస్తుల భవనం వద్దకుఉ తీసుకుని వెళ్లి అత్యాచారం చేసాడని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాధు మేరకు పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్‌కుమార్, పోక్సో నేరం కింద కేసు నమోదు చేసారన్నారు. అత్యాచారం ఆరేళ్ల వయస్సుగల పాప తనను ఎత్తుకెళ్లిన వ్యక్తి ఎరుపురంగు టీషర్ట్, నలుపురంగు టోపీ మెడలో నల్లపూసలు దండ వేసుకుని ఉన్నాడని పాప గుర్తులుచెప్పగా ఆ గుర్తులను బట్టీ పాడేరులో ఏర్పాటు చేసిన సిసికెమెరాలను ఎఎస్పీ ధీరజ్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ నవాన్‌కుమార్, పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు పరిశీలించగా నేరం జరిగిన ప్రదేశంలో ఆ సమయంలో అటువంటి గుర్తులు కలిగిన ఒక వ్యక్తిని అనుమానితుడుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ సంఘటన జరిగిన సమయం లో టవర్ డంప్‌లో వచ్చిన ఫోన్ కాల్స్‌ను నరిశీలన చేసి ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, ఎస్ఐ లక్ష్మణరావులను రెండు బృందాలుగా ఏర్పాటు చేసామన్నారు. టవర్ డంప్‌లో వచ్చిన ఫోన్ కాల్స్‌ను బట్టీ ముందుగా అనుమానితుడుతో వచ్చిన అతడి స్నేహితుడిని పట్టుకొని అతను చెప్పిన సాక్ష్యం బట్టీ ఆరేళ్ల వయస్సు గల పాపపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడును సోమవారం పాడేరు ఘాట్‌లో ఉన్న12 వమైలు జంక్షన్ వద్ద అదుపులో తీసుకుని ప్రశ్నించగా నేరం అంగీకరించడంతో ఈ కేసులో ముద్దాయిగా గుర్తించి నిందితుడిపై పోక్సో నేరం కింద కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్టు పాడేరు ఎఎస్పీ ధీరజ్ తెలిపారు. ఈ కేసు ట్రైల్ త్వరిత గతిన పూర్తి చేసి నిందితుడికి శిక్ష పడేలా చేయనున్నామని ఎఎస్పీ స్పష్టం చేసారు. ఆరేళ్ల వయస్సు గల పాపపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడ్ని పట్టుకున్న పాడేరు ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, ఎస్ఐ లక్ష్మణరావులను పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్ అభినందించారు.

## హెూంమంత్రి అనితమ్మను సత్కరించిన ఏపి పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా తరుపున జిల్లా అధ్యక్షులు ఎస్. సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దెందుకూరి సీతా రామరాజులు మర్యాదపూర్వకంగా విశాఖపట్నంలో రాష్ట్ర హెూం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖామంత్రి వంగలపూడి అనిత కలసి ఘనంగా సత్కరించారు. ముందుగా విశాఖ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెూమ్ మంత్రి అనితమ్మ ఉద్యోగులతో మాట్లాడుతూ సమస్యలు ఏమైనవుంటే తెలియజేయాలని అవకాశం ఉన్న మేరకు పరిష్కారాన్ని కృషి చేస్తానని ఉద్యోగులంతా ఐక్యంగా పనిచేయాలని తెలిపారు. జిల్లాలో ఉద్యోగుల అండగా ఉంటామని పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు బిహెచ్‌వీ రమణబాబు, నరసింగరావు, గంగాధర్, సత్యనారాయణ, ఎస్.త్రినాధ్, స్వామి, జడ్పి యూనిట్ అధ్యక్షులు, పివిఎన్ మూర్తి, పరదేశినాయుడు, లోవతల్లి, మన్మోహన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యానాద్రి కాలువ ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

యలమంచిలి, జూన్ 17, ప్రభాతవార్త



ఎన్నో ఏళ్లుగా యలమంచిలి పట్టణానికి యానాద్రి కాలువ ఒక సమస్యగా ఉన్నది దీనిని పరిష్కరించే విధంగా సుందరపు విజయ్ కుమార్ చర్యలు చేపట్టనున్నారు. వచ్చే వర్షాకాలం నాటికి డ్రైనేజీ సమస్య నుండి ప్రజలకు ఇబ్బందులు కలపకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు. యలమంచిలి పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థపై మొట్టమొదటిసారిగా దృష్టి సారించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత వార్డుల్లో సోమవారం పరిశీలించారు. ప్రధానంగా యానాద్రి కాలువ వలన వర్షాలు పడితే నీరంతా రోడ్డు మీద ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కొన్ని ప్రాంతాలు ముంపు బారిన పడుతున్నాయని వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకుని దానికి తగిన విధంగా చర్యలు చేపట్టడానికి ఒక అవగాహన కోసం వార్డులో పర్యటించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ ప్రభాకర్ రావు, మున్సిపల్ ఏఈ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బోద్ధపు శ్రీను, కౌన్సిలర్ రామకృష్ణ, పిట్టాశ్రీను, లవడు లోవరాజు, పల్లా సత్యనారాయణ, సీనియర్ తెలుగుదేశం నాయకులు కొటారు సాంబశివరావు, ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందుస్థాన్ స్కాట్స్, గైడ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషనర్ (రోవర్)గా బోడపాటి శివదత్

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



హిందూస్తాన్ స్కౌట్స్ గైడ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషనర్ (రోవర్)గా పాయకరావుపేట నియోజకవర్గం చెందిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు సోమవారం నియమితులయ్యారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా శివదత్తు మాట్లాడుతూ బాధ్యతగా ముందుకు నడిపించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన నియామకం పట్ల జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు పాము గణేశ్వరరావు, కురందాసు అప్పలరాజు, పిక్కి స్వామి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి దుర్మరణం



### కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి అనిత

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

ఉపమాక నూకాంబిక ఆలయం సమీపంలో చెట్టుపై నుంచి జారిపడి కల్లుగీత కార్మికుడు మృతిచెందాడు. హెడ్ కానిస్టేబుల్ కిశోర్ తెలిపిన వివరాల ప్రకారం.. నక్కపల్లికి చెందిన కర్రి శ్రీను(26) ఆదివారం మధ్యాహ్నం తాటిచెట్టుపైకి ఎక్కి కల్లు తీస్తుండగా జారిపడిపోయాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహం చూసి రోధించారు. శ్రీనుకు తల్లిదండ్రులు, అక్క, తమ్ముడు ఉన్నారు. గీత కార్మికుడు మృతి పట్ల సంఘ నాయకులు పిట్ల పోతురాజు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. గీత కార్మికుడు మృతి చెందిన విషయాన్ని స్థానిక టిడిపి నాయకులు రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లగా ఫోన్లో కుటుంబ సభ్యుల్ని పరామర్శించి కుటుంబానికి న్యాయం జరిగేటట్లు ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అనిత కుటుంబ సభ్యులకు తెలిపారు. నక్కపల్లి హెచ్‌సి కిషోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా బక్రీద్..

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



బక్రీద్ పర్వదినం సందర్భంగా మండలంలోని ముస్లిం గ్రామాల్లో పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధానమైన బోధిగల్లం వద్ద ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రిద్ పర్వదినం సందర్భంగా ముస్లిం గ్రామాల్లో పెద్ద ఎత్తున సందడి వాతావరణం నెలకొంది. ఈ మేరకు వేడుకలు నిర్వహించారు.



## యువకుడు ఆత్మహత్య..

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

తల్లిదండ్రులు తనకు బైక్ కొనలేదని జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన..! ఇది మండలంలోని గొడిచెర్ల గ్రామానికి చెందిన లోలి దుర్గారావు(18) బైక్ కొనమని తల్లిదండ్రులని అడిగాడు కొనలేకపోవడంతో శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ పురుగుల మందు తాగి ఇంటి వద్ద వచ్చి పడిపోయి ఉండడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు కాకినాడ జిల్లా తుని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందు సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జలజీవన్ పనులు ప్రారంభం

గొలుగొండ, జూన్ 17, ప్రభాతవార్త



పాత మల్లంపేట పంచాయితీలో శివారు బుడ్డడపాడు గిరిజన గ్రామలో జల జీవన్ మిషన్ ద్వారా తాగునిటి పదకం పనులు ప్రారంభం. ఇంటింటికి కుళాయి అదిచేందుకు 12లక్ష 80వేలు నిధులతో సర్పంచ్ గెడ్డం ఆదిలక్ష్మి ఆనంద్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు గెడ్డం నానాజీ, మజ్జిగ సోములు, రుత్తల సత్యనారాయణ, ప్రసాద్ వార్డ్ నెంబర్ సెగ్గే రాము బుడ్డడపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యన్నను కలిసిన అల్లూరి సంఘం అధ్యక్షులు పడాల

గొలుగొండ, జూన్ 17, ప్రభాతవార్త



అల్లూరి పార్కును అభివృద్ధి చెయ్యాలని కోరుతూ నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న పాత్రుడు కలిసిన అల్లూరి సీతా రామరాజు జాతీయ సంఘం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు అయ్యన్న నివాసంలో కలిసిన సంఘ సభ్యులు అయ్యన్నకు వినతి పత్రం అందజేశారు. అల్లూరు నడియాడిన ప్రదేశాలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని పార్కులు పర్యాటకంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో అల్లూరి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ,లోకేష్‌ను కలిసిన పల్లా శ్రీనివాస్ యాదవ్





టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పల్లా శ్రీనివాసరావు సోమవారం మంగళగిరిలో సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయనతో టిడిపి నేత ప్రకృతి మురళి ఉన్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త



టిడిపి నూతన అధ్యక్షుడిగా నియమితులైన పల్లా శ్రీనివాస్‌ను విమానాశ్రయంలో స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్, అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ కేకేవి నారాయణరావు, జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య, రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, తదితరులు
- విశాఖపట్నం, ప్రభాతవార్త

### జనసేన పార్టీలో ..
## మాస్ మహారాజా వంశీకృష్ణ

- జనంలో ఆయన క్రేజ్ వేరు..!



8లో

### పోలీస్ ఉన్నతాధికారులతో..
## హోంమంత్రి అనిత సమీక్ష

- హాజరైన కలెక్టర్ మల్లిఖార్జున, సిపి రవిశంకర్, తదితరులు



8లో





కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా కింజరాపు అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు బాధ్యతలు స్వీకరించిన సోమవారం విశాఖ విమానాశ్రయానికి వచ్చారు. ఈ సందర్భంగా వారిని హోంమంత్రి అనిత, విజయనగరం ఎమ్మెల్యే అదితి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

### సింహాద్రినాథుని దర్శించుకున్న..
## హోంమంత్రి వంగలపూడి అనిత

- పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు



8లో

## పల్లా శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

- పూల వర్షం కురిపించిన పార్టీ శ్రేణులు, అభిమానులు




8లో

## మూడు నెలల్లో ప్రక్షాళన చర్యలు



8లో

- గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- దిశ పోలీస్‌స్టేషన్ల పేర్లను మహిళా పోలీస్‌స్టేషన్లగా మారుస్తాం
- ఈవ్‌టీజింగ్‌పై ప్రత్యేక దృష్టి
- పోలీస్‌ల సేవలను గుర్తిస్తాం
- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత



నూతనంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పల్లా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ, బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర విశాఖపట్నం, ప్రభాతవార్త



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను సోమవారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, తదితరులు
- విశాఖపట్నం, ప్రభాతవార్త

### భావనారుషీశ్వరుల కల్యాణంలో ..
## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



8లో

### రాజకోట రహస్యం ముందే వెల్లడైతే..
## వైసిపికి 11 సీట్లు కూడా వచ్చేవి కావు



8లో

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- రుషికొండ నిర్మాణాలపై ఎందుకీ కుప్పిగంతులు
- ఈ కట్టడాలు చాలా విడ్డూరంగా ఉన్నాయి

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు

- యానాద్రి కాలువ ముంపు ప్రాంతాలు పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు



6లో

### విశాఖ పోర్టుకు..
## రెండు అంతర్జాతీయ ర్యాంకులు

- విశాఖపట్నం పోర్టుకు 20 - కంటైనర్ టెర్మినల్‌కు 19వ స్థానం



8లో

## ప్రభుత్వం..పార్టీకి మధ్య వారధి మీరే

- టిడిపి అధ్యక్షుడు పల్లాతో సిఎం చంద్రబాబు నాయుడు 8లో

## రాజకీయ మైత్రికి ఆదర్శం..ఎన్డీయే కూటమి

- విజయోత్సవ సభలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



8లో

## బోటు బాధితులకు ఆర్థిక సాయం

- అందించిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



8లో

## త్యాగాలకు ప్రతీక బక్రీద్

- మసీదుల్లో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



8లో

# భావనాబుషీశ్వరుల కళ్యాణ వేడుకలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

పద్మశాలీ ఆత్మీయ సేవా సంఘం అధ్యక్షుడు కొప్పల రామ్‌కుమార్ ఆహ్వానం మేరకు టౌన్ కొత్త రోడ్డు బురుజుపేటలో వేంచేసినటువంటి పద్మశాలీల కులదైవమైన శ్రీ భవనాబుషీశ్వరుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి విశిష్టతను కొనియాడి ఆలయ చుట్టూ ప్రదక్షిణలు చేసి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గం లో భారీ మోజారిటీ సాధించడంలో పద్మశాలీయులు ముఖ్య భూమిక పోషించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చిన్ని ఆదిరాజు, ఆలేటి హేమలత గాయత్రి ఫణికుమారి, ఆర్జిశంకర్ రావు, బుద ర్రావు రాంబాబు, ఆకుల కృష్ణ పుత్తయ్య సోంబాబు, తులసీరావు ఉద్దండం రాజు ఆర్జి రాజేష్ నీలం రాజు టీడీపీ నాయకులు గొడి నరసింహాచారి కేదారి లక్ష్మీలతో పాటు జిల్లా వార్డు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్టుకు రెండు అంతర్జాతీయ ర్యాంకులు

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

ప్రపంచ బ్యాంకు నిర్వహించిన కంటైనర్ పోర్టు పనితీరు సూచకలో విశాఖపట్నం,పోర్టు 20స్థానంలో , కంటైనర్ పోర్టు పనితీరు సూచికలో 19వ స్థానంలో నిలిచి రెండు రికార్డులను నెలకొల్పింది ఈ విజయం విశాఖపట్నం పోర్టు పనితీరు ప్రపంచ వాణిజ్యంలో పోర్టు ప్రాముఖ్యతను తెలుపుతోంది. కంటైనర్ పోర్టు పనితీరు సూచికలో తనకున్న విశేష అవకాశాలను అందిపుచ్చుకుని 2022 లో ఉన్న 122వ స్థానం నుంచి ఏకంగా 102 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరుకుంది. అంతకుమునుపు ఏడాదిలో పోర్టు గణనీయమైన పురోగతికి, అభివృద్ధికి ఇదోక మైలురాయిగా నిలుస్తోంది పనితీరు సూచీలలో పెరుగుదల పోర్టు పని సామర్థ్యం పెట్టుబడులు నూతన సాంకేతిక అంశాలు పోర్టు నిర్వహణలో అమలుచేసిన అద్భుతమైన పనులను చూపెడుతోంది పోర్టు అమలు చేసిన ఈ వ్యూహాత్మక పనులు పోర్టు సూచాల పెరుగుదలకు మాత్రమే కాకుండా ప్రపంచ సముద్రయాన రంగంలో పోటీని తట్టుకునవి నిలబడడానికి అవసరమైన బలాన్ని పోర్టుకు అందించింది. పెరిగిన ర్యాంకింగ్ స్థానికంగానూ అంతర్జాతీయంగానూ వాణిజ్య వృద్ధిలోనూ వ్యాపార అవకాశాలు కల్పించడంలోనూ పోర్టు పెరిగిన పని సామర్థ్యం కారణంగా సరుకు రవాణాలో గణనీయమైన పెరుగుదలను నమోదు చేయడమే కాకుండా వ్యాపార అవకాశాలను పెంపొందించి దేశ వాణిజ్యాభివృద్ధిలో తనదైన ముద్రను వేయనుంది. పోర్టు సాధించిన ఈ ఘనత పోర్టు వ్యూహాత్మక దృష్టిని , నిర్వహణ సామర్థ్యాన్ని సూచించడమే కాకుండా భవిష్యత్తు అభివృద్ధికి విజయానికి బలమైన పునాది వేస్తుంది. ఈ ఘనత సాధించడం పట్ల పోర్టు చైర్మన్ డా. ఎం. అంగముత్తు మాట్లాడుతూ పోర్టు సాధించిన ఈ ఘనత పట్ల గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు ఈ ఘనత పోర్టు సిబ్బంది కష్టించే తత్వం వారి అంకితభావం నిబద్ధతకు అద్దం పుడతోందన్నారు. ఉన్నత ప్రమాణాలతో పనిచేయడం ద్వారా వ్యాపార భాగస్వాములకు మరింత సేవలు అందించడానికి కృషి చేస్తామని తద్వారా ప్రపంచ పటంలో విశాఖ పోర్టును ఉన్నతంగా నిలిపేందుకు కృషి చేస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ ఏడాది 90 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణాను చేయడంతో పాటు 10లక్షల మొక్కలను నాటాలనే లక్ష్యాన్ని విధించుకున్నామని దీని ద్వారా సరుకు రవాణాను పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో మానవ వనరులను అభివృద్ధి చేసేందుకు సెమ్స్,ఐఎంయు ద్వారా పోర్టు ఉద్యోగులకు , స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ ఆరోగ్యం సురక్ష విభాగంలో అత్యద్భుతమైన పనితీరు కనబరిచినందుకు 2022-23 ఏడాదికి గ్రీన్ టెక్ ఫౌండేషన్ విన్నర్ అవార్డు కోసం రికమెండ్ చేసినట్లు వెల్లడించారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు.

# సింహాద్రినాథుని దర్శించుకున్న హోంమంత్రి అనిత

సింహాచలం, జూన్17, ప్రభాతవార్త :

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈమెకు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి ,ప్రధానార్చకులు సంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో పూలమాలలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం వద్ద ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కొంతమంది పోలీసులు వైసిపి తొత్తులుగా పని చేశారన్నారు. అలాగే స్వామివారి ఆలయ భూములను పరిరక్షిస్తామని చెప్పారు. ఒక సెంటు భూమి కూడా అన్యక్రాంతం కాకుండా చూస్తామని పునరుద్ఘాటించారు. ఆలయ భూములను రక్షంచే అంశంలో అపోహలు వద్దు అని ఆమె అన్నారు. పంచగ్రామాల భూసమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# టిడిపి రాష్ట్రఅధ్యక్షుడు పల్లాకు ఘన స్వాగతం

గాజువాక,జూన్17,ప్రభాతవార్త:

రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా తొలిసారి విశాఖకు విచ్చేసిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు విశాఖ విమానాశ్రయంలో పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, యువత ఘన స్వాగతం పలికారు. సోమవారం సాయంత్రం విచ్చేసిన ఆయనను నియోజకవర్గంతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు కలిసి పూలవర్షం కురిపిస్తూ, గజమాలతో స్వాగతం పలికారు. విశాఖ విమానాశ్రయం నుంచి గాజువాక ప్రధాన కూడలి సమీపంలో ఉన్న కుంచమాంబ ఆలయం దగ్గరకు వచ్చేవరకు భారీ సంఖ్యలో వాహనాలమీద కార్యకర్తలు వెంటవస్తూ పల్లాకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. గాజువాక విచ్చేసిన పల్లా గాజువాక గ్రామ దేవత కుంచమాంబ ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకొని ప్రతీ ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. తొలినుంచి పల్లా శ్రీనివాసరావు పార్టీకి విధేయుడుగా ఉంటూ కష్టం కాలంలో సైతం పార్టీకి వెన్నంటే ఉంటూ పార్టీని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్ళడంతోపాటు ఇటీవల జరిగిన ఎన్నికలలో ఆయన లక్షా95వేల235 ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించి ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. దీనిని గుర్తించిన అధిష్ఠానం ఆయనకు తేదేపా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిందని పార్టీ శ్రేణులు తెలిపారు. తనకు ఇంతటి గురింపు నిచ్చిన పార్టీకి, ఇంతటి ఘన విజయాన్ని అందించిన గాజువాక ప్రజలకు ఋణపడి ఉంటానని, పార్టీ బలోపేతానికి, నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆయనకు ఘన స్వాగతం పలికిన వారిలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు, మహిళలు, తదితరులు ఉన్నారు.


# బోటు బాధితులకు వంశీకృష్ణ ఆర్థిక సాయం

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్లో నీటి మునిగి బోటు యజమానులు కొడల లక్ష్మమ్మ ఎర్రన్నకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ 20 వేలు ఆర్థిక సహాయంను స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేశారు. మునిగిన 295 నెంబరు గల బోటు వద్ద బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారులకు ఎల్లప్పుడూ అండగా వుండే మా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మత్స్యశాఖ జేడీ, కలెక్టర్‌తో మాట్లాడి వారికి వెంటనే తక్షణ సహాయం అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో పెద్దలు శివ వసంత లక్ష్మీ, రవి, చిన్న తాతాజీ బాలాజీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రికి టిడిపి రాష్ట్ర నేతల అభినందనలు

జగదాంబ, జూన్ 17, ప్రభాతవార్త



రాష్ట్రహోంశాఖ మంత్రి వంగలపూడి అనితని విశాఖపట్నం టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జివిఎంసి 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి ,టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు విల్లూరి తిరుమలదేవి చక్రవర్తి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగదేశం మహిళా అధ్యక్షురాలిగా వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆమె పోరాడిన తీరును గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో హోంమంత్రి అనిత సారథ్యంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ,ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విల్లూరి డాక్టర్ చక్రవర్తి దంపతులు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

# కశింకోట ఆర్ఈసీయస్ పాలిటెక్నిక్‌లో అడ్మిషన్లకు దరఖాస్తులు

కశింకోట,జూన్ 17 ,ప్రభాతవార్త;

కశింకోట ఆర్ఈసీయస్ పాలిటెక్నిక్ కాలేజీ నుంచి 50 శాతం అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు కోరుతున్నామని కాలేజి ప్రిన్స్‌పాల్ కె.శివ ఒక ప్రటనలో తెలిపారు. సోమవారం అనగా 17 వ తేదీ నుండి ప్రారంభమయిందరి తెలిపారు. కావునా పాలిటెక్నిక్ కాలేజిలో అడ్మిషన్లు కావలసినవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కాలేజిలో నాలుగు బ్రాంచిలు ఉన్నాయని తెలిపారు.ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్,మెకానికల్,సివిల్ బ్రాంచీలు కలవని తెలిపారు. మరిన్ని వివరాలకు 9063297220, 9505504220 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని శివ సూచించారు.

# అనారోగ్యంతో కశింకోట నెం -2 స్కూల్ హెచ్ఎం మృతి

కశింకోట,జూన్ 17, ప్రభాతవార్త;

మండల కేంద్రమైన కశింకోటలోని నెం - 2 పాఠశాల ప్రధానోపాధ్యాయని ఈరిగల సత్యవతి (50) సోమవారం ఉదయం కశింకోటలోని ఇందిరమ్మ కోలనీలో తన స్వగృహంలో మృతి చెందారు.ఈమే కశింకోటలో గత కొన్నాళ్ళుగా కశింకోట నెం- 2 పాఠశాల ప్రధానోపాధాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈమె గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.సోమవారం ఉదయం మరణించారు. ఈమె భౌతిక కాయాన్ని కశింకోట మండల విద్యాశాఖాధికారులు కె. చిట్టిబాబు,కెఎస్ఎన్ మూర్తి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పల్లా బాబ్జి, పి.గణపతి ఉపాధ్యాయులు, తదితరులు సందర్శించి సంతాపం తెలియజేసారు.

# జనసేనలో మాస్ మహారాజా వంశీకృష్ణ

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

విశాఖ రాజకీయ నాయకులలో అజాతశత్రువు ఎవరైనా ఉన్నారంటే అది వంశీకృష్ణ శ్రీనివాస్ అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. విశాఖలో ఆయన పేరే ఒకబ్రాండ్,యూత్‌లో వైబ్రేషన్స్, దానికి తోడు పవన్‌కళ్యాణ్‌తోడవడంతో అసలు విశాఖ యూత్ ఉత్సాహానికి అవధుల్లేవు..సంబరాలే సంబరాలు. ఇక వంశీకృష్ణ విషయానికొస్తే పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో విశాఖ జనసేన పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత అన్ని వర్గాలను కలుపుకొంటు ముఖ్యంగా యూత్‌ను ప్రోత్సహిస్తు యువరక్తాన్ని ఉరకలెత్తిస్తున్నారు. ఇక వీర మహిళల గురించైతే ఎంత చెప్పినా తక్కువే...నిత్యం వారందరితో మమేకమై ఉత్సాహపరుస్తు ప్రతీ కార్యక్రమంలో భాగస్వాములు చేస్తూ విజయవంతంగా ముందుకు దూసుకుపోతున్నారు. ఈవిషయంలో పార్టీలన్నీ వెనుకబడ్డాయి. అయితే వంశీకృష్ణ పడిన కష్టం. అనుభవం ఎంతో ఉందనే చెప్పాలి.వంశీకృష్ణకు చదువుకునే రోజుల నుంచి మెగాస్టార్ అంటే విపరీతమైన పిచ్చి. అభిమానం కూడా. అందుకే స్వతహాగా వ్యాపారస్తుడైనా సరే తను ఆరాధించే అభిమాన హీరో రాజకీయాల్లోకి రావడంతోపాటు తన పార్టీ తరుపున పోటీచేయమని పిలుపుఅందుకోవడంతో ఇక ఏమీ ఆలోచించకుండా చిరంజీవి మీద ఉన్న అభిమానంతో ప్రజారాజ్యం పార్టీతో రాజకీయ ఆరంగేట్రం చేసారు. ఆరోజుల్లోచిరంజీవి ఎంత చెబితే వంశీకృష్ణ అంత అనేటట్టుగా ఉండేది. అంతనమ్మకం.అదే సమయంలో పవన్‌కళ్యాణ్ యువరాజ్యం పగ్గాలు చేపట్టడంతో యూత్‌లో విపరీతమైన క్రేజ్‌రావడంతో, యూత్‌ను కూడా కలుపుకొని కార్యక్రమాలుచేపట్టి మరింత ఫాలోయింగ్ సంపాదించుకున్నారు వంశీకృష్ణ.అయితే వివిధ కారణాలతో ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనమైన తర్వాత వంశీకృష్ణ కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే విశాఖనగరంలోదాదాపు 6 లక్షల మంది యాదవులుండడం అందులోను రాజకీయాల్లో మాస్ ఫాలోయింగ్ ఉన్న వంశీకృష్ణ యాదవ్‌కు విశాఖ యాదవులలోనే కాకుండా రాష్ట్ర యావులందరితో మంచి సంబంధాలు, అనుబంధాలు కల్గిఉండి యాదవులలో మంచి క్రేజ్ ఉండడంతో అప్పట్లో స్వయాన మాజా ముఖ్యమంత్రి జగన్ వంశీకృష్ణ ఇంటికొచ్చి వైసిపిలోకి ఆహ్వానించడం జరిగింది. వైసిపి బలోపేతం కోసం ఉత్తరాంధ్రా యాదవులలో వంశీకృష్ణ యాదవ్‌కున్న క్రేజ్‌ను వాడుకొని వైసిపి పార్టీ బలోపేతంకోసం విశాఖలో పార్టీ పగ్గాలు అప్పగించగా, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సుమారు 8 సంవత్సరాలు ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులుగా పనిచేసి అన్ని వర్గాల అభిమానాన్ని పొంది వైసిపి పార్టీని అధికారంలోకి వచ్చేదిశగా పనిచేసిన వంశీకి, పార్టీ గెలిచే సమయంలో టిక్కెట్ ఇవ్వకుండా పక్కన పెట్టి అవమానించడం, తర్వాత మేయర్ పదవి అంటూ పోటీచేయించి, గెలిచిన తర్వాత పార్టీగ్రూప్ రాజకీయాలు చేసి మేయర్ ఇవ్వకుండా మోసం చేయడం వంటివి చేయగా, వంశీకి జరిగిన మోసం గ్రహించి అందరివాడైన వంశీ కృష్ణ కోసం విశాఖలో ఉన్న అన్నివర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపి డైరెక్టుగా వైసిపి అధిష్టానాన్నే దుయ్యబట్టిన సంగతి అందరికి తెలిసిన విషయమే.. డబ్బు,ధనంకు ప్రాముఖ్యతనిచ్చి కుట్రలు, కుతంత్రాలతో నిండిపోయిన వైసిపి పార్టీ కుయుక్తులను గ్రహించి, డబ్బే ప్రధానంగా రాజకీయాలుచేసే వైసిపి తనను పూర్తిగా వాడుకుని వదిలేస్తుందని గ్రహించిన వంశీకృష్ణయాదవ్,తనకు రాజకీయ ఓనమాలు నేర్చిన తన అభిమాన హీరో మెగాస్టార్ మెగా ఫ్యామిలీని కలసి, నీతివంతమైన రాజకీయాలకు మారుపేరైన పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరి అన్నివర్గాల ఆదరాభిమానాలతో విశాఖ దక్షిణ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో ఎన్నికై మరోసారి మెగా అభిమానం పొందడం జరిగింది.అయితే ఆంధ్రప్రదేశ్లుఓ కమ్మ, రెడ్డి, కాపులు ఆర్థికంగా బలంగా ఉండి అధికారంకోసం ఒకరిపై మరొకరు పోటీపడుతున్నప్పటికి, ఆంధ్రప్రదేశ్ బిసిలలో జనాభా పరంగా అత్యధికంగాఉన్న యాదవులు ఎటు మొగ్గుచూపితే అటువైపే అధికారం సాధ్యమవుతుందని నిన్నటి వరకు ఎగ్జిట్‌పోల్స్, మరియు తలపండొఇన రాజకీయ మేధావులందరూ ఉదహరించిన సంగతి అందరికి తెలిసిన విషయమే..అధే విధంగా యాదవులందరూ వైసిపిని చీకొట్టి ఎమ్మెల్సీ పదవులుసైతం రాజీనా మాలు చేసి, కూటమికి జైకొట్టిన సంగతి కూడా తెలిసినదే..గత వైసిపి ప్రభుత్వం కూడా రాష్ట్రంలో 12 శాతం ఉన్న యాదవుల ఓటుబ్యాంకున గమనించి మంత్రి పదవులు , విశాఖ మేయర్, విఎంఆర్‌డిఎ చైర్మన్,ఎమ్మెల్సీ విశ్‌లో 22 మంది కార్పొరేటర్లు, కార్పొరేషన్‌చైర్మన్‌లు, డైరెక్టర్ పదవులు యాదవులకు ఎరవేసి యాదవుల ఓటుబ్యాంకుతో రాజకీయాలు చేసింది.అందులో భాగంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తమ పార్టీబలోపేతంకొసం టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా యాదవ సామాజిక వర్గానికి పల్లాశ్రీనివాసరావును నియమించి ముందు వరుసలో ఉన్నారు. అయితే జనసేనకు వచ్చిన మూడు మంత్రిపదవులు ఓసిలకే ఇచ్చారనే అపవాదురాకుండా, జనసేనాని కూడా తన జనసేన పార్టీని బలోపేతం చేసుకోవడంలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణయాదవ్‌కు మంత్రిపదవి ఇచ్చి బిసిలు, యాదవులందరిలో భరోసా కల్పించి తనజనసైన్యంతో బిసిలు, యాదవులను కలుపుకొని, రాబోయే ఎన్నికలకు సర్వసన్నద్ధంగా సిద్ధమవడానికి ప్రణాళికలు వేసుకుంటున్నాడని రాజకీయ మేధావులు విశ్లేషిస్తున్నారు.అలా ఐతేనే జనసేన పార్టీ కూడా బాగా పుంజుకుని సంస్థాగతంగా బాగా నిలదొక్కుకుంటుందని అంటున్నారు.

# ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

హెూంశాఖ విపత్తుల నిర్వహణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత సోమవారం మధ్యాహ్నం విశాఖ సర్క్యూట్ హౌస్‌లో పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విశాఖలో శాంతి భద్రతలు గంజాయి రవాణా, మాదక ద్రవ్యాలు సరఫరా సిబ్బంది పని తీరు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున ,కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ.రవిశంకర్ అదనపు పోలీసు కమిషనర్ ఫకీరప్ప, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**జగన్‌పై ఇంకా ప్రేమ ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేయండి**

రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి జరగాలని సింహాద్రి అప్పన్న స్వామిని కోరుకున్నానని ఏపీ హెూమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. తొలుత ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అనిత మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి వచ్చిన తర్వాత అప్పన్నస్వామిని దర్శించుకోవాలని ఇక్కడికి వచ్చానని తెలిపారు. సింహాచలం దేవస్థానం భూములు ఒక్క గజం కూడా అన్యక్రాంతం కాకుండా చేస్తానన్నారు. పంచగ్రామాల భూ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో కొంతమంది పోలీసు అధికారులు ఆ పార్టీ నేతలకు తొత్తులుగా పనిచేశారని అనిత విమర్శించారు. ఇప్పటికీ వారిలో వైకాపా రక్తం ప్రవహిస్తున్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. జగన్‌పై ఇంకా ప్రేమ ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి ఆ పార్టీ కోసం పనిచేసుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతల విషయంలో ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యంగా మహిళలకు అన్యాయం జరగకుండా చూస్తానని తెలిపారు.

# అరకు ఎమ్మెల్యే మత్స్యలింగంకు ఘన సన్మానం



అరకులోయ, జూన్ 17, ప్రభాతవార్త:

అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు సోమవారం గిరిజన ఉద్యోగుల సంఘం, ఎస్‌టియు, ఎన్‌జిఓ, ఉపాధ్యాయులు, ప్రజా, మహిళా సంఘాలు నాయకులు తదితరులు ఘనంగా సన్మానించారు. అరకు ఎమ్మెల్యేగా రేగం మత్స్య లింగం విజయం సాధించిన తరు వాత పలు సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఇతర సంఘాల నాయకులు కలిసి తమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. దీనిలో బాగంగానే అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఆత్మీయ అభినందన సన్మానసభ జరిగింది. గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ఎం శేషాద్రి నాయుడు, బి. సింహాచలం, కెఎల్ గంగన్న పడాల్, జె ప్రసాద్, ఎస్టీ ఎంప్లాయ్ వర్కింగ్ అధ్యక్షులు ఎం. ప్రసాద్, ఉపాధ్యక్షులు ఆర్. అనిల్ కుమార్, హుకుంపేట ఎంఈఓ చెల్లయ్య, కె.ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, బుల్లయ్య, కె.అప్పలకొండ, ఎస్టీయు నాయకులు జి. వరలక్ష్మి, ఎన్‌జిఓ నాయకులు ఎస్ .సంజీవ్ రాజుతో పాటు పలువురు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంను ఘనంగా సన్మానించారు. కాగా హుకుంపేట మండల కేంద్రంలో చిరు వ్యాపారి ఏర్పాటు చేసుకున్న టీ బైంను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ప్రారంభించి వ్యాపారంలో రాణించాలన్నారు.

# వైసిపి జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మిని కలిసిన ఎంపిపిలు,ఎంపిటిసి,సర్పంచులు

పాడేరు,జూన్17,ప్రభాతవార్త:





పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే, అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని కొయ్యూరు. జికెవీధి, చింతపల్లి మండలాలకు చెందిన ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు,వైసిపి సీనియర్ నాయకులు భాగ్యలక్ష్మిని మర్యాదపూర్వకంగా సోమవారం పాడేరులో కలిసారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మికి పూలబొకెలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.భాగ్యలక్ష్మి వారితో మాట్లాడుతూ ఆయా మండలాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ సమష్టిగా కృషిచేయాలని ఈ సందర్భంగా వైసిపి ప్రజా ప్రతినిధులను భాగ్యలక్ష్మి సూచించారు.

# మూడు నెలల్లో ప్రక్షాళనకు చర్యలు

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం -దిశ పోలీస్ స్టేషన్ల పేర్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మారుస్తాం -ఈవ్ టీజింగ్‌పై ప్రత్యేక దృష్టి -పోలీస్ సేవలను గుర్తిస్తాం.. గౌరవిస్తాం : రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఒక టీచర్‌గా పిల్లల్ని సరిదిద్దిన విధంగానే వ్యవస్థను కూడా సరిదిద్దుతానని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం సాయంత్రం సర్క్యూట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. రాష్ట్రంలో, విశాఖలో హింసకు ప్రధాన కారణం గంజాయి అని అన్నారు. గత ప్రభుత్వ హయంలో విశాఖలో విచ్చలవిడిగా గంజాయి వ్యాపారం, తరలింపు జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని, రాష్ట్ర రాజధాని అని చెప్పి విశాఖను గంజాయి, డ్రగ్స్‌కి రాజధాని తయారు చేశారన్నారు. కర్రీ లీఫ్స్ పేరుతో ఆన్లైన్ ఫ్లాట్ ఫారంలో విక్రయాలు జరపటం విచారకరం అన్నారు. టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారిస్తామనీ, ఈ క్రమంలో చెక్ పోస్టులు పెంచుతున్నామన్నారు. గంజాయిని అరికట్టడం ద్వారా నేరాలను అదుపు చేస్తామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, విధానాల వల్ల 1,230 మంది గంజాయి కేసుల్లో ఇరుక్కున్నారని స్పష్టం చేశారు. గంజాయి కేసుల్లో ఉన్న వారికి రాజకీయ సిఫార్సులు ఇవ్వబోమని అలాగే క్షమించే పరిస్థితి లేదన్నారు. గంజాయి కేసులపై ఒక్క రివ్యూ కూడా పెట్టకపోవడం వెనుక ఉద్దేశాలు ఏమిటో అర్థం కావటం లేదన్నారు. గంజాయిని అరికట్టడంలో జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. డి-అడిక్షన్ కేంద్రాల సంఖ్యను పెంచి, యువతకు, గిరిజనులకు అవరెనేస్ కార్యక్రమాలు పెడతామన్నారు. డ్రోన్లను ఉపయోగించి గంజాయి తోటలను గుర్తించి తుది చర్యలు చేపడతామని అన్నారు. గంజాయి పంట పండించే వారిపై, ప్రోత్సహించే వారిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. గంజాయి నియంత్రణకు, మహిళా రక్షణకు, భూ దోపిడీ నిలుపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకొంటామని అన్నారు. గంజాయి విషయంలో పోలీసులకు సహకరించి సమాచారం అందించిన వారికి ప్రైజ్ మనీ ఇస్తామని ప్రకటించారు. ఒడిషా ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తామని, గంజాయి నియంత్రణకు సహకారాలు అందించాలని హెూం మినిస్టర్‌గా లేఖ రాస్తానని చెప్పారు. మూడు నెలల్లో ప్రక్షాళన చర్యలు చేపట్టి, గం జాయిని అరికడతామన్నారు. విశాఖ నగరంలో 1700 సిసి కెమేరాల్లో సగానికి పైగా పని చేయక పోవటం విడ్డూరమని అన్నారు. ఈవ్ టీజింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామని హెూం మంత్రి చెప్పారు. రాత్రి పూట విశాఖ నగరంలో గుంపులు, గుంపులుగా ఉండే వారిపై దృష్టి సారించి చర్యలు చేపడతామని అన్నారు. దిశ మహిళా పోలీస్ స్టేషన్ల పేర్లను మారుస్తామన్నారు. కేవలం మహిళా పోలీస్ స్టేషన్లగానే ఉంటాయని స్పష్టం చేశారు. పోలీసులకు కనీస వసతులు కల్పించలేదనీ, అకాడమి ఏర్పాటుకు దృష్టి సారించలేదని అన్నారు. పోలీస్ సేవలను గుర్తించి, గౌరవిస్తామని అన్నారు. రాజకీయపరమైన దాడులకు తాము పాల్పడటం లేదనీ, అది కృత్రిమ ప్రచారమని అన్నారు. తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రభుత్వానికి పార్టీకి మధ్య వారధి మీరే

## మీ అంకితభావం చూసి రాష్ట్ర అధ్యక్షునిగా కీలక బాధ్యతలిచ్చాం -సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి -రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుతో సీఎం చంద్రబాబు నాయుడు

గాజువాక, జూన్ 17, ప్రభాతవార్త

ప్రతిపక్షంలో ఉన్నపుడు ఐదేళ్లుగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన పల్లా శ్రీనివాస్‌ను సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు మాట్లాడుతూ నమ్మకంతో అతిపెద్ద బాధ్యత మీకు అప్పగించాం, సమర్ధంగా నిర్వహించాలి. అధికారంలో ఉన్నపుడు ప్రతి కార్యకర్తను దగ్గర చేర్చుకోవాలి ప్రతి ఒక్కరికీ తగు గౌరవం కల్పించాలి ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుంచి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలని అన్నారు. యువతతోనే సమాజంలో మార్పులు సాధ్య మవుతాయి జాతీయ అధ్యక్షునిగా పార్టీ పరంగా ముఖ్యమంత్రిగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటాను నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి ప్రభు త్వానికి మధ్య వారధిగా నిలవాలి. వచ్చే నెల నుండి పార్టీ మెంబర్ షిప్ డ్రైవ్ కూడా పున:ప్రారంభించాలి వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో పని చేసిన కార్యకర్తల్ని నియమించి గౌరవించాలని సూచించారు. అదే సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుడికీ తగిన గుర్తింపు ఇవ్వాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు సూచించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. నాకంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారని నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి క్షణం కార్యకర్త నుంచి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలి కొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులు స్తబ్దుగా ఉన్నారని, వారందరినీ యాక్టి వేట్ చేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉందని అన్నారు. పార్టీ కార్యాలయంలో మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయ బోతున్నామని, తద్వారా ప్రతి మంత్రి కూడా నెలలో ఒక రోజు కనీసం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండ బోతున్నారని తెలిపారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు నాయ కుడికి సముచిత న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు పార్టీ అధినాయకత్వం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏం కావాలన్నా అందించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని నారా లోకేశ్ తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం అనునిత్యం కష్ట బడతానని సీనియర్ల సలహాలతో పార్టీకి యువరక్తం ఎక్కించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పల్లా శ్రీనివాస్ అన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా చొరవ తీసుకుంటాన న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. కష్టబడిన ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# రాజకీయ మైత్రికి ఆదర్శం ఎన్డీయే కూటమి

## భీమిలి మెజారిటీ రీ సౌండ్ పక్క రాష్ట్రాల్లోనూ మారు మోగుతోంది : విజయోత్సవ సభలలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

ఎన్నికల్లో 93శాతం స్ట్రైకింగ్ రేట్‌తో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాజకీయ మైత్రికి ఆదర్శంగా నిలిచిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండలం పెద్దిపాలెం, శొంట్యాం గ్రామాల్లో సోమవారం జరిగిన విజయోత్సవ సభల్లో ఆయన మాట్లాడుతూ పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాల్లోనూ గెలిచి జనసేన రికార్డు సృష్టించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా రీ సౌండ్ ఇచ్చే మెజారిటీ అడిగితే పక్క రాష్ట్రాల్లో కూడా మారు మోగే స్థాయిలో 92,401 ఓట్ల అసాధారణ మెజారిటీ ఇచ్చారన్నారు. 2014లో భీమిలిలో తనకు వచ్చిన రికార్డు మెజారిటీని మళ్లీ తానే అధిగమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పేదవాడికి సెంటు భూమి ఇవ్వడానికి అనేక ఆంక్షలు పెట్టిన జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్‌లో బాత్రూం సైజు ఆ పేదవాడి ఇంటి విస్తీర్ణం కంటే పెద్దదని పేర్కొన్నారు. రుషికొండ ప్యాలెస్ కోసం వైసీపీ ప్రభుత్వం చేసిన వందల కోట్ల రూపాయల దుబారా గురించి ఎన్నికల ముందే బహిర్గతమయ్యుంటే ఆ పార్టీకి ఇప్పుడొచ్చిన 11 సీట్లు కూడా వచ్చి ఉండేవి కాదన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని అయిదేళ్లు గడిపిన జగన్మోహన్ రెడ్డి ఆఖరి మూడు నెలల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మోసం చేయడమేనని విమర్శించారు. కూటమి అధికారంలోకి రాగానే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, చంద్రబాబునాయుడు తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారని గంటా ప్రశంసించారు. రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులను చేసిన ల్యాండ్ టైట లింగ్ యాక్టును రద్దు చేశారని ఆయన అన్నారు. పేదవాడికి అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించారని, పెంచిన పెన్షన్‌ను ఏప్రిల్ నుంచి అమలు చేశారని చెప్పారు. భీమిలి ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా తాను లక్ష్మణ రేఖలా ఉంటానని వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ భీమిలి ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, బీజేపీ ఇన్‌చార్జి రామా నాయుడు, జి.సుభాష్ చంద్రబోస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాజకోట రహస్యం ఎన్నికలకు ముందే వెల్లడై ఉంటే మీకు 11 సీట్లు కూడా వచ్చేవి కావు

## వేదికగా వైసీపీకి గంటా చురకలు

విశాఖపట్నం, జూన్17, ప్రభాతవార్త

రుషికొండ భవన నిర్మాణంపై ఎందుకీ కుప్పిగంతులు, దాగుడుమూతలు? మొదట టూరిజం ప్రాజెక్ట్ వైసీపీ గంటా అన్నారు. తర్వాత ఫైవ్ స్టార్ హెూటల్ అన్నారు. ఆ పైన సీఎం క్యాంప్ ఆఫీస్ అన్నారు. ప్రభుత్వ నిర్మాణమైనా, ప్రైవేట్ నిర్మాణమైనా ప్లాన్ వివరాలను ఆ కట్టడం దగ్గర ప్రదర్శిస్తారని సెక్యూరిటీ కారణాల వల్ల అలా చేయలేదని మీరు సమర్ధించు కోవడం చాలా విడ్డూరంగా ఉందని రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, గవర్నర్ బస చేయడానికి ఐ.ఎన్.ఎస్. డేగ, నేవల్ గెస్ట్ హౌస్ వంటి నిర్దిష్ట విడిది ప్రాంతాలు ఉన్నాయని వి.వి.ఐ.పి.లు ఉండే భవనాలు కావడం వల్ల రుషికొండ మీద ఏం కడుతున్నామో చెప్పలేక పోయామని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనడం హాస్యాస్పదమన్నారు. సరైన అనుమతులు లేవని ప్రభుత్వమే నిర్మించిన ప్రజా వేదికను నిర్దాక్షణ్యంగా కూల్చివేశారు మీరు అన్నారు. మరి గ్రీన్ ట్రిబ్యునల్ మొదలు అనేక అభ్యంతరాలున్న రుషికొండ భవనాన్ని ఏం చెయ్యాలి? రుషికొండ రాజకోట రహస్యం ఎన్నికలకు ముందే బహిర్గతమై ఉంటే మీ పార్టీకి ఈ 11 సీట్లు కూడా వచ్చి ఉండేవి కాదన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

విశాఖపట్నం,జూన్17 ప్రభాతవార్త

బక్రీద్ పర్వదిన వేడుకలను సోమవారం ముస్లీం సోదరులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. నగరంలో వన్‌టౌన్ ఏరియాలతో పాటు అన్ని ప్రాంతాలలో ఉన్న ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో ఈద్గా,దర్గాల వద్ద సందడి నెలకొంది. ముస్లింలు ప్రార్ధనలు చేసే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. బక్రీద్ పండుగను ఈద్-ఉల్-ఆదా అని కూడా అంటారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకుంటారు. ముస్లీం సోదరుల జీవితంలో అల్లాహె మీకు ఆనందం ,శాంతి, సంపదలను ఇవ్వాలని కోరుకుంటున్నారు.




సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ను సోమవారం మంగళగిరిలో మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ నేత ప్రకృతి మురళి ( గాజువాక, ప్రభాతవార్త )

## పోర్టు పనితీరు, సేవలు భేష్

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త



అద్భుత పని తీరు ఫలితాలను కనపరిచిన విశాఖ పోర్టు పనితీరును అభినందించిన బీజేపీ సీనియర్ నేత జీవీఎల్ ఇటీవల కాలంలో భారీ స్థాయిలో పనితీరు మెరుగుదల కనపరచిన విశాఖ పోర్ట్ అధారిటీ (వీపీఎ) ప్రపంచ ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. 2023 సంవత్సరానికి తాజా గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో విశాఖపట్నం పోర్టు ఆధారిటీ (విపిఎ) 62.29 ఇండెక్స్ పాయింట్లతో 20వ స్థానాన్ని కంటైనర్ పోర్ట్ పనితీరు సూచికలో 19వ స్థానాన్ని మొందడం పోర్టు యొక్క అద్భుతమైన పనితీరుకు నిదర్శనం ఒక సంవత్సరంలోనే 102 స్థానాలు ఎగబాకి ప్రస్తుత స్థానానికి చేరుకోవడం నౌకాశ్రాయం గణనీయమై న పురోగతి, అభివృద్ధిని స్పష్టంగా తెలియజేస్తుంది అని కేంద్ర నౌకాశ్రయాలు షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వశాఖ తన ఎక్స్‌పోస్ట్ పేర్కొనడం జరిగింది. సముద్ర వ్యాపారంలో ఒక ముఖ్యమైన ప్రమాణంగా భావించే సూచిక అయిన నైకలు రేవులో ఉండే కాలాన్ని బట్టి ప్రపంచ వ్యాప్తంగా కంటైనర్ నౌకాశ్రయాల సామర్థ్యాన్ని కంటైనర్ పోర్టు పనితీరు సూచిక కొలుస్తుంది. దేశంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న 12ప్రధాన ఓడరేవుల్లో ఒకటైన విశాఖ పోర్టు ఆధారిటీ అత్యుత్తమ పనితీరును గుర్తించడం విశాఖకు గర్వకారణమనీ కీలకమైన పనితీరు ద్వారా గ్లోబల్ డాక్టర ఎం అంగముత్తుకు తక్కువ కాలంలోనే ఇంతటి అద్భుతమైన పనితీరు కనబరిచిన పోర్టు అధికారులం దరికీ హృదయ పూర్వక అభినందనులు అని బీజేపీ సీనియర్ నేత రాజ్యసభ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు. అంతకుముందు విశాఖ పోర్టు అధారిటీ (విపిఎ) 2024 మేలో 221 నౌకల నుంచి 85.82 లక్షల మెట్రిక్ టన్నుల సరుకును నమోదు చేయగా ఈఏడాది మార్చిలోనే మునుపటి గరిష్ట పరిమాణం 76.23లక్షల మెట్రిక్ టన్నులను అధిగమించడం జరిగిందని 2023 నుంచి విశాఖ పోర్టు పనితీరు ట్రాఫిక్ పరిమాణాల్లో స్థిరమైన మెరుగుదల కనిపించిందని ఇది పోర్టు, విశాఖ భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని జీవీఎల్ నరసింహారావు అన్నారు.

## కృష్ణ కాలేజీలో మెగా జాబ్ డ్రైవ్




విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విశాఖపట్నం నందు జవహర్ నాలెడ్జ్ సెంటర్, మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిఒచిన మోగా జాబ్ డ్రైవ్ నందు వివిధ కాలేజీలకు చెందిన 1230మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు అటెండ్ అవ్వగా 364మంది వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్‌ను పొందారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు తెలియజేశారు. ఈకార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన జవహర్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావును మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ రాజు ను ప్రత్యేకంగా అభిందించారు. ఇలాంటిఇ జాబ్ డ్రైవ్‌లు మరన్ని నిర్వహించి విద్యార్థులకు సరైనటువంటి ఉపాధి అవకాశాలు కల్పించడంలో తమ వంతు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ సూచించారు. ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు మరిన్ని నిర్వహించి విద్యార్థులకు సరైనటువంటి ఉపాధి అవకాశాలు కల్పించడంలో తమ వంతు ఉపాధి అవకాశాలు కల్పించడంలో తమ వంతు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ సూచించారు. ఈ మెగా జాబ్ డ్రైవ్ ఇంత సక్సెస్ అయినందుకు కళాశాల ప్రిన్సిపల్ హార్షాన్ని వ్యక్తం చేశారు.

## బీసీ మంత్రులను ఘనంగా సత్కారించిన కంచర్ల

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త



కేంద్రమంత్రి కింజారావు రామానాయుడు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడులు పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సోమవారం విశాఖకు విచ్చేసిన సందర్భంగా వారికి ఉపకార్ అచ్చెన్నాయుడులు పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సోమవారం విశాఖకు విచ్చేసిన సందర్భంగా వారికి ఉపకార్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సినీ నిర్మాత ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ ఎండీ ప్రముఖ రియాల్టర్ డాక్టర్ కంచర్ల అచ్చుతరావు ఆధ్వర్యంలోఘన స్వాగతం పలికారు. దీనిలో భాగంగా నగరంలోని హనుమంతువాక జంక్షన్ వద్ద భారీగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో భారీ గజమాలలుతో మంత్రులను సత్కరించారు. ఈసందర్భంగా అచ్చుతరావు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి సంబంధించిన ఇద్దరు వ్యక్తులకు కేంద్ర రాష్ట్ర మంత్రి పదవులు ఇవ్వడం చాలా అభినందనీయమని టీడీపీ ప్రభుత్వ హాయంలోనే బీసీలకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడుతో పాటు నరేంద్రమోదీ ప్రత్యేక అబినందనలు తెలిపారు. ఉత్తరాంధ్రలో చాలా కాలంగా ఉన్న పలు పెండింగ్ ప్రాజెక్టులు పనులు వేగవంతం చేయాలని కోరారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో కూడా బీసీలకు తగిన ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు

### మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ



విశాఖపట్నం జూన్ 17, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన టీడీపీ జనసేన బీజేపీ నాయకుల సేవలు మరువలేనివని టీడీపీ నాయకులు దాడి సత్యనారాయణ అన్నారు. నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తెలుగు నాడ రజక ఫెడరేషన్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చీపురపల్లి వెంకట సత్యస్వరూప్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ డిప్యూటీ మేయర్ టీడీపీ నేత దాడి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం జనసేన మహిళా నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ పాటు పలువురిని ఘనంగా సత్కరించారు. అనంతరం టీడీపీ నాయకులు దాడి సత్యనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తసీఉకుంటామని ఇప్పటికే సీఎంచంద్రబాబు ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం హాయంలో విశాఖ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమ ంలో రాష్ట్ర బీసీ నేత టీడీపీ సీనియర్ పెబ్బలి డాక్టర్ రవికుమార్, మాజీ రజక కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ టీడీపీ నాయకురాలు హేమ వసంత్ దర్శా, భాస్కర్ నరగపు రమణ, ఎల్లంకి కృష్ణ రాజాబాబు కురువడ సాగర్ ఇతర ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలా షులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయం ప్రదం చేశారు.



## హోం మంత్రి వంగలపూడి అనితను కలిసిన బుడుమూరి

ఆరిలోవ, జూన్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రిగా నియమితులైన వంగలపూడి అనితను సోమవారం గవర్నమెంట్ సర్క్యూట్ హౌస్‌లో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులు బుడుమూరి గోవింద్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛాం అందజేసి అభినందనలు తెలియజేశారు. గోవింద్‌తో పాటు ప్రధాన కార్యదర్శి జాన్, మీడియా కో-ఆర్డినేటర్ చిన్ని, అప్పా రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు గుర్తింపునిచ్చిన ఘనత టీడీపీదే

### కేంద్ర ,రాష్ట్ర మంత్రులకు జాతీయ బీసీ సంఘం ఘన స్వాగతం

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ కింజారపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులు కేంద్ర రాష్ట్రమంత్రులుగా పదవి బాధ్యతలు చేపట్టాక మొట్టమొదటిసారిగా విశాఖ జిల్లా సంఘం అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి సమక్షంలో ఆయా నేతలకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగానే నగరంలోని ఆయా నేతలకు స్వాగతం పలికి ఇరువురు మంత్రులనున ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన బీసీ నేత రామ్మోహన్‌నాయుడుకి కేంద్ర మంత్రి అప్పగించడం చాలా అభినందనీయ మన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హాయంలోని చంద్రబాబు నాయుడు భోగాపురానికి శంకుస్థాపన చేశారని తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం చేయాలని ఆయన అకాంక్షించారు. అలాగే ఏపీలో రాష్ట్ర వ్యావసాయ శాఖ మంత్రిగా అచ్చెన్నాయుడికి ఇవ్వడం పట్ల ఏపీ పురోగతికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చిన ఘనత ప్రధాని మోడీ సీఎం చంద్రబాబులకు దక్కుతుందన్నారు. అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజీరావు, విశాఖ జిల్లా యువజన అధ్యక్షుడు ఉద్దండరావు, వెంకటగిరి పలువురు బీసీ సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేత్రపరంగా శ్రీవిశ్వేశ్వరస్వామి కల్యాణం

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సాయంత్రం శ్రీ విశ్వేశ్వరస్వామి శ్రీ బాలత్రిపుర సుందరి అమ్మవార్ల కళ్యాణం నేత్ర పర్వంగా జరిగింది వేదమంత్రాలు మంగళవాయిద్యాల మధ్య కళ్యాణ వేడుకలు చూ డముచ్చటగా జరిగాయి. ఈనేపథ్యంలో ఆలయ ఎను సర్వాంగసుందరంగా అలంకరించారు శ్రీ స్వా మి వారి కళ్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు ఆలయ మేనేజర్ ఆడపా దేవుళ్ల తెలిపారు ఈనెల 18, 19, 20 తేదీల్లో హోమాలు తగ్గు తాయిని 21న సాయంత్రం 5గంటలకు నాగవల్లి శేష హోమం 22న హోమాలు 23రాత్రి 8.30 గంటలకు అన్నసమారాధన ఉంటుందన్నారు. కళ్యాణోత్స వాల్లో లలిత విష్ణు సహస్రనామ పారాయణం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ ఉత్స వాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దేవుళ్ల కోరారు.

## పల్లా శ్రీనుకు ఘన స్వాగతం పలికిన తూర్పు టీడీపీ శ్రేణులు



ఆరిలోవ, జూన్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకొని సోమవారం విశాఖ విమానాశ్రాయా నికి వస్తున్న పల్లా శ్రీనివాస్‌కు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసి రావు ఆధ్వర్యంలో తూర్పు నాయ కులు ఘనస్వాగతం తెలియజేసేం దుకు 12వ వార్డు తోటగరువు పార్టీ కార్యలయం నుండి బైకులపై ర్యాలీగా అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో బుడుమూరి గోవింద్, గాడి సత్యం,ఒమ్మి పోలరావు, ఒమ్మి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.




## టీడీపీ లీగల్ సెల్‌కు సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అనేక పోరాటాలు చేయాల్సి వచ్చిందని ఈ పోరాటంలో పార్టీ లీగల్ సెల్ చేసిన కృషి ప్రశంసనీయమని టీడీపీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు అన్నారు. ప్రభుత్వమే దారుణాలకు పాల్పడడం రౌడీయిజం చేయడం అనేది వైసీపీ హాయంలోనే చూశామన్నారు. ఉండవల్లి నివాసంలో టీడీపీ లీగల్ సెల్ సభ్యులతో చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు. నాలుగసారి సీఎం అయిన చంద్రబాబు నాయుడుకు లీగల్ సెల్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5ఏళ్లలో వైసీపీ ఆరాచకాలను ఎదుర్కొన్న కార్యకర్తలపై కేసులు పెట్టి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. ఆ అక్రమ కేసులపై టీడీపీ లీగల్ సెల్ బ్రాహ్మాండంగా పని చేసింది పగలు రాత్రి అనే తేడా లేకుండా అన్ని వేళలా లీగల్ సెల్ తరుపున కార్యకర్తలకు అండగా ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా పార్టీతో ఉండేది కార్యకర్తలే తప్ప అధికారులు కాదు. వారిని కాపాడుకోవాల్సిన అపసరం ఉంది. అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.

## కేజీహెచ్ విభాగాధిపతుల పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్

### పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచన

విశాఖపట్నం,జూన్17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో అత్యధిక మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విభాగాధిపతులు, వైద్యులు కృషి చేయాలని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున తో కలిసి కేజీహెచ్ విభాగాధిపతులు,వైద్యులతో పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ కెజిహెచ్ కు వచ్చే రోగులు చాలా నిరుపేదలని అత్యవసర సమయాలలో సాధ్యమైనంతగా మంచి వైద్యం అందించి వారికి సహాయం చేయాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సంతృప్తి స్థాయిలో వైద్యసేవలు అందించి సహకారించాలని కోరారు. ప్రతి వైద్యుడు ఆసుపత్రికి వచ్చే రోగులను జాగ్రత్తగా పరిశీలించి మంచి వైద్యం ఆందించాలని అన్నారు. వైద్యులు కలిసికట్టుగా పనిచేసే ఆసుపత్రికి మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ కేజీహెచ్‌లో సిఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. ఇంకను వివిధ దశలలో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. వైద్యులందరూ సమయపాలన పాటిస్తూ పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సమవేశంలో కేజిహెచ్ సూపరింటెండెంట్ డా.శివానందం,ఎ.ఎంపి ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు. ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ బి.ఎ.నాయుడు వైద్యాధికారులు, ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి ఆలయ 39వ వార్షికోత్సవం



జగదాంబ, జూన్ 17, ప్రభాతవార్త

పెందుర్తిలోని పాత ప్రభుత్వాసుపత్రి వద్దనున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయ 39వ వార్సి కోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11.30 గంటల తర్వాత నుంచి మహాఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్స వాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. వార్షికోత్స వం నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయధర్మకర్త బుద్ధశివాజీ ఆధ్వర యంలో భారీ ఎత్తున అన్నసంతర్పణ నిర్వహించారు. పెందుర్తి, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, గణబాబు, ఆలయ ధర్మకర్త బుద్ధశివాజీ దితరులు పూజలు నిర్వహించారు.కార్యక్రమంలెఓ విశ్వేశ్వరరావు, వేగి సత్యనారాయణ, బుద్ద ఓవశివపాల్..పాల్గొన్నారు. సుమారు పది వేలమందికి అన్నసంతర్పణ చేసినటు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలన్నీ కూటమి ప్రభుత్వంనెరవేరుస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు చెప్పారు. ఆయన సోవారం మండలంలోనిపెద్విపాలెం, శొంత్యాం గ్రామాల్లో జరిగిన విజయోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం మెగా డిఎస్సీని నిర్వహిస్తామని ఎన్నికల్లో వాగ్ధానం చేసామని సిఎం చంద్రబాబునాయుడు దానిపై సంతకం చేసి కూటమి తరుపున ఇచ్చిన హామీని నిలబెట్టారన్నారు.అలాగే సామాజిక ఫింఛనున్న నాలుగువేల రూపాయలకు పెంచడంతోపాటు మూడు నెలలకు సంబంధించి మరో రూ.3 వేలు రూపాయలు చొప్పున పింఛన్ మొత్తంతో కలిపి జూలై 1న అందించడానికిఅన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు.అలాగే రైతులకు తీవ్ర నష్టం కలిగించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేయడానికి సిఎంచంద్రబాబునాయుడు మరో సంతకం చేసారన్నారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం రద్దు కల్పిస్తుందన్నారు. గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను క్రోడీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోనున్నట్టు గంటాశ్రీనివాసరావు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కాల విజయబాబు, కోరాడ రాజబాబుతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న కూనవరం బాలిక జోత్ససాయి

### నృత్య కళాకారుల ప్రశంసల వెల్లువ



కూనవరం, జూన్ 17, ప్రభాతవార్త

భారతీయ నృత్యాలలో ఆంధ్రుల సాంప్రదాయ కూచిపూడి నృత్యం ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రసిద్ధి చెందిన ఈ ప్రాచీన కళకు అల్లూరి జిల్లా మండల కేంద్రమైన కూనవరంకు చెందిన బాలిక జోత్స సాయి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రదర్శనలు ఇస్తూ అందరి మన్ననలు పొందుతోంది. ఇక ఆ వివరాల్లోకి వెళితే.. జోత్స సాయి ఇప్పుడున్న ఆధునిక నృత్యాలకు భిన్నంగా కూచిపూడి నృత్యా న్ని ఎంచుకుని తెలంగాణాలోని పాల్వంచరలో నున్న అమ్మమ్మ ఇంటి వద్ద వరలక్ష్మి గురువు వద్ద శిక్షణ పొందడం జరిగింది. ఇటు చదువు తూనే అటు సంప్రదాయ నృత్యమైన కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతూ అనేక మెళుకువలను నేర్చుకోవడం జరిగింది. తన గురువు సైతం అబ్బుర పడేలా నాట్య విన్యా సాన్ని చేస్తుండ టంతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో అనేక ప్రదర్శనలు ఇస్తూ అనేకమంది నృత్య కళాకా రుల నుండి అవార్డులు, ప్రశంసలు అందుకోవడం జరిగింది. హైదరాబాద్ లాంటి పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొని అందరి మన్ననలను పొందడంతో పాటు మెడల్స్‌ను ప్రసంశా ప త్రాన్ని పొందడం విశేషం. ప్రస్తుతం మరుగున పడుతున్న ఈ ప్రాచీన కూచిపూడి నృత్యాన్ని నేర్చుకుని ప్రదర్శనలు ఇస్తూ నృత్య కళాకారుల మన్న నలు పొందటాన్ని అభినందించవచ్చు. తన కృషికి తన తల్లి తండ్రులతో పాటు గురువు వరలక్ష్మి, అమ్మమ్మ అనసూయల సహకారంతోనే తాను రాణిస్తున్నట్లుల బాలిక గంజి జోత్స సాయి చెబుతుంది. ఈ బాలిక ఈ ప్రాచీన నృత్యాలలో మరింత అభివృద్ధి సాధించి దేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇవ్వాలని ఆశీద్దాం.


























వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GOPISETTI BHARATHI SUNITHA W/O ETLA KRISHNA SATISH R/O 2-219, (OLD 17-127/A), MATTA VARI STREET, DOWLAISWARAM, EAST GODAVARI, changing my name from GOPISETTI BHARATHI SUNITHA to ETLA SUNEETHA W/O ETLA KRISHNA SATISH henceforth being called as ETLA SUNEETHA for all purposes. (Ro.No.11540)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## గంజాయితో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు అరెస్టు

రామభద్రపురం, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలోని గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద ఇద్దరు వ్యక్తులు గంజాయి లావాదేవీలు జరుపుతుండగా అదే సమయంలో పోలీసులు అక్కడకు చేరుకోగా ఆ ఇద్దరు వ్యక్తులు పరిపోయారు. దీంతో ఎస్.ఐ జ్ఞాన ప్రకాష్ తన సిబ్బందితో వారిని పట్టుకున్నారు. ఎందుకు పోలీసులు చూసి పారిపోతున్నారని ఆరా తీయగా అసలు విషయం బయటకు వచ్చింది. కృష్ణాజిల్లా నాగాయలంక గ్రామానికి చెందిన పెనుమల కిశోర్, విజయవాడ సిటీ రామవరప్పడు గ్రామానికి చెందిన చీపురుపల్లి ప్రేమ్‌కుమార్ వీరిని సోదా చేయగా వారి వద్ద నుంచి 1.2 కేజీల గంజాయి లభించింది. దీని విలువ సుమారు మూడు వేలుగా తెలిపారు. దీనిని వారు ఒడిశా రాష్ట్రం కోరాపుట్ పరిసర ప్రాంతాలలో కొనుగోలు చేసి విజయవాడ వెళుతుండగా పోలీసులకు దొరికి పోయారు. వీరిద్దరిని పోలీస్‌స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ జ్ఞాన ప్రకాష్ తెలిపారు.

## శంబలనగరిలో ఘనంగా గాయత్రీ మాత జయంతి ఉత్సవాలు

శృంగవరపుకోట, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలోని రాజీపేట ఆశ్రమంలో శంబలనగరిలో శ్రీగాయత్రి మాత జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమం అమ్మతో అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆశ్రమంలో శ్రీతపస్వీ చారిటబుల్ ట్రస్టు యూనివర్సిటీ వెల్ఫేర్ శ్రీ సత్యసాయి దివ్యామృతం సంయుక్తంగా ఉచిత క్యాన్సర్ జనరల్ చెక్ వైద్య శిబిం ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలు ఆశ్రమ ప్రతినిధి కోగంటి సదాశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక జయంతి ఉత్సవాల్లో పలు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించారు. మొత్తం మీద గాయత్రి మాత అమ్మవారికి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

## ప్రతి రైతుకు విత్తనాన్ని అందిస్తాం...

### ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - రాయితీ విత్తన పంపిణీని ప్రారంభించిన మంత్రి

గజపతినగరం జూన్ 17, ప్రభాతవార్త



ప్రతిరైతుకు విత్తనాలను అందేలా చేస్తామని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రైతులకు రాయితీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గజపతినగరం మార్కెట్ యార్డులో ఆయన సోమవారం ప్రారంభించారు. నియోజక వర్గానికి చెందిన పలువురు రైతులకు 1121 రకం వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు విత్తనాల కోసం ఎటువంటి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులందరికీ విత్తనాలను అందిస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులకు సైతం విత్తనాలను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. జిల్లా అవసరాలకు సరిపడే విధంగా విత్తనాలను సమకూర్చాలని వ్యవసాయ శాఖకు సూచించారు. ఎరువులు, యూరియా కూడా పంపిణీకి సిద్దంగా ఉందని, అవసరమైన వారు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రైతుకు మంచి జరగాలని, పండించిన పంటకు తగిన ఆదాయం రావాలని ఆకాంక్షించారు. వర్షాలు కురుస్తున్నాయని, వాతావరణం వ్యవసాయానికి అనుకూలంగా మారిం దని చెప్పారు. తాను మంత్రిగా పాల్గొన్న తొలి కార్యక్రమం రైతులకు మేలు చేసే కార్యక్రమం కావడం పట్ల మంత్రి సంతోషాని న్ని వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు మాట్లాడుతూ జిల్లాలో పంటల పరిస్థితిని వివరించారు. గత ఏడాది సుమారు 40 వేల క్వింటాళ్ల విత్తనాలను రాయితీపై అందజేశామని తెలిపారు. ఈ ఏడాది 46 వేల క్వింటాళ్ల అవసరమని గుర్తించామని, దీనిలో 32 వేల క్వింటాల్లు రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీకి సిద్దంగా ఉంచామని, ఇప్పటికే సుమారు 7వేల క్వింటాళ్ల పంపిణీ జరిగిందని తెలిపారు. అదే విధంగా సుమారు 23 క్వింటాళ్ల ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని రామారావు వివరించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఎడిఎ కె.మహారాజన్, బొబ్బిలి ఆర్‌డిఓ ఎ.సాయిశ్రీ, విజయనగరం ఎడిఎ నాగభూషణం, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

## రక్తదాన, వైద్య శిబిరాలు విజయవంతం...

గజపతినగరం, జూన్ 17, ప్రభాతవార్త



యువత ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్పూర్తిదాయకమని ప్రపంచ మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ చింతా శారద అన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాల వద్ద జరిగిన స్వచ్ఛంద రక్తదాన, ఉచిత వైద్య శిబిరాల్లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సహాయ్ స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాల్లో 25 మంది నుంచి విజయనగరం ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు రక్తసేకరణ చేశారు. అదే విధంగా ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ జె.సుధా 120 మంది రోగులను పరీక్షించగా ప్రముఖ పీడియాట్రిషియన్ డాక్టర బిఎస్ఎస్ శ్రీనివాస్ 80 మంది రోగులకు పరీక్షలను నిర్వహించారు. అవసరమైన రోగులకు మందులను సహాయ్ స్పూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతా శారద మాట్లాడుతూ సహాయ్ స్పూర్తి వారు అన్ని రంగాల్లో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఉచిత వైద్యం, ఉచిత వైద్యం, ఉచిత నేత్ర, రక్తదాన శిబిరాలు నిర వ్వహించడం అభినందనీయమని అన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, సాయి రేవంత్ మాట్లాడుతూ ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అని మనం ఐదు నిముషాలు కేటాయించి చేసిన రక్తదానం వేరొకరికి జీవిత కాలం అని వారు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు బెహరా రమ్య, సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్, అమ్మ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు డి.సురేష్, అబ్దుల్ కలాం సేవా సంఘం అధ్యక్షుడు పైడిపునాయుడు, సమాజ సేవకులు డివిఆర్ ప్రసాద్, ఆరిశెట్టి భాస్కర్, సభ్యులు ఉదయ్, రామునాయుడు, అశిక్, వెంకటరమణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ వ్యవస్థను రద్దు చేయాలి...

చీపురుపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేసి మూడంచెల పథకాన్ని అమలులోకి తీసుకురావాలని మాజీ విప్ గద్దెబాబూరావు అన్నారు. సోమవారం చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పరిపాలన చేపడుతున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేసి మూడు అంచల పథకాన్ని అమలులోకి తీసుకురావడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కల్యాణ్ వలన జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం మూడంచల విధానం ద్వారా సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు అంచల విధానం ద్వారా పాలకులకు పదవులు తప్ప ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. నేరుగా మూడంచల విధానంలో ప్రజలచే ఎన్నుకోబడిన పాలకులు పరిపాలన సాగించడం వల్ల ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం అమలు చేసిన చెత్త పన్నుని తక్షణమే ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేయడం ద్వారా ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రచార కన్వీనర్ కోట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

చీపురుపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పాలనలో ముస్లింల సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీపురుపల్లి ఎమ్మెల్యే తనయుడు కిమిడి మల్లిక్‌నాయుడు అన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా స్థానిక మసీదులో ముస్లిం సోదరులు కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలు విడిచిపెట్టి ప్రతి ఒక్కరికి త్యాగం వ్యాపించడం బక్రీద్ పండుగ సారంశమన్నారు. ఈ కార్య క్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, తెలుగుదేశం నాయకులు రఘుపతి నారాయణరావు, గడి సన్యాసప్పలనాయుడు, మహిళా నాయకులు అర్తి సాహు, జనసేన నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, చలపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ పరిశ్రమను వెంటనే తెరిపించి ఆదుకోండి..

కొత్తవలస, జూన్ 17, ప్రభాతవార్త



మూతపడిన జిందాల్ పరిశ్రమను వెంటనే తెరిపించి కార్మికుని ఆదుకోవాలని రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసకు జిందాల్ కంపెనీ కార్మికులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి నివాసానికి విచ్చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు జిందాల్ కర్మాగారం కార్మికులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత 35 ఏళ్ళుగా కార్మికులు జిందాల్ కంపెనీని నమ్ముకుని ఉన్నాయని పదవీ విరమణ సంవత్సరాలలో మేము ఎక్కడికి వెళ్లాలని తెలిపారు. కార్మిక మంత్రి ప్రభుత్వ అధికారులు కలుగుజేసుకుని జిందాల్ కర్మాగారంను వెంటనే తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, యూనియన్ నాయకులు పి.అప్పలరాజు, ఎస్.చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు పూర్తి మద్దతు

రామభద్రపురం, జూన్ 17, ప్రభాతవార్త



రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వానికి సర్పంచ్‌లు మద్దతు పూర్తిగా ఉంటుందని జిల్లా సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు మజ్జి రాంబాబు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిరీ ర్యం అయిందని గ్రామ పంచాయతీలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేక పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో అనుభవజ్ఞులైన ముఖ్య మంత్రి రాష్ట్రానికి కావడం ఎంతో అవసరమన్నారు చంద్రబాబు సార్థ్యంలో కొత్త పుంతలు తొక్కి అభివృద్ధి సంక్షేమ పథకాలు సక్రమంగా జరుగు తాయన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పంచాయతీశాఖ అప్పగించడం ఎంతో ముదావహమని అన్నారు. అలాగే అటవీ పర్యావరణ కాలుష్యం పరిరక్షణకు శక్తివంచలేకుండా కృషి చేసి గ్రామ పంచాయతీలకు కాలుష్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## ఈసారైనా ఐటిఐ పరీక్షా కేంద్రం జిల్లాలో ఏర్పాటు జరిగేనా...

పార్వతీపురం, జూన్ 17, ప్రభాతవార్త




పార్వతీపురం మన్యం జిల్లా నూతనంగా ఏర్పడిన తరువాత శాఖపరమైన ఆఫీసులు అన్ని జిల్లా కేంద్రంలో కొలువు దీరాయన్నమాట వాస్తవమే అయినా పాలనాపరంగా పూర్తి అధిపత్యంతో పని చేయడం లేదని జిల్లా కేంద్రవాసుల అభిప్రాయ పడుతున్నారు. వివరాల్లోకి వెళితే... సాంకేతి విద్య అవకాశాలు అమలులో అధికారులు సంతృప్తి కర నిర్ణయం చేయడం లేదనడానికి ఐటిఐ విద్యార్థుల కష్టాలే ప్రత్యక్ష సాక్ష్యంగా కనిపిస్తున్నాయని అటు తల్లిదండ్రులు అటు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. మన్యం జిల్లా పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పరంగా భద్రగిరి, సీతంపేట, సాలూరులలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజీలు, పార్వతీపురం (జ్యోతి, భ్రమరాంబ) సీతానగరం తెర్లి ప్రైవేటు అయితే కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1800 నుంచి రెండు వేలు వరకు సాంకేతిక శిక్షణ పొందుతున్నారు. వీరందరికీ ప్రయోగ పరీక్షలు తమ కళాశాలలో జరుగుతున్నప్పటికీ సంవత్సరాంతపు పరీక్షలు మాత్రం జిల్లాలో ఎక్కడ జరగకుండా పొరుగు జిల్లాల్లో చేపట్టడం విద్యార్థుల కష్టాలకు కారణమవుతుంది. గత ఏడాది ఇది విషయమే విద్యార్థి సంఘాలు విద్యార్థులు అధికారులు దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ సమయం మించి పోవడంతో చేసిందేమీ లేక అధికారులు చేతులెత్తేశారు. అయితే ప్రైవేటు కళాశాలలో ఈ పరీలు చేపట్టే అన్ని విధాల అవకాశాలు ఉన్నప్పటికీ జిల్లా విభజన తరువాత అధికారుల నిర్లక్ష్యం మూలంగా సెంటర్ రాకుండా పోయిందని ఇప్పటికైనా పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహణకు అనకూలమైన అవకాశాలు ఉన్న సంబంధిత కళాశాలలో నిర్వహించి విద్యార్థుల కష్టాలను కొంతమేరకైనా తీరుస్తారన్న ఆశతో విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. అన్ని రంగాల అనువైన అవకాశాల సమకూర్పులో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న జిల్లా కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల కష్టాలను నివృత్తి చేయగలరనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

చీపురుపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



గరివిడి మండలం మందిరవలస గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామ మందిరం నిర్మాణం కోసం లక్ష రూపాయలు విరాళాన్ని చీపురుపల్లి తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, టౌన్ ప్రెసిడెంట్ రౌతు నారాయణరావులు సంయుక్తంగా సోమవారం నాడు అందజేశారు. మందిరవలస పంచాయతీ టీడీపీ మాజీ సర్పంచ్ కె.రామారావుకి ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహంతి సూర్యారావు, లకలాపు సాధువురావు, మీసాల లక్ష్మణరావు, 20వ వార్డు మెంబర్ రౌతు షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు రామ్మోహన్, అచ్చెన్నాయుడులకు ఘనస్వాగతం పలికిన టీడీపీ నేతలు

నెల్లిమర్ల, జూన్ 17, ప్రభాతవార్త



మంత్రి పదవులు అలంకరించిన అనంతరం తొలిసారిగా స్వంత జిల్లా శ్రీకాకుళంకు వస్తున్న సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులకు నెల్లిమర్ల మండల టిడిపి నాయకులు సోమవారం ఘన స్వాగతం పలికారు. భోగాపురం మండలం పోలిపల్లి వద్ద వీరికి టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తదితరులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నెల్లిమర్ల మండల కమిటి ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, నాగవంశం రాష్ట్ర కన్వీనర్ అవనాపు సత్యనారాయణ, జిల్లా టిడిపి ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు కాళ్ల రాజశేఖర్, తూర్పుకాపు సాధికారత కమిటి కన్వీనర్ చింతపల్లి వెంకటరమణ, గురాన రామారావు, రెడ్డి సత్యం, ఉండ్రాళ్ల అప్పలరాజు, రెల్లి వెంకటేష్, మణికంఠ, మాత గోపి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతాం..

### టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు ఆనంద్‌కుమార్

నెల్లిమర్ల, జూన్ 17, ప్రభాతవార్త



నగర పంచాయతీలోని అన్ని వార్డుల్లోనూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని, సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. ఆయన నగర పంచాయితీలోని పదో వార్డులో సోమవారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, వీధి లైట్లు, రహదారి సమస్యలను పరిష్కరించేందుకు చర యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు లెంక అప్పలనాయుడు, వానపల్లి వీరభద్రరావు, కౌన్సిలర్ నరవ రామలక్ష్మి, తెలుగు యువత నాయకులు పిల్లా శ్రీనివాసరావు, మీసాల శ్రీనివాసరావు, గంటా లక్ష్మణరావు, పైల సురేష్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను బడిలో చేర్పించేందుకు శ్రద్ధ చూపాలి

నెల్లిమర్ల, జూన్ 17, ప్రభాతవార్త




బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించే బాద్యత తల్లిదండ్రులదేనని సమగ్ర శిక్ష సిఎంఓ బి.ఆది నారాయణ, ఎఎంఓ బి.ప్రసాద్ అన్నారు. మండలంలోని సతివాడ లో సోమవారం 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లల ఇళ్లకు అధికారులు వెళ్లి పిల్లలను బడిలోచేర్పించాల్సిన ఆవశ్యకత గురించి వారు వివరించారు. సాధారణ పిల్లలతో పాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎం.భారతితో పాటు ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్, పాఠశాలల హెచ్‌ఎంలు ఆర్.బంగారునాయుడు, వై.కృష్ణమూర్తి, వి.శ్యామ్‌సుందర్, ఐఇఆర్‌టి బెల్లాన అప్పలనాయుడు, సిఆర్‌పి బురద వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో కరెంట్ కష్టాలు

సాలూరు, జూన్ 17, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఈ నెల 14వ తేదీన బారీ గాలి వర్షం కురవడంతో ఎక్కడిక్కడే చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో నాలుగు రోజులుగా అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు కరెంటు కష్టాలు తీరడం లేదని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్.వై.నాయుడు విమర్శిం చారు. సోమవారం ఉదయం సీపీఎం పార్టీ ప్రతినిధి బృందం చెట్లు కూలిన ప్రాంతాలను పరిశీలించి అనంతరం నాయుడు మాట్లాడుతూ ప్రతిరోజు ఎక్కువసేపు కరెంటు తీయడంతో దానిపై జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు నష్టపోతున్నారని అంతేకాకుండా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. ఇప్పటివరకు పలు ప్రాంతాల్లో కూలింది చెట్లు విరిగి స్తంభాలు క్లియర్ చేయకపోడంతో మళ్లీ గాలలు వేస్తే ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. ఈ సమస్య పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## సకాలంలో ఎరువులు విత్తనాలు రైతులకు అందేవిధంగా చూడాలి...

గుర్ల, జూన్ 17, ప్రభాతవార్త



సకాలంలో ఎరువులు విత్తనాలు రైతులకు అందేవిధంగా చూడాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. సోమవారం గుర్ల ఆర్‌బికె కేంద్రం వద్ద రాయితీపై వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపిపి ప్రమీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామ్‌మల్లిక్ నాయుడు మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చూడాలని సంబందిత అధికారులకు సూచించారు. రైతులకు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకరాలు అందిస్తామని చెప్పారు. రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొంత మంది రైతులకు మాత్రమే విత్తనాలను సరఫరా చేసి వారిని అలాగే పెద్ద కార్యకర్తలకు వత్తనాలను ఇచ్చే వరని తెలిపారు. ఈ సంవత్సరం నుంచి అర్హులైన ప్రతి ఒక్క రైతుకి విత్తనాలను సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రదాన కార్యదర్శి పొట్నూరు సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు చనమల్ల మహేష్, సంచాన సన్యాసినాయుడు, మండల అప్పలనాయుడు, విసినిగిరి శ్రీను, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ

కురుపాం, జూన్ 17, ప్రభాతవార్త



స్థానిక జామియా మసీదులో బక్రీద్ పండుగ సందర్భంగా ఇమామ్ (మతగురువు) సర్దార్ అలంఖాన్ ఆధ్వర ంలో ప్రత్యేక ప్రార్థనలు సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ అల్ల ఆజ్ఞ మేరకు తన కన్న కొడుకునే త్యాగం చేయడానికి సిద్ధమైన దైవ దూత మహమ్మద్ ప్రవక్త త్యాగానికి ప్రతీకగా జరుపుకుంటారు. త్యాగం, దానం, సోదర బావం, భక్తి ఈ పండుగు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా నమాజ్ అనంతరం ఒకనొకరు అలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక ప్రార్ధనలో కురుపాంతో పాటు చిన మేరంగి, జి.ఎల్.పురం నుంచి కూడా ముస్లింలు హాజరయ్యారు.

## కూటమి గెలుపు పట్ల మొక్కులు చెల్లించుకున్న బీజేపీ నాయకులు

గరివిడి, జూన్ 17, ప్రభాతవార్త



కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపొందడం పట్ల బిజెపి నాయకులు తిరుపతి వెంకన్నస్వామికి మొక్కులు తీర్చుకున్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ, ఎచ్చెర్లలో కూటమి బీజేపీ అభ్యర్థి ఈశ్వరరావు, గజపతి నగరంలో కూటమి టీడీపీ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్‌లు గెలుపొందాలని వెంకన్నకు మొక్కుకున్న చీపురుపల్లి నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు, గజపతినగరం బిజేపీ ఇన్‌చార్జి ఎస్.దుర్గా ప్రసాద్‌లు, తిరుపతి వెంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకున్నారు. మోకాలి పర్వతం వద్ద 108 మెట్లు మోకాలి యాత్ర చేసి శ్రీనివాసుకి దర్శించుకున్నారు. అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకను వెళ్లిన మన్నెపురి సరిదిలు స్వామి ఆశీస్సులు అనుగ్రహం పొందారు.

## 21న గరివిడిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



గరివిడి, జూన్ 17, ప్రభాతవార్త

స్థానిక వాసవి నిత్య నిర్మల యోగా పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున నట్లు యోగా పీఠం యోగా గురువు అల్లం కనకేశ్వరరావు తెలిపారు. యోగా దినోత్సవ వేడుకల్లో ఔత్సాహికులు అందరూ పాల్గొనాలని కనకేశ్వరరావు కోరారు.

## రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కి అభినందనలు

చీపురుపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నియోజకవర్గ జిల్లా గజపతినగరం విచ్చేసిన సందర్భంగా చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు జనసేన పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి రమేష్‌రాజు, నర్సింగరావు, అట్టాడ కనకంనాయుడు, తదితరులు మంత్రి శ్రీనివాసరావుని దుశ్శాలువతో సత్కరించి కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో యువ నాయకులైన శ్రీనివాస్‌కి మంత్రి వర్గంలో చోటు కల్పించనందుకు తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడుకి అదేవిధంగా జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కల్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన అదితి...!

విజయనగరం, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి



కేంద్రమంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కింజరాపు అచ్చెంనాయుడు, వంగలపూడి అనితలను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం విశాఖ విమానాశ్రయంలో ముగ్గురిని కలిసిన అదితి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర మంత్రికి ఘనస్వాగతం పలికిన కోళ్ల దంపతులు

లక్కవరపుకోట, జూన్ 17, ప్రభాతవార్త



మండలానికి మంత్రిగా మొదటిసారి విచ్చేసిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కి ఎమ్మెల్యే కోళ్ళ దంపతులు ఘన స్వాగతం పలికారు. సోమవారం ఉదయం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎల్.కోట మండల కేంద్రంలో గల ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి నివాసానికి రావడం జరిగింది. వారికి పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాంప్రసాద్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నియోజకవర్గ ముఖ్య నాయ కులు, కార్యకర్తలు పాల్గొని మంత్రితో సమావేశమయ్యారు. అలాగే కొత్తవలస జిందాల్ కంపెనీ కార్మికులు అక్రమ లాకౌట్‌ని ఎత్తివేసేలా చూడానలి మంత్రికి వినతి పత్రం ద్వారా కోరడమైంది. అనంతరం లలిత కుమారి ఏర్పాటు చేసిన అల్పాహర విందులో పాల్గొని అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వయస్సులో చిన్న వాడినైనా మంత్రిగా చంద్రబాబునాయుడు అవకాశమిచ్చారని జిల్లాలో అందరినీ కలుపు కుని పని చేస్తానని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భయాన్ని వీడి స్వేచ్ఛగా కసితో ఓటు వేశారని అందులో భాగంగా ఉమ్మడి వజియనగరం జిల్లలో ఉన్న తొమ్మిదికి తొమ్మిది సీట్లని మంచి మెజారిటీతో గెలిపించారన్నారు. ఎస్‌కోట మండల వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి, గంట్యాడ మంజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు, ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన నాయకులు, పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

వేపాడ, జూన్ 17, ప్రభాతవార్త



వేపాడ మండలం బానాది గ్రామంలో శివాలయ వార్షికోత్సవ సంద ర్భంగా అర్చకులు మేడపాటి కిశోర్ శర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు అష్టోత్తర పూజలతో శివపార్వతుల కల్యాణ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గొంప వెంకటరావు, తులసి దంపతులతో పాటు గ్రామంలో గల పలువురు దంపతులు పాల్గొని పూజలు నిర్వహిం చారు. అనంతరం బారీ అనన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. బల్లంకి, కుద్దుపాలెం, పోతంపేట, అతవ, ఎం.సింగవరం, బానాది, అక్కునాయుడుపేట గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రైబల్ స్కూల్ పిల్లలకు పరుపులు, ఫ్యాన్లు అందజేత



కంచిలి, జూన్ 17, ప్రభాతవార్త

సోమవారం జరిగిన రోటరీ పబ్లిక్ ఇమేజ్ మీటింగ్‌లో ముందుగా రోటరీ ఫౌండర్ పోలారిస్‌కు జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలలతో నివాళులు అర్పించి వెల్కమ్ డ్యాన్స్‌తో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.వి. సుబ్బారావు దత్తను హృదయపూర్వక ఆఫీసల్ విజిట్‌కు ఆహ్వానం పలికి సోంపేట, పలాస, కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, విజయనగరం రోటరీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా కంచిలి నువాగడ గ్రామం ట్రైబల్ స్కూల్ పిల్లలకు వసతి గతిలో పరుపులు, ఫ్యాన్ లేనందున 50 పరుపులు గవర్నర్, 50 పరుపులు సమావేశానికి హాజరైన రోటరీ సభ్యులు, అలాగే అధ్యక్షులు సహకారంతో మరో 10 పరుపులు, పది ఫ్యాన్లు ఇవ్వడం జరిగింది. అలాగే రోటరీ గవర ్నర్‌కు ఘనంగా సన్మానం సభ్యులతో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పి.దినేష్‌కుమార్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం.భాస్కరరావు, సోంపేట రోటరీ అధ్యక్షులు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు, సెక్రటరీ పి.వి.కృష్ణారావు, ట్రెజరర్ రవికుమార్ బాబు, శివశంకరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, దున్న రమేష్, రోటరాక్ట్ ప్రెసిడెంట్ జి.బెనర్జీ, సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న

### ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత డా.సూర శ్రీనివాసరావు



శ్రీకాకుళం, జూన్ 17, ప్రభాతవార్త

సమాజంలో అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న అని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. త్రినాధ్‌స్వామి మహోత్సవాల సందర్భంగా నగరంలోని ఫాజుల్‌బాగ్ పేటలో ఉన్న రెడ్డికవీధిలో సోమవారం అన్నాదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ మీరు ఎదుటి వారికి ఎంత దానం ఇచ్చినా ఇక చాలు అనే మాట ఎందుకో కాని మనిషి అనడు కాని కేవలం, అన్నదానంలో మాత్రమే అప్పటి వరకు ఇక చాలు అనడం వింటామని చెప్పారు. కాబట్టి మనిషి కోరికను ఇక చాలు అనిపించే అన్నదానం చేస్తేనే దాతకు సంతృప్తి ఉంటుందని తెలిపారు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనదని పురాణాల్లో ఉందని పేర్కొన్నారు. ఎందుకంటే దానాలన్నింటిలో అన్నదానం గొప్పది. ఇదే విషయాన్ని మన పెద్దలు కూడా చెబుతుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు రామిరెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



ఇచ్ఛాపురం, జూన్ 17, ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా నిలిచిన బక్రీద్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని మసీదులలో ముస్లీం మతస్తులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కస్పావీధి, లాలాపేట మసీదులలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుమ్మా మసీద్ ప్రెసిడెంట్ అహమ్మద్ అలీ, గురువు అనిసుల్‌ఖాద్రి, మత పెద్దలు ఫారిద్, సమీర్ ఆలీ, బాబు షరీఫ్, రఫీ, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్ధనలు చేస్తున్న ముస్లింలు

ఇచ్ఛాపురం, జూన్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌యాదవ్‌ని నియమించడం పట్ల యాదవ కులస్తులు అందరూ తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఉంటారని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు అన్నారు. కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జిల్లాకి మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా వస్తుండడంతో యాదవ కులస్తులు పెద్ద ఎత్తున విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జన్నెల సంతోష్‌యాదవ్, బి.లోహిదాసు, దట్టి ఢిల్లీ, కోట రామారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జయకృష్ణకి అండగా అయోధ్యలో మొక్కులు చెల్లించిన తెలుగు యువత

వీరఘట్టం, జూన్ 17, ప్రభాతవార్త



పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు అయోధ్యలో రాములవారికి తమ నాయకుడు జయకృష్ణ విజయం సాధిస్తే అయోధ్య రాములవారికి మొక్కులు తీర్చుకుంటామని గతంలో మొక్కుకున్న నేపథ్యంలో గత మూడు రోజుల కిందట తన అనుచరులతో అయోధ్య వెళ్లిన అనిల్‌బాబు మొక్కులు తీర్చుకున్నారు. జయకృష్ణ ఆధ్వర్యంలో పాలకొండ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందాలని, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌బాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలని తాము రాములవారిని ప్రార్ధించినట్లు అనిల్‌బాబు తెలిపారు. ఈయనతో పాటు రమణ గోవింద తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర మంత్రులు బాబాయ్, అబ్బాయ్‌లను కలిసిన ఎంజీఆర్

కొత్తూరు, జూన్ 17, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒకరు పార్లమెంటు సభ్యులుగా, మరొకరు శాసనసభ్యులుగా ఘన విజయం సాధించి అటు కేంద్ర మంత్రివర్గంతో పాట రాష్ట్ర మంత్రివర్గంలో చెరొకరు సముచిత స్థానాలు పొంది పౌర విమానయాన శాఖామాత్యు లుగా, రాష్ట్ర వ్యవసాయశాఖామాత్యులుగా ప్రమాణస్వీకారం చేసి మొదటిసారిగా జిల్లా విచ్చేయుచున్న బాబాయ్, అబ్బాయ్‌లు కింజరాపు రామ్మోహన్ ాయుడు, అచ్చెన్నాయుడులకు సోమవారం విశాఖ విమానాశ్రయంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుతో పాటు నియోజకవర్గ తెదేపా శ్రేణులు నుంచి ఘన స్వాగతం లభించింది. కింజరాపు జై, అచ్చెన్నాయుడు జై,రామ్మోహన్‌నాయుడు జై అంటూ విమానాశ్ర యం ప్రాంగణమంతా మోత మోగింది. ఈ మేరకు ఎమ్మెల్యే ఎంజీఆర్ ఇరువురికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎంజీఆర్‌తో పాటు అభినందనలు తెలియజేయడానికి తెదేపా శ్రేణులు పోటీ పడ్డారు. ముఖ్యంగా కొత్తూరు నుంచి పెద్దఎత్తున ఉదయానికే కార్లలో విశాఖ చేరుకున్నారు.

## కారిగూడలో గిరిజన రైతులకు ఘన జీవామృతం వినియోగంపై అవగాహన



కొత్తూరు, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన కారిగూడలో ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు ఆధ్వర్యంలో సోమవారం పలువురు గిరిజన రైతులకు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఘన జీవామృతం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఘన జీవామృతం ఉపయోగాలు, తయారీకి దేశీ ఆవుపేడ, బెల్లం, పప్పు దినుసుల పిండి, పుట్టమట్టి కలిపి నీడలో ఆరబెట్టి నాలుగు రోజుల తర్వాత గోనెసంచుల్లో ఆరు నెలలు వరకు నిల్వ చేసుకుని వివిధ పంట మొక్కలకు ఉపయోగించవచ్చని యూనిట్ ఇన్‌చార్జ్ గోవిందరావు గిరిజన ప్రకృతి వ్యవసాయ రైతులకు వివరించారు. కార్యక్రమంలో లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్‌తో పాటు కారిగూడ మాజీ సర్పంచ్ ఎస్.అప్పారావు పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## యాదవ కులస్తులు రుణపడి ఉంటారు..

ఇచ్ఛాపురం, జూన్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్‌ని నియమించడం పట్ల యాదవ కులస్తులందరూ తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఉంటారని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు అన్నారు. కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జిల్లాకి మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా వస్తుండడంతో యాదవ కులస్తులు పెద్దఎత్తున విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకి చేరుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడులకు స్వాగతం పలికారు. మురపాల కాళిదాసు ప్రత్యేకంగా తయారు చేయించిన గజమాల ఆకర్షణగా నలిచింది. ఈ కార్యక్రమంలో జన్నెల సంతోష్‌యాదవ్, బి.లోహిదాసు, దట్టి ఢిల్లీ, కోట రామారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి కళ్యాణం

రాజాం, జూన్ 17, ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘం పరిధిలో బొబ్బిలి రోడ్డు సమీపంలో ఉన్న సిరి కళ్యాణ మండపం వద్ద ఏకాదశి పురస్కరించుకుని మురపాక ధర్మారావు శర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ గణపతిస్వామి ఆలయంలో స్వామి వారికి కళ్యాణం జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయం ప్రతిష్టింపబడి సుమారు 5 వసంతాలు పూర్తయిన సందర్భంగా, మొదటిసారిగా స్వామి వారికి కళ్యాణం జరిపించి ప్రత్యేకపూజలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. స్వామి వారి కళ్యాణోత్సవం అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అలికాన శ్రీను, అలికాన మురళి, కుటుంబ సభ్యులు, పురోహితులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో పలువురికి గాయాలు

రాజాం, జూన్ 17, ప్రభాతవార్త

రాజాం పట్టణ పరిధిలో ఫైర్‌స్టేషన్ దగ్గరలో ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వాహనం నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు గాయాల పాలైనట్లు స్థానిక ఎస్సై ఎస్.భాస్కరరావు తెలిపారు. ఎస్‌సి మెంతిపేటకు చెందిన బండి అన్నారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాస్కరరావు తెలిపారు.

## ఘనంగా నీలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం



సంతబొమ్మాళి, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలోని నౌపడలో నీలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, మహిళలచే కుంకుమపూజ, సహస్రనామా ర్చన నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా రాత్రి భజన కాలక్షేపం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## బాబాయ్, అబ్బాయిలకు ఘన స్వాగతం పలికిన తెదేపా నేతలు

సంతబొమ్మాళి, జూన్ 17, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు తొలిసారిగా శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసారు. కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్రంలో పౌర విమానయానశాఖ మంత్రిగా, అలాగే కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా ఇటీవల నియమితులైన విషయం తెల్సిందే. తమ అభిమాన మంత్రులు సోమవారం సిక్కోలు జిల్లాకు వస్తున్న విషయం తెలుసుకున్న సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు తరలి వెళ్లి వారిరువురుకు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా సంతబొమ్మాళి మండల పార్టీ కేడర్ ఆధ్వర్యంలో 34 పంచాయతీల నుంచి వేలాది మంది వాహనాలలో తరలి వెళ్లడం విశేషం. మండల నాయకులు జీరు భీమారావు, అట్టాడ రాంప్రసాద్, సుగ్గు శాంతి స్వరూప్‌రెడ్డి, అప్పన్న, కర్రి విష్ణుమూర్తి, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావులతో పాటు పలు వురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, కింజరాపు కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రులకు స్వాగతం పలికిన బగ్గు

జలుమూరు, జూన్ 17, ప్రభాతవార్త





కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచె ్చన్నాయుడులకు మొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన సందర్భంగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పుష్పగుచ్ఛంతో సోమవారం స్వాగతం పలికారు. విమానాశ్రయం రూంలో కొంత సేపు విశ్రాంతి తీసుకుని జిల్లాకు బయలుదేరారు. అదే విధంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు డోల జగన్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

## కేంద్ర, రాష్ట్ర మంత్రులు అచ్చెన్న, రామ్మోహన్‌లకు ఘన స్వాగతం

### పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్, ఎంపీ కలిశెట్టి



రణస్థలం, జూన్ 17, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రు లుగా నియమితులై తొలిసారి జిల్లాకు విచ్చేసిన బాబాయ్, అబ్బాయ్‌లు కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు సోమవారం జిల్లా ముఖ ద్వారమైన పైడిభీమవరం వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఘన స్వాగతం పలికారు. కేంద్ర విమానయానశాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంత్రులుగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన వీరికి ఎమ్మెల్యే ఎన్ఇఆర్, ఎంపీ కలిశెట్టి ఆధ్వర్యంలో టిడిపి, బీజెపీ, జనసేన శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అచ్చెన్న, రామ్మోహన్‌లకు పైడిభీమవరం నుంచి రోడ్డు ప్రక్కన ప్రధాన కూడళ్లైన పైడిభీమవరం, కోష్ట, జెఆర్‌పురం, సుభద్రాపురం, బెజ్జిపురం, బుడుమూరు, అల్లినగరం, చిలకపాలేం, ఎచ్చెర్ల వద్ద టీడీపీ, బీజెపీ, జనసేన నాయకులు, అభిమానులు స్వాగత సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, పైడిభీమవరం సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు, తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవి, డీజీఎం ఆనందరావు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నాటుసారా, మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై కళాధర్ హెచ్చరిక



వీరఘట్టం, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలో నాటుసారాను తయారు చేసినా, విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై జి.కళాధర్ హెచ్చరించారు. అలాగే మద్యాన్ని కూడా బెల్ట్ షాపుల రూపంలో ఎక్కడైనా విక్రయించినా అటువంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మండలాన్ని నాటుసారా రహిత మండలంగా తీర్చిదిద్దుతామని ఆయన చెబుతూ ఇందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. గ్రామాల్లో ఎవరైనా నాటుసారా గాని మద్యాన్ని గాని విక్రయించినా తమకు తెలియజేయాలని ఆయన కోరారు.

# శ్రీకాకుళం వార్త



## ఉపాధి వేతనదారుల పెండింగ్ వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలి..

కొత్తూరు, జూన్ 17, ప్రభాతవార్త



ఉపాధిహామీ వేతనదారుల పెండింగ్ వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన కొత్తూరులో పత్రికా ప్రకటన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం వేతనదారులకు 4 నెలలుగా వేతనాలు అందక వేతనదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఉపాధిహామీ పథకం వేతనదారులకు 150 రోజుల పనిదినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న ప్రతి వేతనదారునికి పనులు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ విషయంలో జిల్లా ఉపాధిహామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఉపాధి వేతనదారుల తరపున రోడ్లపై ఉద్యమాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతాం...



బొబ్బిలి, జూన్ 17, ప్రభాతవార్త

ప్రధాన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని జిల్లా స్మాల్‌స్కేల్ ఇండ్రస్టీఎన్ఆర్ఐ వ్యవహారాలుమంత్రి కొండపల్లిశ్రీనివాసరావు అన్నారు. సోమవారం బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగరావు ఆహ్వానంతో విచ్చేసిన మంత్రి శ్రీనివాసరావుకు కోటలో ఘనస్వాగతం పలికారు. ఆయనకు నాయకులు, కార్యకర్తలు అభిమానులు బ్రహ్మరథం పలికారు. అనంతరం బేబినాయన బొబ్బిలి వీణ బహుకరించి సాదరం స్వాగతం పలికారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలను నాయకులను కలుపుకొని సమస్యలుపై ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళాతామని అన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన చెప్పిన సమస్య గ్రోత్‌సెంటర్, రాష్ట్రీయ వంతెన, చెరుకు పరిశ్రమ ముఖ్యమైన సమస్యలుపై దృష్టి పెడతామని హామీ ఇచ్చారు. అందరిలో చిన్నవాడినైనా నాకు మంత్రి పదవి ముఖ్యమంత్రి ఇచ్చినందకు ఆయన ఆశయం సాధనంకు జిల్లాలో ఉన్న ఎంపి, ఎమ్మెల్యేలను కలుపుకొని కార్యసాధన చేస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రోత్‌సెంటర్ కొత్తపరిశ్రమలు వచ్చేవిదంగా చర్యలుతీసుకొంటామని అన్నారు. బినామీలు పరిశ్రమలు పెట్టకుండా స్థలాలను ఆక్ర మించినవాటిపై చర్యలుతీసు కొంటామని అన్నారు. ప్రధాన వ్యాపార పంట చక్కర పరిశ్రమ నడపగలిగే సామద్యం ఉన్న పారిశ్రామికి వేత్తకు అందజేయునటు ్ల చర్యలుతీసు కొంటామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మంనాయుడు, జనసేన పార్టీ గిరడ అప్పలస్వామి, బాబు పాలూరి, బిజేపిపార్టీ మరిశర్లరామారావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.50కోటి కాజ్‌వే కొట్టుకుపోయింది..



బొబ్బిలి, జూన్ 17, ప్రభాతవార్త

ఒరిస్సా,ఆంధ్రాలమధ్య ఉన్న కాజ్‌వే విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పారాది వద్ద 100 సంవత్సరాలు బ్రిడ్జి శిధిలావస్థకు చేరుకోవడంతో అప్పటి గనులుశాఖమంత్రి ఆర్‌విసుజయ్‌కృష్ణ రంగారావు 12కోట్లుతో బ్రిడ్జినిర్మాణాకి శిలా ఫలకం వేసి గుత్తేదారుకు పనులు అప్పజెప్పారు. అంతలో తెలుగుదేశంపార్టీ ఓడిపోయి వైఎస్ఆర్‌పార్టీ వచ్చి రివర్స్‌టెండరింగుపేరుతో 10కోట్లు ప్రతిపాదనులు పెట్టి మళ్ళీ శిలాఫలకం వేసారు. అయిన పనులు ఇసుమంత కదలేదు బిల్లులు చెల్లించరన్న దృష్టితో గుత్తేదారులు పనులు చేపట్టలేదు. దీనితో బ్రిడ్జ్ శిదిళిమై క్రింది బద్దీలు వంగడంతో అధికార్లు అప్పటికప్పుడు చర్యలుతీసుకొని మర్మత్తుచేపట్టారురూ1.50కోట్ల చెల్లించి కాజ్‌వేనిర్మించారు. దీనితో రెండునెలల నుంచి భారీ వాహాలు దాపైనుంచే రాకపోకలు జరుగుతున్నాయి. ఇటీవల ఎగున పడిన పర్షానికి నదిలో నీరు రాకతో కాజ్‌వే కొట్టుకు పొయింది. ఇటీవల ఎన్నికైన మంత్రి శ్రీనివాస్ కూడా పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెల్తానని నిర్మాణకు నిధులు వచ్చేవిధంగా చర్యలుతీసుకొంటామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బేబినాయన కూడా ఉన్నతాదికారుల దృష్టికితీసు వెల్తామన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

బొబ్బిలి, జూన్ 17, ప్రభాతవార్త

ఉచిత వైద్యశిభిరాన్ని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు ప్రారంబించారు. సోమవారం మండలంలో చింతాడ గ్రామంలోమాజీ సర్పంచ్ చింతాడ జయప్రదీప్‌కుమార్ మణి మెడికల్స్ జెమ్స్ హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరం బేబినాయన రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఈమెడికల్ క్యాంపుకు చింతాడ గ్రామంతో కలసి చుట్టుఉన్న గ్రామాల ప్రజలు రావడంతో వారిక ఉచిత వైద్యసదుపాయాలు కలి ్పంచారు. ఆపరేషన్ పడినవారికి జెమ్స్ హాస్పిటల్ వారు ఉచితంగా చేస్తారని అన్నారు. ఆరోగ్యశ్రీద్వారా నిర్వహిస్తామని తెలియజేసారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఇలాంటి మంచి పనుల చేసినందకు ప్రదీప్‌కుటుంబాన్ని బేబినాయన అభినందించారు.



18-6pg10exHMNWJQETB.qxd:18-6pg10exHMNWJQETB.qxd 1/1/02 7:37 AM Page 1



# టి20 వరల్డ్ కప్ సూపర్ 8కు 8 జట్లు




## రెండు గ్రూపులుగా కేటాయింపు

### మొత్తం 12 మ్యాచ్‌లు

### 19న అమెరికా, దక్షిణాఫ్రికా మధ్య ఫస్ట్ మ్యాచ్

### 20, 22, 24 తేదీల్లో టీమిండియా మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టి 20 వరల్డ్ కప్-2024 గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు దాదాపు ముగియడంతో సూపర్-8 స్టేజ్‌కు షెడ్యూల్ ఖరారయ్యాయి. అంటిగ్వా, బార్బడోస్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్ వేదికగా సూపర్-8 దశలో మొత్తం 12 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నెల 19వ తేదీ నుండి సూపర్-8 స్టేజ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. 19వ తేదీన అంటీగ్వాలో తొలి మ్యాచ్ అమెరికా, దక్షిణాఫ్రికా మధ్య జరగనుంది. అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా జరుగుతున్న టీ 20 ప్రపంచ కప్ రెండో స్టేజ్‌లో ఎవరు ఎవరితో ఏ వేదికపై తలపడుతారో ఫిక్స్ అయింది. రెండో స్టేజ్‌కి చెందిన జట్లను నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఫైనల్ చేసింది. టి 20 వరల్డ్ కప్, 9వ షెడ్యూల్ టోర్నీకి సంబంధించి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు సోమవారంతో ముగిసినా, ఈ నెల 18వ తేదీన వెస్టిండీస్, అఫ్ఘాన్ మధ్య నామమాత్రంగా ఇంకో మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో 20 దేశాలకు చెందిన 20 జట్లు తలపడగా వీటిలో 8 జట్లు అధికారికంగా సూపర్-8కు చేరుకున్నాయి. మరో 12 జట్లు అధికారికంగా గ్రూప్ దశ నుండి ఎలిమినేట్ అయ్యాయి. ఆ ఈ మేరకు వీటి వివరాలను ఐసిసి సోమవారం ప్రకటించింది. సూపర్-8 మ్యాచ్‌ల కోసం 8 జట్లను 2 గ్రూపులుగా విభజించారు. గ్రూప్ 1లో ఇండియా, ఆస్ట్రేలియా, అఫ్ఘాన్, బంగ్లాదేశ్ జట్టు ఉన్నాయి. అలాగే గ్రూప్ 2లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, అమెరికా జట్లు ఉన్నాయి. ప్రతీ జట్టూ ఈ గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. రెండు గ్రూపుల్లో టాప్ నిలిచే రెండు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్‌లు ఈ నెల 19వ తేదీ నుండి అంటిగ్వాల సూపర్-8 స్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. అమెరికా, దక్షిణాఫ్రికా మధ్య తొలి మ్యాచ్‌తో సూపర్-8 స్టేజ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. అదే రోజు సెయింట్ లూసియాలో వెస్టిండీస్, ఇంగ్లండ్ తలపడనున్నాయి. ఈ నెల 20వ తేదీన బార్బడోస్‌లో ఇండియా, ఆఫ్గనిస్థాన్ మధ్య మ్యాచ్ ఉంటుంది. కరేబియన్ వేదికగా ఈ టోర్నీలో ఇండియా తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ నెల 22వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా రెండవ మ్యాచ్ ఆడుతుంది. ఇక 24వ తేదీన సూపర్-8 స్టేజ్ మ్యాచ్‌లో బారత్ చివరి మ్యాచ్‌ను ఆస్ట్రేలియాతో తలపడనుంది.



# నేపాల్‌పై బంగ్లా హ్యాట్రిక్

## 21 పరుగుల తేడాతో ఘన విజయం

### వరల్డ్ కప్ సూపర్-8లో బెర్త్ ఖరారు

**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 వరల్డ్ కప్, 9 షెడ్యూల్ టోర్నీలో బంగ్లాదేశ్ హ్యాట్రిక్ సాధించింది. ఫలితంగా గ్రూప్ డి నుండి బాంగ్లాదేశ్ సూపర్-8లో బెర్త్ ఖరారు చేసుకుంది. ఈ మెగా టోర్నీలో భాగంగా కింగ్స్‌టౌన్‌లో సోమవారం జరిగిన గ్రూప్ డి లీగ్ మ్యాచ్‌లో నేపాల్‌పై 21 పరుగులు తేడాతో బంగ్లా జట్టు ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్ నేపాల్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో 19.3 ఓవర్లలో 106 పరుగులకే కుప్పకూలింది. జట్టులో షకీబ్ అలీ హుస్సేన్ 22 బంతుల్లో 17 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక జట్టులోని లిట్టన్ దాస్ 12 బంతుల్లో 10 పరుగులు, నజ్ముల్ హుస్సేన్ శాంటో 5 బంతుల్లో 4 పరుగులు, ట్విహిద్ హారిదోయ్ 13 బంతుల్లో 13 పరుగులు, జకీర్ అలీ 26 బంతుల్లో 12 పరుగులు, టాంజిమ్ హుస్సేన్ షకీబ్ 5 బంతుల్లో 3 పరుగులు, రషీద్ హోస్సైన్ 7 బంతుల్లో 13 పరుగులతో పేలవ ప్రదర్శన చేశారు. లామిచానె, దీపేంద్ర సింగ్, సోంపాల్, రోహిత్ పౌడెల్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేధనకు దిగిన నేపాల్ మరింత దారుణంగా ఆడింది. టాప్ ఆర్డర్‌లో ఆసిస్ తప్ప అందరూ దారుణంగా బ్యాటింగ్ చేసి తీవ్ర నిరాశ పరిచారు. జట్టులోని ఆసిఫ్ షైఖాన్ 14 బంతుల్లో 17 పరుగులు, రోతీహిత్ పౌడెల్, సన్దీప్ జోరా తలా ఒక పరుగు చేయగా, అనిల్ కుమార్ షా, గుల్‌సన్ ఝా, సొంపెల్ కామి ఒక్క పరుగు కూడా చేయకుండానే ఔటయ్యారు. అయితే మిడిలార్డర్‌లో కుశాల్ మల్లా 40 బంతుల్లో 27 పరుగులు, దీపేంద్ర సింగ్ 31 బంతుల్లో 25 పరుగులు చేసి జాగ్రత్తగా ఆడి నేపాల్ జట్టును గెలిపించేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. కానీ చివరికి 19.2 ఓవర్లలో 85 పరుగులకే ఆలౌట్ అయింది. పైగా నాలుగు వికెట్లు సైతం కోల్పోయింది. బంగ్లా బౌలర్ తన్జిమ్ 4/7 దెబ్బకు నేపాల్ కుప్పకూలింది. దీంతో నెదర్లాండ్స్ సూపర్-8కి చేరుకునే ఆశలు ఆవిరయ్యాయి.



# గ్రాండ్ ప్రిక్స్ బాక్సింగ్ టోర్నీలో లవ్లీకి రజతం

**న్యూఢిల్లీ:** గ్రాండ్ ప్రిక్స్-2024 బాక్సింగ్ టోర్నీలో భారత్ మహిళా బాక్సర్‌కు రజత పతకం లభించింది. ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ బాక్సింగ్ టోర్నీలో భారత్‌కు చెందిన మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహెయిన్ ఉత్కంఠ భరిత పోరులో రజతాన్ని చేజిక్కించుకుంది. చెక్ రిపబ్లిక్ వేదికగా ముగిసిన బాక్సింగ్ ఫైనల్ బౌట్‌లో లవ్లీనా 2-3తో చైనా బాక్సర్ లి కియాన్ చేతిలో పోరాడి ఓడింది. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు ఇటువంటి పోటీల్లో పాల్గొని పతకాన్ని సాధించడం తనలో మరింత పట్టుదల, ఆత్మ విశ్వాసానిన నింపిందని రజతం నెగ్గిన తర్వాత మీడియాతో లవ్లీనా పేర్కొంది.

# టి20 చివరి లీగ్‌లో అదరగొట్టిన శ్రీలంక



## నెదర్లాండ్స్‌పై 83 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భాగంగా తమ చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు అదరగొట్టి భారీ విజయాన్ని నమోదు చేసింది. నెదర్లాండ్స్‌పై 83 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. గ్రూప్ డిలో భాగంగా సెయింట్ లూసియా వేదికగా సోమవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలుత బ్యాటింగ్ చేసిన లంకేయులు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ కుశాల్ మెండీస్ 29 బంతుల్లో 46 పరుగులు, 5 ఫోర్లు, చరిత్ అసలంక శరవేగంగా 21 బంతుల్లో 46 పరుగులు 1 ఫోరు, 5 సిక్స్‌లు చేసి జట్టులో టాస్ స్కోరర్లుగా నిలిచారు. వీరిద్దరితో పాటు, ధనుంజయ డిసిల్వా, 30 పరుగులు, లంక ఇన్నింగ్స్‌లో ఆంగ్లో మాథ్యూస్ 30 పరుగుతో రాణించారు. అలాగే కమెందు మెండీస్ 20 బంతుల్లో 17 పరుగులు చేయగా, వానిందు హసరంగ 6 బంతుల్లో 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టు స్కోరును పెంచడంలో సహాయ పడ్డారు. నెదర్లాండ్స్ బౌలర్లలో వాన్‌బీక్ 2 వికెట్లు పడగొట్టగా, కింగ్‌మా, దత్, వాన్‌మీకరన్, ప్రింగిల్ తలా ఒక వికెట్ చొప్పున సాదించారు. కాగా శ్రీలంక నిర్దేశించిన 201 పరుగల భారీ లక్ష్య ఛేదనలో నెదర్లాండ్స్ ఘోరంగా విఫలమైంది.

202 రన్స్ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ కేవలం 118 పరుగులకే ఆలౌట్ అయింది. నిజానికి ఓపెనర్లు మైఖేల్ లివిట్, మ్యాక్స్ ఒడౌడ్‌లు 4.2 ఓవర్లలో 45 పరుగుల స్కోరు చేశారు. కానీ ఒడౌద్ ఔట్ అయిన తర్వాత నెదర్లాండ్స్ బ్యాటర్లు క్రీజ్‌లో నిలదొక్కుకో లేకపోయారు. ఫలితంగా శ్రీలంక 83 పరుగులతో జయభేరి మోగించింది. నువాన్ తుషారా 3 వికెట్లు, పతిరన 2 వికెట్లు తీసుకున్నారు. చరిత్ అసలంక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. కాగా శ్రీలంక ఇప్పటికే సూపర్-8కు అవకాశాలను కోల్పోయింది.

# యూరో కప్‌లో నెదర్లాండ్స్ సంచలన విజయం

**న్యూఢిల్లీ:** యూరో కప్-2024లో నెదర్లాండ్స్ బోణీ కొట్టింది. ఈ మెగా ఈవెంట్‌లో భాగంగా హాంబర్గ్ వేదికగా పోలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 2-1తో నెదర్లాండ్స్ సంచలన విజయం సాధించింది. నువ్వా నేడా అన్నట్లుగా సాగిన ఈ గేమ్‌లో ఆఖరికి విజయం డచ్ జట్టునే వరించింది. తొలుత ఫస్ట్ హాఫ్ 16వ నిముషంలోఆడమ్ బుకస పోలెండ్‌కు మొదటి గోల్‌ను అందించాడు. అనంతరం 29వ నిముషంలో నెదర్లాండ్స్ ఫార్వర్డ్ కోడ గక్పో అద్భుతమైన గోల్ కొట్టి స్కోరును 1-1తో సమం చేశాడు. ఫస్ట్ హాఫ్ ముగిసే సమ యానికి ఇరుజట్లు ఎరో గోల్‌తో సమానంగా నిలిచాయి. ఈ క్రమంలో బ్రేక్ సమయంలో పోలెండ్ మేపూజర్ మిచాల్ ప్రొబియర్జ్ తమ జట్టులో ఒక మార్పు చేశాడు. జాకుబ్ మోడర్‌కు బదులుగా ఇంపాక్ట్ సబ్‌గా స్టిమాన్‌స్కీ జాకుబ్‌ను తీసుకువచ్చాడు. కానీ ఎటువంటి ఫలితం లేదు. దీంతో ప్రొబియర్జ్ మళ్లీ 10 నిముషాల తర్వాత మరో రెండు మార్పులు చేశాడు. కానీ ఫలితం మాత్రం మార లేదు. ఇక సెకండ్ హాఫ్ ముగిసే సమయం దగ్గరపడుతుండటంతో 1-1తో డ్రాగా ముగుస్తుందని అంతా భావించారు. ఈ క్రమంలో డచ్ మేనేజర్ రోనాల్డ్ కోమాన్ తీసుకున్న ఓ నిర్ణయం అంచనాలను తారుమారు చేసింది. ఆఖరి బ్రేక్ సమయంలో రోనాల్డ్ కోమాన్ మెంఫిస్ డిపే స్థానంలో వౌట్ వెఘోర్స్‌ని ఇంపాక్ట్ సబ్‌స్ట్యూట్‌గా తీసుకువచ్చాడు. మైదానంలో అడుగు పెట్టిన వెఘోర్స్ ఆట మరికొది సేపట్లో ముగుస్తుందనగా 83వ నిముషంలో గోల్ కొట్టి డచ్ జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

# ఖరీదైన నగరాల్లో ముంబై టాప్..

# ఐపిఒలతో ఇన్వెస్టర్లకు కాసుల వర్షం..

**ముంబై, జూన్ 17:** ఈ యేడాది వానాకాలం ఇన్వెస్టర్లకు లాభాల వర్షం కురవనుంది. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లపై కాసుల వర్షం కురిసే అవకాశం ఉంది. వివరాల్లోకి వెళితే, హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్‌తో సహాదాదాపు 56 కంపెనీలు తమ ఐపిఒ, ఎఫ్‌పిఒ ద్వారా రూ.90 వేల కోట్లకుపైగా సమీకరించాలని ప్లాన్ చేస్తున్నాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం సుమారు 17 కంపెనీలు తమ ఐపిఒలను ప్రారంభించేందుకు సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) నుంచి అనుమతి పొందాయి. ఈ కంపెనీల్లో ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్, అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిల్లర్స్ ఒక్కొక్కటి సుమారు రూ.1,500 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నాయి. వీటికి తోడు దాదాపు 38 ప్రైమ్ కంపెనీలు జూన్ 7 వరకు సెబికి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ని దాఖలు చేసి తగిన అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి. పెద్ద ఐపిఒల జాబితాలో స్విగ్గీ రూ.8వేల కోట్లు, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ.7వేల కోట్లు, ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రూ.7వేల కోట్లు, ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ రూ.5,500 కోట్లు, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్‌లున్నాయి. బలమైన ఫండమెంటల్స్, పెద్ద రిటైల్ భాగస్వామ్యం భారతదేశ బలమైన స్థూల ఆర్థిక మూలాధారాలు, పెద్ద రిటైల్ భాగస్వామ్యం ఐపిఒ మార్కెట్‌ను నడిపిస్తున్నాయని కోటక్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ మేనేజింగ్ డైరెక్టర్, బోర్డు సభ్యుడు వి జైశంకర్ అన్నారు. పెరిగిన ప్రభుత్వవ్యయం, అనుకూలమైన రుతుపవనాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనం పొందుతుందని అంచనా వేయడంతోవృద్ధి ఎజెండా కొనసాగుతుందని భావిస్తున్నారు. ఇలాంటిసానుకూల పరిస్థితుల్లో మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ దేశీయ ఇన్వెస్టర్లు ఐపిఒల్లో పెద్ద పాత్ర పోషిస్తున్నారు.




**ముంబై, జూన్ 17:** దేశవ్యాప్తంగాముంబై ఖరీదైన నగరాల్లో మొదటిస్థానంలో ఉందని సర్వే వెల్లడించింది. కలల నగరంగా పేరున్న భారత వాణిజ్య రాజధాని ముంబైలో జీవనవ్యయం భారీగా పెరిగిందని నివేదికలో తెలిపారు. వ్యక్తిగతఖర్చులు, రవాణా ఖర్చులు, గృహ అద్దెలు, అధిక స్థాయిలో ఉన్నాయని సర్వేలో వెల్లడైంది. నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ముంబై గతంలో కంటే 11 స్థానాలు ఎగబాకి 136వ ర్యాంకుకు చేరుకుంది. ఢిల్లీ 4 స్థానాలు పెరిగి 164వ ర్యాంకు, చెన్నై, ఐదుస్థానాలు దిగజారి 189కి, బెంగళూరు ఆరు స్థానాలు తగ్గి 195కి, హైదరాబాద్ ఎలాంటి మార్పు లేకుండా 202 వద్ద స్థిరంగా ఉంది. పుణె ఎనిమిది స్థానాలు పెరిగి 205కి, కోల్‌కతా నాలుగు స్థానాలు పెరిగి 207కి చేరుకుంది. అంతకుముందు యేడాది కంటే 2023లో 20 స్థానాలు దిగజారి 147వ ర్యాంకుకు చేరుకున్న ముంబై 2024లో 136వ ర్యాంకుకు పెరిగింది. ఎకానమీలో వస్తున్న ఆర్థిక మార్పుల వల్ల ముంబైలో జీవన వ్యయం పెరుగుతోందని నివేదిక పేర్కొంది. అంతకు ముందు యేడాదితో పోలిస్తే 2023లో ఢిల్లీ 169 నుంచి 164కి, కోల్‌కతా 211 నుంచి రూ.207కి, పుణె 215 నుంచి 205కి చేరు కుంది. చెన్నై 184 నుంచి 189కి, బెంగళూరు 189 నుంచి 195కి, హైదరాబాద్ 202 వద్ద నిలకడగా ఉంది. ఆసియావ్యాప్తంగా ఉన్న అత్యంత ఖరీదైన నగరాల్లో ముంబై 21వ స్థానంలో, ఢిల్లీ 30వ స్థానంలో ఉన్నాయని నివేదిక తెలిపింది. ఢిల్లీలోగృహాఅద్దెలు అత్యధికంగా 12-15 శాతం పెరిగాయి. ముంబైలో 6-8శాతం, బెంగళూరులో 3-6శాతం, పుణె, హైదరాబాద్, చెన్నైలో 2-4శాతం గృహ అద్దెలో పెరుగుదల కనిపించింది. ఆటోమొబైల్స్, ఆటోవిడిభాగాలు, నిర్వహణ, రవాణా ఖర్చులు పెరిగాయి. ఈ విభాగంలో బెంగళూరు తర్వాతి స్థానంలో ఉంది. ఇతర దేశాల్లోని ప్రతిభ కలిగిన ఉద్యోగులను ఆకర్షించడంలో స్థానికంగా ఉన్న హౌసింగ్ ఖర్చులు కీలకంగా మారుతాయని నివేదికతెలిపింది. దాంతోపాటు ఉద్యోగులజీవన నాణ్యతపై ప్రభావం పడుతుందని చెప్పింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ భౌగోళిక రాజకీయ అనిశ్చుతులు, ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటుందని, దాంతో సంస్థలు, ఇతర దేశాల్లోని ప్రతిభ ఉన్నవారిని ఆకర్షించే పనిలో ఉన్నాయని నివేదిక తెలిపింది. చాలా కంపెనీలు ముంబైలో తమ కార్యకలాపాలు సాగిస్తుండడంతో విదేశీ ఉద్యోగులకు తగిన జీవన ప్రమాణాలు అందించేలా ఏర్పాటు చేస్తున్నాయి. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో ఖర్చులు పెరిగాయి.



# స్టాక్ మార్కెట్లకు బక్రీద్ సెలవు..




**ముంబై, జూన్ 17:** ఎన్నికల తర్వాత మరోసారి వారాంతంలో కాకుండా మరో రోజుల దేశీయ స్టాక్ మార్కెట్లు క్లోజ్ అయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్ జూన్ 17 సోమవారం బక్రీద్ పండుగ కారణంగా సెలవులోఉన్నాయి. దీంతో వరుసగా మూడు రోజుల పాటు సెలవుల అనంతరం జూన్ 18న మార్కెట్ తెరుచుకుంటుంది. బిఎస్ఇ సమాచారం ప్రకారం ఈక్విటీ సెగ్మెంట్, ఈక్విటీ డెరివేటివ్ సెగ్మెంట్, ఎస్ఎల్‌బి కూడా జూన్ 17న మూతపడ్డాయి. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా కూడా మూసివేయబడింది. అయితే ఎంసిఎక్స్ సేవలు మార్కెట్ మాత్రం సాయంత్రం 5 గంటల తర్వాత తెరవబడింది. టాప్ 10 అత్యంత విలువైన సెన్సెక్స్ కంపెనీల్లో ఐదు మార్కెట్ క్యాప్ గత వారం ఏకంగా రూ.85,582.21 కోట్లు పెరిగింది. స్టాక్ మార్కెట్ సానుకూల ధోరణి మధ్య, ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. దీంతో ఇన్వెస్టర్లు చాలా ఆనందంగా ఉన్నారు.

# ఫండ్స్‌లో నయా ఇన్వెస్టర్ల జోరు

**న్యూఢిల్లీ, జూన్ 17:** మ్యూచువల్ ఫండ్స్ రంగంలో కొత్త ఇన్వెస్టర్ల జోరు కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం 2024-25 మొదటి రెండు నెలల్లోనే మ్యూచువల్ ఫండ్స్‌లో 81 లక్షల కొత్త ఖాతాలు (ఫోలియోలు) నమోదయ్యాయి. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ డేటాను పరిశీలించగా, మే చివరి నాటికి ఫోలియోలు 18.6 కోట్లకు చేరాయి. ఈ యేడాది మార్చి చివరికి ఉన్న 17.78 కోట్ల ఫోలియోలతో పోలిస్తే 4.6 శాతం పెరిగాయి. ఏప్రిల్‌లో 36.11 లక్షల ఫోలియోలు ప్రారంభం కాగా, మే నెలలో 45 లక్షలుగా ఉన్నాయి. 2023లో నెలవారీ సగటు నూతన ఖాతాల ప్రారంభం 22.3 లక్షలుగా ఉంది. దీంతో పోలిస్తే ఏప్రిల్, మే నెలల్లో రెట్టింపు స్థాయిలో కొత్త ఖాతాలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఒక ఇన్వెస్టర్‌కు ఒక మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడిని సూచించేదే ఫోలియో. ఇలా ఒక ఇన్వెస్టర్ పలు రకాల పథకాల్లో ఇన్వెస్ట్ చేసినప్పుడు ఒకటికి మించిన ఫోలియోలు కలిగి ఉండడం సహజం. ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ అనుసరిస్తున్న పలు ప్రచార కార్యక్రమాలకు తోడు, ఈక్విటీల బలమైన ప్రదర్శన ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్‌తో పోల్చి చూసినప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో రాబడులు అంత ఆకరణీయంగా లేక పోవడం కూడా ఇన్వెస్టర్ల ధోరణిలో మార్పునకు కారణంగా పేర్కొంటున్నారు. అలాగే పెరుగుతున్న ఆదాయం, డిజిటల్ సాధనాల ద్వారా ఆర్థిక సాధనాల్లో పెట్టుబడులకు ఉన్న సౌలభ్యం వృద్ధికి అనుకూలిస్తున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. కొత్తగా వస్తున్న ఇన్వెస్టర్లలో ఎక్కువ మంది డిజిటల్ ఛానళ్లను ఎంపిక చేసుకుంటున్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఏప్రిల్, మే నెలలో వచ్చిన 81 లక్షల కొత్త ఫోలియో లలో 61.25 లక్షలు ఈక్విటీలకు సంబంధించినవి కావడం విశేషం. దీంతో పరిశ్రమవ్యాప్తంగా మొత్తం ఈక్విటీ ఫోలియోలు 12.89 కోట్లకు పెరిగాయి. మొత్తం ఫోలియోలలో ఈక్విటీల వాటా 69 శాతంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లో డీమ్యాటిక్ విభాగంలోనే 23.19 లక్షల కొత్త ఖాతాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత స్మాల్‌క్యాప్ 8.04లక్షలు, మిడ్‌క్యాప్ ఫండ్ 7.74 లక్షలు విభాగాల్లో కొత్త ఖాతాల ప్రారంభం ఎక్కువగా ఉంది.




# దూకుడు పెంచిన అదానీ..

**ముంబై, జూన్ 17:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్‌గేతో సమావేశమయ్యారు. చుఖా ప్రావిన్స్‌లో 570 మెగావాట్ల హైడ్రాలిక్ పవర్ కోసం డ్రక్ గ్రీన్ పవర్ కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. అలాగే కింగ్ జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్ దృష్టిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి భూటాన్ చేస్తున్న కృషిని గౌతమ్ అదానీ ప్రశంసించారు. భూటాన్‌లో జలవిద్యుత్, ఇతర ప్రాజెక్టులకు సహకరించేందుకు అదానీ సుముఖత వ్యక్తం చేశారు. అదానీ భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్‌ను కూడా కలిశారు. భూటాన్ కోసం రాజు దృక్పథం, గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ కోసం పర్యావరణ అనుకూల మాస్టర్ ప్లాన్ నుంచి ప్రేరణ పొందారు. ఇదే క్రమంలో అదానీ మాట్లాడుతూ కార్బన్ నెగెటివ్, గ్రీన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ కోసం ఈ పరివర్తన కార్యక్రమాలపై సహకరించడానికి తాను సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు.



# వాణిజ్యం

## భారత్ ఈక్విటీల్లో రూ.11వేల కోట్ల ఎఫ్‌పిఐలు

**న్యూఢిల్లీ, జూన్ 17:** లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రభుత్వం ఏర్పడడంతో దేశీయంగా పెట్టుబడులపై ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు వస్తున్నాయి. రానున్న బడ్జెట్‌లో ప్రోత్సాహకాలు, రాయితీలు లభిస్తాయనే అంచనాలతో దేశంలో క్రమంగా పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముగిసిన వారంలో విదేశీ పెట్టుబడిదారులు భారతీయ ఈక్విటీల్లో రూ.11,730 కోట్లను ఇన్వెస్ట్ చేశారు. ఎన్నికలకు ముందు స్తబ్దుగా ఉన్నవారు ఫలితాల అనంతరం బలమైన పునరాగమనం చేశారు. ఫలితాలు వచ్చిన రోజు భారీగా పతనమైన మార్కెట్ క్రమంగా కోలుకుంది. దీంతో ఎఫ్‌పిఐలు దేశీయ ఈక్విటీలలో కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇదే సమయంలో జూన్ 14 వరకు నెలలో నికర




అమ్మకాలు రూ.3,064కోట్లుగా ఉన్నాయి. మరోవైపు ఈ నెలలో ఎఫ్‌పిఐలు డెట్ మార్కెట్‌లో రూ.5,700 కోట్లకుపైగా ఇన్వెస్ట్ చేశారు. దేశంలో సంకీర్ణ కూటమి ఉన్నప్పటికీ, వరుసగా మూడోసారి కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడడం విధాన సంస్కరణలు, ఆర్థిక వృద్ధి కొనసాగింపుపై అంచనాలను పెంచిందని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ అన్నారు. ఈ యేడాది ఊహించిన దాని కంటే ద్రవ్యోల్బణం తక్కువగా ఉంటుందనే అంచనాలు కూడా ఎఫ్‌పిఐలు కొనుగోలుకు ఆసక్తి చూపించడానికి ఒక కారణం అయిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. మేలో ఎఫ్‌పిఐలు ఈక్విటీల నుంచి రూ.25,586 కోట్లను ఉపసంహరించుకున్నారు. ఏప్రిల్‌లో రూ.8,700 కోట్లకుపైగా ఉపసంహరించుకున్నారు. అదే మార్చిలో రూ.35,098 కోట్లు, ఫిబ్రవరిలో రూ.1,539 కోట్లు నికర పెట్టుబడి పెట్టారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.